అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సోమవారం 23-01-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
www.navatelangana.com
సంపుటి : 8 | సంచిక : 338 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50




అమెరికా ఆంక్షలను అంతమొందిస్తాం

ప్రజల మద్దతుతో సామ్రాజ్యవాదంపై పోరాడతాం

- ఆర్థిక దిగ్బంధనంతో ఇబ్బందులు
- న్యూజిలాండ్ నుంచి పాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి : చే గువేరా కూతురు అలైదా గువేరా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమెరికా సామ్రాజ్యవాదం విధిస్తున్న క్రూరమైన, అమానవీయ ఆంక్షలను అంతమొందిస్తామని చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా చెప్పారు. దీనికి అంతర్జాతీయంగా అన్ని దేశాల సంఘీభావం క్యూబా ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు. ప్రజల మద్దతుతో సామ్రాజ్యవాదంపై ఐక్యంగా పోరాడతామన్నారు. నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా (ఎన్‌సీఎస్‌సీ), అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'క్యూబా సంఘీభావ సభ'ను నిర్వహించారు. ఈ సభకు విశేష స్పందన లభించింది. భారీగా జనం తరలొచ్చారు. కుర్చీలు నిండిపోవడంతోపాటు జనం రవీంద్రభారతి హాల్‌లో జనం నిలబడి ఉండడంతో ఆ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. 'అప్ అప్ సోషలిజం... డౌన్ డౌన్ కాపిటలిజం. విప్లవ వేగుచుక్క చేగువేరా'అంటూ పెద్దఎత్తున జనం నినాదాలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అలైదా గువేరా మాట్లాడుతూ తాను తెల్లగా ఉన్నా తనలో నల్లజాతి వారి ...9లో

ఈ సారైనా..

ఏపీకి బదలాయించిన రూ 495 కోట్లు ఇప్పించండి

- ఇప్పటికే అనేక సార్లు లేఖలు రాసినా స్పందన లేదు : కేంద్రానికి మంత్రి హరీశ్ మరో లేఖ



నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

ఏపీకి బదలాయించిన సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ (సీఎస్‌-ఎస్) నిధులు రూ 495 కోట్లు ఇప్పించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కేంద్రాన్ని కోరారు. వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుని తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కు మరోసారి లేఖ రాశారు. 2014-15లో సీఎస్ఎస్ ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులు రూ.495 కోట్లు పొరబాటున ఏపీ ప్రభుత్వ ఖాతాలో జమ చేశారనీ, వాటిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మొదటి సంవత్సరంలో (2014-15) కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య జనాభా ప్రాతిపదికన విభజించారనీ, అయినా పొరపాటున మొత్తం సీఎస్ఎస్ నిధులను ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేశారని గుర్తు చేశారు. దీంతో తెలంగాణ రాష్ట్రం నష్ట పోయిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోపాటు అకౌంటెంట్ జనరల్‌కు సైతం వివరించిందని పేర్కొన్నారు. ఎనిమిదేండ్లు గడుస్తున్నా... రూ. 495 కోట్లను తెలంగాణకు ఇంకా సర్దుబాటు చేయలేదని వివరించారు. ఈ విషయాన్ని అనేక సార్లు కేంద్రానికి ఉత్తరాలు రాశామని తెలిపారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్‌కు పొరబాటున విడుదల చేసిన రూ. 495 కోట్ల మొత్తాన్ని తిరిగి తెలంగాణకు విడుదల చేసేలా కృషి చేయాలని మంత్రి కోరారు.

కార్మికుల జీవనంపై

మోడీ సర్కార్ దాడి

ఆజాదీకా అమృతోత్సవం ఓ డ్రామా




- విషభావజాలాన్ని నింపేపనిలో బీజేపీ
- ఐక్యంగా తిప్పికొడదాం..దేశాన్ని కాపాడుకుందాం
- ఏప్రిల్ 5న మజ్దూర్ కిసాన్ ఏక్తా ర్యాలీని జయప్రదం చేయండి : సీఐటీయూ బహిరంగ సభలో తపన్‌సేన్
- కార్మికులకు అండ ఎర్రజెండానే : కె.హేమలత

బెంగుళూరు నుంచి అచ్చిన ప్రశాంత్

కార్మికుల జీవన విధానంపై మోడీ సర్కారు దాడి తీవ్రతరం చేసిందనీ, కార్పొరేట్ల కోసం పర్మినెంట్ ఎంప్లాయిమెంట్ స్థానంలో అప్రెంటీస్, ట్రైనీ పనివిధానం తీసుకొస్తున్నదని సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ విధానాలు, కరోనా వల్ల 80 శాతం కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయనీ, చాలా మంది ఉపాధి కోల్పోయి రోడ్లమీద పడ్డారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ ఐదో తేదీన ఢిల్లీలో జరిగే మజ్దూర్‌కిసాన్ ఏక్తా ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ అఖిల భారత మహాసభల ముగింపు సందర్భంగా బెంగుళూరులోని నేషనల్ కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభను ...9లో

సీఐటీయూ అఖిల భారత కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.హేమలత, తపన్‌సేన్, కోశాధికారిగా ఎం.సాయిబాబు



వివరాలు 10లో

మోడీని విమర్శించడం వల్లే..

నృత్య ప్రదర్శనకు నిరాకరణ : మల్లికా సారాభాయి



- రామప్ప ఫెస్ట్‌కు బీజేపీ అడ్డంకులు దురదృష్టకరం : కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్

9లో..



ఓటుకు రూ.6 వేలు ఇస్తాం

కర్నాటక బీజేపీ నాయకుడి ప్రకటన



బెంగళూరు : మేలో జరగనున్న కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటుకు రూ 6 వేలు ఇస్తామని ఆ రాష్ట్ర బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి రమేష్ జార్కిహోళి ప్రకటించారు. రూ. 6 వేలు ఇవ్వకపోతే, తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయవద్దని కూడా పిలుపునిచ్చారు. బెళగావిలోని సులేబావి గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ రమేష్ జార్కిహోళి ఈ విషయాన్ని వెల్లడించారు. 'మేం మీకు ...9లో




ఇజ్రాయిల్ ప్రధానికి షాక్

న్యాయవ్యవస్థలో మార్పులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు

- టెల్ అవీవ్‌లో లక్షలాది మందితో ప్రదర్శనలు

టెల్ అవివ్ : ఇజ్రాయిల్ ప్రధాన మంత్రిగా తిరిగి బాధ్యతలు చేపట్టిన అనంతరం బెంజమిన్ నెతన్యాహు తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశ ప్రజలకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. న్యాయవ్యవస్థలో మార్పులకు యోచిస్తున్న ఆయన ప్రయత్నాలపై ప్రజల నుంచి వ్యతిరేకత ఏర్పడింది. న్యాయవ్యవస్థలో మార్పులు ఆ దేశ సుప్రీంకోర్టును బలహీనపర్చేదిగా ఆరోపిస్తూ ఆ దేశ రాజధాని టెల్ అవీవ్‌లో లక్షలాది మంది నిరసనలో పాల్గొన్నారు. నిరసనల్లో పాల్గొన్నవారు లక్ష మందికి పైగానే ఉంటారని ఇజ్రాయిల్ దేశ మీడియా తెలిపింది. "మా పిల్లలు నియంతృత్వంలో జీవించలేరు" అని నిరసనకారులు బ్యానర్లు, ఆ దేశ జెండాలను ప్రదర్శించారు.

నెతన్యాహు అతిజాతీయవాద, అతిసనాతన ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా గతవారంలోనూ వేలాది మంది ప్రజలు నిరసనలు చేసిన విషయం తెలిసిందే. నెతన్యాహు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలతో పాటు లాయర్లు, పౌర హక్కుల కార్యకర్తల నుంచి వ్యతిరేకతను తీసుకొచ్చింది. "వారు మమ్మల్ని నియంతృత్వంలోకి మార్చాలనుకుంటున్నారు. ప్రజాస్వామ్యాన్ని ...9లో



అంగన్‌వాడీ కావాలి..!

300 మంది చిన్నారులు ఉన్నా సెంటర్ లేక అవస్థలు

- ఐదేండ్ల వరకు ఇంటి దగ్గరే పిల్లలు
- గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కరువు
- సెంటర్ కావాలంటే 4కిలోమీటర్లు వెళ్లాల్సిందే..
- మియపూర్ నడిగడ్డతాండాలో చిన్నారులు, గర్భిణులు, బాలింతల దీనగాథలు

అది అటవీ ప్రాంతమో కాదు.. అదివాసీ గూడెమో అంతకన్నా కాదు.. రవాణా సౌకర్యం కష్టమేమీ లేదు.. సమాజానికి దూరంగానేమీ విసిరి వేయబడలేదు.. అక్కడ జనం లేక ఆ ప్రాంతమేమీ మోడుబారలేదు. నగరం నడిబొడ్డున ఉన్న మియపూర్ పరిధిలోని నడిగడ్డతాండా ప్రాంతం. ఆ ప్రాంతంలో కనీసం 'అంగన్‌వాడీ' సెంటర్ లేదు. 30 మంది చిన్నారులకు ఒక అంగన్‌వాడీ ఉండాలని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నా.. అక్కడ 300 మంది చిన్నారులున్నా ఒక్కటంటే ఒక్క అంగన్‌వాడీ సెంటర్ లేకపోవడంతో చిన్నారుల బాల్యం గడితప్పుతోంది. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందని ద్రాక్షే అవుతోంది. అసలు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ఆహారం అందిస్తారన్న విషయమే వీరికి తెలీదు. స్త్రీ-శిశు సంక్షేమ శాఖ వీరిని పట్టించుకున్న పాపానపోలేదు. అంగన్‌వాడీ సెంటర్లు లేక బాల్యాన్ని కోల్పోతున్న పిల్లల దీనగాథలపై కథనం.



అలైదా గువేరాకు
ఘన స్వాగతం..



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్యూబా విప్లవ వీరుడు చేగువేరా కుమార్తె అలైదా గువేరా,మనవరాలు ఎస్తేఫానియా గువేరా ఆదివారం హైదరాబాద్‌కు వచ్చారు.ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా(ఎన్‌సీఎస్‌సీ)-ఐప్సో, సీపీఎం, సీపీఐ,ప్రజాపంథా, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాలు ఘనంగా స్వాగతం పలికాయి. స్వాగతం పలికిన వారిలో సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ అరుణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, జాన్ వెస్లీ, టి సాగర్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్, సీపీఐ నాయకులు బాలమల్లేశ్, పశ్యపద్మ, ఆమ్‌ఆద్మీ నాయకులు డి సుధాకర్, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు అన్వేశ్, ఎస్‌ఎల్ పద్మ, న్యూడెమోక్రసీ నాయకులు జేవీ చలపతిరావు, పీడీఎస్‌యూ అధ్యక్షులు మహేశ్ తదితరులు ఉన్నారు.

విప్లవ వేగు చుక్క చే గువేరా..

'చే' స్ఫూర్తితో ఉద్యమాలు :

అలైదా గువేరా పర్యటన సందర్భంగా కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విప్లవానికి వెలుగు చూపిన వేగు చుక్క చేగువేరా, ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్మించాల్సిన అవసరముందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హైరాబాద్‌లోని మగ్దూం భవన్‌లో నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా(ఎన్‌సీఎస్‌సీ)-ఐప్సో ఆధ్వర్యంలో ప్రపంచ విప్లవ యోధుడు చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా, మనవరాలు ఆచార్య ఎస్తేఫానియా హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా వారికి అక్కడ ఘన స్వాగతం పలికారు. పార్టీ, పలు ప్రజాసంఘాలు పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని మాట్లాడుతూ చేగువేరా ఎప్పటికీ యువకుడేనని చెప్పారు. సూర్యచంద్రులున్నంత కాలం ఆయన పేరు నిలిచే ఉంటుందన్నారు. చేగువేరా పేరు ఇప్పుడు ప్రపంచాన్ని ఉత్తేజ పరుస్తున్నదని చెప్పారు. మన దేశంలో భగత్‌సింగ్ ఎలాగో ప్రపంచానికి చేగువేరా అలాంటి గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఎప్పటికైనా కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందన్నారు. ఆయన నాటిన కమ్యూనిస్టు బీజాలు లాటిన్ అమెరికాలో వికసిస్తున్నాయని చెప్పారు. ఆయన స్ఫూర్తితో పనిచేయటమంటే..పెట్టుబడిదారీ విధానాన్ని సమాధిచేసి, సోషలిజాన్ని స్థాపించటమేనన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ అరుణ్‌కుమార్, ఐప్సో నాయకులు డీజీ నర్సింహారావు, సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, పశ్యపద్మ, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాయకుడంటే ఎదుటి వారికి ఉదాహరణగా నిలవాలి...

అతడి మాటలు.. చేతలు స్ఫూర్తిని రగిలించాలి...

- అదే మా నాన్న నుంచి తీసుకోవాల్సిన సందేశం
- ఆయన నిజాన్ని మాత్రమే నమ్మేవారు
- ఆ నిజమే కమ్యూనిజం
- మీడియాతో ఇష్టాగోష్టిలో చే గువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'నాయకుడంటే ఎదుటి వారికి ఉదాహరణగా నిలవాలి.. తన మాటలు.. చేతలు.. చర్యలు.. పోరాటాల ద్వారా తోటి వారిలో స్ఫూర్తిని రగిలించాలి...' అని క్యూబా విప్లవ యోధుడు చే గువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా వ్యాఖ్యానించారు. ప్రతీ విప్లవకారుడు తన తండ్రి జీవితం నుంచి తీసుకోవాల్సిన సందేశమిదేనని ఆమె తెలిపారు. తన తండ్రి ఒక పూర్తి స్థాయి కమ్యూనిస్టు అని చెప్పారు. ఆయన ఆసాంతం నిజాన్ని మాత్రమే నమ్మేవారని... ఆ నిజం పేరే కమ్యూనిజమని తెలిపారు. ప్రస్తుతం తన కుమార్తె ప్రొఫెసర్ ఎస్తేఫానియా గువేరా(చే గువేరా మనవరాలు)తో కలిసి భారతదేశంలో పర్యటిస్తున్న ఆమె.. క్యూబా సంఘీభావ సభలో పాల్గొనే నిమిత్తం ఆదివారం హైదరాబాద్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా సామ్రాజ్యవాదం ఉక్కుపాదం కింద నలిగిన ఒకప్పటి క్యూబాలోని



సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, నేటి విప్లవ క్యూబా సమాజంలోని స్థితిగతులు, విద్య, వైద్య రంగాల్లో అది సాధించిన పురోగతి, ప్రపంచ దేశాలకు వైద్య సేవలందించటం, అక్కడి మహిళా సమానత్వం తదితరాంశాలను ఆమె సోదాహరణంగా వివరించారు. తండ్రి చే గువేరాతో తాను కొద్ది కాలం గడిపిన జీవితం..తండ్రి తరవాత తండ్రిలాంటి క్యూబా మాజీ అధ్యక్షుడు ఫైడల్ కాస్ట్రోతో తనకున్న అనుబంధం గురించి భావోద్వేగపూరితంగా చెప్పుకొచ్చారు. ఇష్టాగోష్టి సందర్భంగా పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అందులోని ముఖ్యాంశాలు...

కరోనా కంటే ముందు.. ఆ తర్వాత కూడా వైద్య సేవల్లో క్యూబా అగ్రగామిగా నిలిచింది. పెద్ద పెద్ద దేశాలకు సైతం సాధ్యం కాని రీతిలో చిన్నా పెద్దా దేశాలకు డాక్టర్లు, సిబ్బందిని పంపింది. అసలు మీ వైద్యుల ప్రత్యేకత ఏమిటి..?

ఏ దేశానికి వైద్య సేవలు అవసరమైతే అక్కడికి మా డాక్టర్లు, సిబ్బందిని మేం పంపుతుంటాం. అయితే డబ్బులతో నిమిత్తం లేకుండా ఆ రకమైన సేవలను అందిస్తుంటాం. ఉదాహరణకు ఖతార్ మా సేవలకు డబ్బు చెల్లిస్తుంది. కానీ హైతీ చెల్లించలేదు. అందువల్ల ఖతార్‌లో వచ్చిన డబ్బు తీసుకుని హైతీకి సేవలందిస్తున్నాం. వర్ణ వివక్ష ఎక్కువగా ఉన్న దేశాల్లో సైతం క్యూబన్ డాక్టర్ల వద్దకు రోగులు ఎక్కువగా వస్తుంటారు. ఎందుకంటే.. వారు రోగుల పట్లగానీ, ప్రజల పట్ల గానీ ఎలాంటి వివక్షనూ చూపరు కాబట్టి. అందువల్ల ఆయా దేశాల్లో స్థానికులు క్యూబన్ డాక్టర్ల దగ్గర వైద్యం చేయించుకోవటాన్ని సౌకర్యంగా భావిస్తుంటారు.

భారత్‌తోపాటు అనేక దేశాల్లో చిన్న పిల్లల దగ్గర్నుంచి పెద్దోళ్ల వరకూ తరచూ పలు రకాల అంటువ్యాధులకు గురవుతుంటారు. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతున్న క్యూబాలోని పరిస్థితిని ఒక డాక్టర్‌గా మీరెలా విశ్లేషిస్తారు..?

మేం ఎప్పుడూ రోగం వచ్చిన తర్వాత మందు తీసుకోవటం కంటే అసలు ఆ రోగం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తుంటాం. మా దేశంలో ఏడాది నుంచి 14 ఏండ్ల వయస్సున్న పిల్లలందరికీ మొత్తం 14 రకాల వ్యాక్సిన్లు (ప్రివెంటివ్ వ్యాక్సిన్లు) వేస్తాం. అందువల్ల మా దగ్గర ఎవరైనా పేదోళ్లుగా పుట్టినప్పటికీ... డబ్బున్న వారిలా (ఆరోగ్యం, ఆయు:ప్రమాణం బాగుంటాయి కాబట్టి) మరణిస్తుంటారు. ప్రజారోగ్య రంగంలో మేం సాధించిన పురోగతికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. అయితే అప్పుడప్పుడు సీజన్లు, సందర్భాలనుబట్టి చిన్న చిన్న వ్యాధులు వస్తూ ఉంటుంటాయి. అది ఎక్కడైనా సహజమే.

విప్లవ దేశమైన క్యూబాలోని మహిళా సాధికారిత, లింగ సమానత్వం, వారి భద్రత, రక్షణ చర్యలను ఇతర దేశాలు ఎలా ఆదర్శంగా తీసుకోవచ్చు...?

క్యూబా విప్లవ ప్రారంభ దశలో ఒక ఉమెన్ ఫెడరేషన్ ఉండేది. ఆ తర్వాత కూడా ఈ సంఘం మహిళలను చైతన్య పరుస్తూ దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేస్తూ వచ్చింది. మా దగ్గర సమాన పనికి సమాన వేతనమనేది నూటికి నూరు శాతం అమల్లో ఉంది. వైద్యరంగంలో మహిళలు 72 శాతం మంది ఉన్నారు. ఇదే రకమైన స్థితి అన్ని రంగాల్లోనూ ఉన్నది. మహిళా ఉద్యోగులు, కార్మికులు గర్భం దాల్చినప్పుడు వారి ప్రసవానికి రెండు నెలల ముందే పూర్తి వేతనంతో కూడిన సెలవులను మంజూరు చేసే విధానం అమల్లో ఉంది. ప్రసవం తర్వాత కూడా తొమ్మిది నెలలపాటు పూర్తి వేతనంతో కూడిన సెలవులుంటాయి. ఆ తర్వాత కూడా వారు కోరితే మూణ్నెల్లపాటు 75 శాతం వేతనంతో సెలవులను ఇచ్చే విధానముంది. ఇప్పుడు ఓ కొత్త చట్టానికి రూపకల్పన చేయాలని భావిస్తున్నాం. అదేమంటే ప్రసవం తర్వాత ఏడాది వరకూ పూర్తి వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలనేది. ప్రసవం తర్వాత ఆర్నెల్లు తల్లికి, ఆ తర్వాత మరో ఆర్నెల్లు తండ్రి(శిశువు అవసరం రీత్యా)కి పూర్తి వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలనే ఆలోచన కూడా ఉన్నది. ఈ నేపథ్యంలో దేశంలో మహిళల మాదిరిగానే మాకూ కొన్ని చట్టాలుంటే బాగుంటుందంటూ పురుషులు అప్పుడప్పుడూ సరదాగా మాట్లాడుకోవటం క్యూబాలో పరిపాటిగా మారింది. అంత కఠినంగా, పకడ్బందీగా మహిళా చట్టాలు మా దేశంలో అమలవుతున్నాయి. హోసే మహతి అనే రచయిత చెప్పినట్టు... 'పిల్లల్ని కొట్టకూడదు. ఆడపిల్లల్ని కనీసం పూల రేకులతో కూడా కొట్టకూడదు...' అనే సిద్ధాంతాన్ని తూ.చా.తప్పకుండా పాటిస్తున్నాం. తద్వారా నూటికి నూరు శాతం గృహ హింసను నివారించగలుగుతున్నాం.

ప్రపంచం మొత్తం మీ నాన్న (చే గువేరా) పేరు చెబితే విప్లవ స్ఫూర్తితో రగిలిపోతుంది. ఈ క్రమంలో ఆయన గురించిన మాటలు మీ నోటి ద్వారా వినాలనుకుంటున్నాం.. 'చే' గురించి మీ అభిప్రాయం...

నేను ఆయనతో కొన్ని సంవత్సరాలు మాత్రమే గడపగలిగాను. నాకు నాలుగున్నరేండ్ల వయసులో ఆయన కాంగోకు పయనమై వెళ్లిపోయారు. నాకు ఏడేండ్ల వయసప్పుడు ఆయన్ను బొలీవియాలో హత్య చేశారు. మా నాన్న ఓ గెరిల్లా లీడర్. నాయకుడనేవాడు ఎదుటివారికి ఉదాహరణగా నిలబడాలి. తద్వారా తోటి వారు ముందుకెళ్లేలా చూడాలన్నది ఆయన తత్వం. తాను చెప్పేదానికి అనుగుణంగా ఆయన 24 గంటలూ కష్టపడే వారు. వారాంతాల్లో కూడా స్వచ్ఛందంగా పని చేసేవారు. నేను చిన్న పిల్లగా ఉన్నప్పుడు వేకువజామున ఐదు గంటలకే నన్ను నిద్ర లేపేవారు. చెరుకు తోటలకు తీసుకెళ్లేవారు. అక్కడ నాన్న మిగతా వారితో కలిసి చెరుకును కోస్తూ ఉంటే... నేను చిన్న చిన్న చెరుకు గడలను తింటూ వారి మాటలను వింటుండేదాన్ని. ఆయన పని చేస్తున్నప్పుడు బట్టలన్నీ తడిసిపోయేవి. ఎప్పుడో ఒకసారి కొద్దిపాటి సమయం దొరికితే తాను కిందికి వంగి నన్ను మీదెక్కించుకుని గుర్రంలా ఆడించేవారు మా నాన్న. ఆయనతో నాకున్న బంధం అంతే (భావోద్వేగపూరితమయ్యారు). అయితే నాన్న మరణించిన నేపథ్యంలో నాకు అమ్మే అన్నీ అయ్యింది. ఆమెను నేను ఎక్కువగా ప్రేమించేదాన్ని. మా అమ్మ పేరు కూడా అలైదానే. ఆమె మీదున్న ప్రేమతోనే నాన్న... అమ్మ పేరునే నాకూ పెట్టారు. ఆయన లేకపోయినా ఆయన్ను, ఆయన సిద్ధాంతాలను ఎలా ప్రేమించాలో నేర్పిన మా అమ్మ... 16 ఏండ్ల వయసులో నాకో పుస్తకం ఇచ్చింది. అది చదువుతుంటే ఎంతో ఉత్సాహం, స్ఫూర్తి రగిలేవి. ఆ తర్వాత తెలిసింది అది మా నాన్న రాసిన పుస్తకమేనని. అయితే 'బొలీవియన్ డైరీ...' చదవటం నాకు అత్యంత కష్టమైంది. ఎందుకంటే నాన్న జీవితంలోని ఆఖరి పేజీలు, ఘట్టాలూ అందులో ఉన్నాయి కాబట్టి...

ఫైడల్ కాస్ట్రోతో ఉన్న అనుబంధం గురించి వివరిస్తారా..?

ఆయన నాకు తండ్రి తర్వాత తండ్రిలాంటి వారు. నాన్న విప్లవ సహచరుడైన ఫైడల్‌ను చూస్తూ పెరిగాను. తద్వారా కాస్ట్రో గురించి ఎంతో తెలుసుకున్నా. 1987లో నా పెండ్లి అయింది. ఆ పెండ్లి కోసం రాత్రి 11.30 గంటల వరకూ ఆగాను. ఎందుకంటే ఫైడల్ వచ్చిన తర్వాతే చేసుకోవాలన్నది నా కోరిక. బిజీ షెడ్యూల్ వల్ల ఆయన చాలా ఆలస్యంగా వచ్చారు. అయినా ఆయన వచ్చిన దాకా ఉండి... ఆ తర్వాతే పెండ్లి చేసుకున్నా. మా పాప ఎస్తేఫానియా పుట్టినప్పుడు ఆయన నన్ను, పాపను చూడటం కోసం ఆస్పత్రికి వచ్చారు. విక్టోరియా అని ఆ పాపకు పేరు పెట్టాలని ఆయన భావించారు. కానీ అప్పటికే నేను, నా భర్త కలిసి వేరే పేరు నిర్ణయించటంతో ఆయన ఒకింత అలకబూనారు. 'మీ అమ్మ నేను చెబితే వినటం లేదు. ఆమె లాంటి మనస్తత్వం నీకు రాకూడదు...' అంటూ పాపను ఆశీర్వదించి అలకతో వెళ్లిపోయారు.

అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గటం కంటే సముద్రంలో మునిగి చావటం మంచిదంటూ కాస్ట్రో ఇచ్చిన నినాదం ఇప్పటికీ క్యూబా ప్రజల్లో స్ఫూర్తిని రగిలిస్తూ ఉంది. అంతలా ప్రజలు నిలబడటానికి కారణమేంటి..?

అమెరికా ఆర్థిక ఆంక్షలను తట్టుకోవటం మాకు అత్యంత కష్టమైన పని. వాటిని తట్టుకోవటం, అధిగమించటం మినహా మాకు గత్యంతరం లేదు. యాభై ఏండ్లపాటు మేం అమెరికా ఆధిపత్యానికి బలైపోయాం. ఆ తర్వాత విప్లవ పంథాతో సోషలిజాన్ని సాధించాం. అలాంటి సమాజం మాకే ప్రత్యేకమైంది. విద్య, వైద్య రంగాల్లో మా దేశం అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. గతంలో ప్రతీ వెయ్యి మంది శిశువుల్లో 60 మంది మరణించేవారు. ఇప్పుడా సంఖ్యను ఐదుకు తగ్గించగలిగాం. సోషలిజం అనేది లేకపోతే అమెరికా వల్ల క్యూబా నామ రూపాల్లేకుండా పోతుంది. అందువల్ల మేం దాన్ని వదులుకునే ప్రసక్తే లేదు.

నవచిత్రం

సుధీర్‌బాబు కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమా

సుధీర్ బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వి. ఆనంద ప్రసాద్ నిర్మించిన సినిమా 'హంట్'. మహేష్ దర్శకత్వం వహించారు. ఇందులో శ్రీకాంత్, తమిళ హీరో భరత్ ప్రధాన పాత్రల్లో నటించారు. రిపబ్లిక్ డే కానుకగా ఈనెల 26న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా దర్శకుడు మహేష్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..



మహేష్

- హీరోకి మెమరీ లాస్ అనేది కొన్ని సినిమాల్లో చూశారు. గతం మర్చిపోవడానికి ముందు, వెనుక ఏం జరిగింది? అనేది డ్రామా. మా 'హంట్' సినిమాలో ఆ డ్రామా కంప్లీట్ డిఫరెంట్, కొత్తగా ఉంటుంది. 'హంట్'ను ఓ లైనులో చెప్పాలంటే ఓ యాక్సిడెంట్‌లో గతం మర్చిపోయిన పోలీస్ ఆఫీసర్... తనను తాను తెలుసుకుంటూ, జీవితంలో జరిగిన ఓ బ్యాడ్ ఇన్సిడెంట్ తాలూకూ మిస్టరీని ఎలా ఛేధించాడు? అనేది సినిమా. అన్నీ గుర్తుండి సాల్వ్ చేయడం ఒక పద్ధతి. ఏమీ తెలియనివాడు ఎలా సాల్వ్ చేశాడనేది మిస్టరీ.
- ఈ కథలో హీరోయిన్ లేరు, అదొక రిస్క్ ఎలిమెంట్. కమర్షియల్ సినిమాలు చేసే హీరోలు కొన్ని కొన్ని ఆలోచిస్తారు. సుధీర్‌బాబు అటువంటివి అన్నీ పక్కన పెట్టి నాకు ఎంతో సపోర్ట్ చేశారు. సినిమాలో ఒక్కటే పాట ఉంది. ఉన్న ఒక్క పాట కూడా న్యూ ఇయర్ పార్టీ సాంగ్ తరహాలో ఉంటుంది.
- ఈ సినిమాలో భరత్‌ది చాలా ఇంపార్టెంట్ రోల్. సుధీర్ బాబు, భరత్ కాంబినేషన్ కొత్తగా ఉంటుందని అనిపించింది. అలాగే ఈ సినిమాలో సుధీర్ బాబుకు ఒక మార్గదర్శి లాంటి రోల్ ఉంది. హీరోకి సలహాలు ఇస్తూ... మోరల్ సపోర్ట్ ఇచ్చే క్యారెక్టర్ ఉంటుంది. ఆ పాత్ర ఎవరు చేస్తే బావుంటుంది? అనిపించినప్పుడు... శ్రీకాంత్ గుర్తొచ్చారు.
- కథ డిమాండ్ మేరకు ఇందులో ఆరు ఫైట్స్ ఉన్నాయి. ఈ యాక్షన్ ఎపిసోడ్స్ కోసం ఫారిన్ స్టంట్ కొరియోగ్రాఫర్స్‌ను తీసుకొచ్చారు. పారిస్‌లో షూటింగ్ చేశాం. అందులో రెండు ఛేజింగ్ సీక్వెన్సులు. టీజర్, ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఫైట్స్ బావున్నాయని చెబుతున్నారు. సినిమా విడుదల తర్వాత థియేటర్లలో ఎటువంటి స్పందన వస్తుందో చూడాలి.
- యాక్షన్ సినిమాలకు రీ రికార్డింగ్ చాలా ఇంపార్టెంట్. నాకు ఎప్పుడూ జిబ్రాన్‌తో పని చేయాలని ఉండేది. 'రన్ రాజా రన్', 'జిల్' నుంచి ఆయన సౌండింగ్ డిఫరెంట్‌గా ఉంటుంది. ఆయన కూడా కథ విని ఓకే చేశారు. ముందు నుంచి ఈ సినిమాకు నా ఫస్ట్ ఛాయిస్ జిబ్రానే.
- దర్శకుడిగా నా తొలి సినిమా బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్యూర్. అయినా సరే ఇంత భారీ తారాగణం, నిర్మాణ వ్యయంతో సినిమా తీశానంటే నిర్మాత ఆనంద ప్రసాద్, రవి గారే కారణం. వాళ్ళ వల్లే ఈ రోజు నేను ఇలా నిలబడగలిగా.

నయా యాక్షన్ థ్రిల్లర్



కళ్యాణ్‌రామ్

వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో తనకంటూ ఓ ప్రత్యేకమైన క్రేజ్, ఇమేజ్ సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'అమిగోస్'. ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తొలి తెలుగు సినిమా ఇది.

రాజేంద్ర రెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జిబ్రాన్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ హై స్టైలిష్ యాక్షన్ మూవీ నుంచి ఇటీవల చిత్ర యూనిట్ 'యెక యెక..' అనే లిరికల్ సాంగ్‌ని విడుదల చేసింది.

ఒకేలా ఉండి ఒకరికొకరు సంబంధం లేని ముగ్గురు వ్యక్తులు మంజునాథ్, సిద్దార్థ్, మైకేల్ మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ పాట తెలియ జేస్తుంది. ఈ మూడు పాత్రలను కళ్యాణ్ రామ్ పోషించారు. అలాంటి ముగ్గురు అమిగోస్ (అమిగోస్ అంటే స్నేహితుడిని పిలిచే స్పానిష్ పదం) ఎంత సంతోషంగా ఉన్నారనేది పాటలో ఎలివేట్ చేశారు. ఈ పాటను సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాయగా, అంతే గొప్పగా అనురాగ్ కులకర్ణి పాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 10న ఈ సినిమాను భారీగా విడుదల చేస్తున్నారు.

ఇటీవల 'బింబిసార' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న కళ్యాణ్‌రామ్ ఈ సినిమాతోనూ అదే స్థాయి సక్సెస్‌ని పొందటం ఖాయం అని మేకర్స్ దీమాగా ఉన్నారు.

ఆదివాసీల ఆరోగ్యం కోసం..

- బ్రెజిల్ నూతన అధ్యక్షుడు లులా ఆరాటం
- యనోమామి ప్రజల కోసం హెల్త్ ఎమర్జెన్సీ
- రోరేమాలో పర్యటన.. తక్షణ చర్యలకు ఆదేశాలు



బ్రసిలియా : బ్రెజిల్ నూతన అధ్యక్షులు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా.. దేశంలో ఆదివాసీల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అమెజాన్ అడవుల్లో నివసించే యనోమామి తెగ చిన్నారుల్లో పోషకాహార లోపం, ప్రజల అనారోగ్యానికి సంబంధించి స్థానిక వెబ్‌సైట్ల నుంచి అందిన సమాచారం ఆధారంగా చర్యలకు ఉపక్రమించారు. ఈ విషయంలో అక్కడి ప్రభుత్వం ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి ప్రకటనను చేసింది.

అనంతరం లులా బ్రెజిల్‌లోని ఉత్తర రాష్ట్రమైన రొరేమాను సందర్శించారు. ఇక్కడ ఆదివాసీలు అక్రమ మైనింగ్ కారణంతో వారు మలేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. యనోమామి ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు అమానవీయమని రాష్ట్ర రాజధాని బోవా విస్తాలో లులా అన్నారు. ఈ ప్రాంతంలో పని చేయడానికి మరింత మంది వైద్యులు, నర్సులను నియమించడం, రవాణా సౌకర్యాలు మెరుగుపర్చటం వంటి చర్యలు ప్రభుత్వం తక్షణమే చేపడుతుందని తెలిపారు. అదనంగా సిబ్బంది నియామకం కోసం గడువు తేదీ లేని ఉత్తర్వుపై ఆ దేశ ఆరోగ్య మంత్రి నిసియా ట్రిండాడే శుక్రవారం రాత్రి సంతకం కూడా చేయడం గమనార్హం. అలాగే, ఆదివాసీల ఆరోగ్యంపై టీమ్ ఇంచార్జీ నివేదికలు ప్రచురించాల్సి ఉంటుంది. అలాగే, లులా మల్టీమినిస్టీరియల్ కమిటీని సైతం ఏర్పాటు చేశారు. దీనిని మొదటి 90 రోజుల పాటు అధ్యక్షుడి చీఫ్ సమన్వయపరుస్తారు. బొవా విస్తాకు లులాతో పాటు మంత్రులతో కూడిన ప్రభుత్వ బృందం వెళ్లింది. అనారోగ్యంతో ఉన్న అనేక మంది యనోమామి ప్రజలను అక్కడి ప్రత్యేక ఆస్పత్రులలో చేర్పించింది. యనోమామి తెగ అనేది బ్రెజిల్‌లోనే అతిపెద్ద తెగ. వెనిజులా సరిహద్దులోని అమెజాన్ అటవీ ప్రాంతంలో దాదాపు 30 వేల మంది వరకు ఉంటారు. వీరిపై జరుగుతున్న అమానవీయ పరిస్థితులపై నిపుణుల నుంచి హెచ్చరికలూ వచ్చాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు సైతం రిపోర్టులనూ ప్రకటించాయి. పోషకాహార లోపంతో బాధపడుతున్న యనోమామి చిన్నారుల కు చెందిన షాకింగ్ చిత్రాలు స్థానిక న్యూస్ వెబ్‌సైట్ లో వచ్చాయి. దీనికి సంబంధించిన వార్తలతో లులా ఈ తెగ ప్రజలు, పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం అక్కడ పర్యటించడానికి ఎమర్జెన్సీ పర్యటనకు నిర్ణయించారు. గత బోల్సోనారో నాలుగేండ్ల పాలనలో ఐదు లేదా అంతకంటే తక్కువ వయసున్న చిన్నారుల మరణాలు కిందటి ప్రభుత్వంతో పోల్చుకుంటే 29 శాతం పెరిగిందని నివేదికలు తెలిపాయి. అలాగే, యనోమామికి చెందిన చిన్నారులు వ్యాధుల కారణంగా 2019-2022 మధ్య 570 మంది చనిపోవటం గమనార్హం.

హర్ష మందర్ ఎన్జీవోకునానీ పాల్కివాలా అవార్డు నగదు

న్యూఢిల్లీ : మాజీ ఐపీఎస్ అధికారి జూలియో రిబీరో తనకు వచ్చిన నానీ పాల్కివాలా అవార్డులో నగదును హక్కుల కార్యకర్త హర్ష మందర్‌కు చెందిన ఎన్జీవోకు దానం చేయనున్నారు. ఈ విషయాన్ని ఆయనే తెలిపారు. " ప్రస్తుతం ఒక ప్రభుత్వ ఏజెన్సీ హర్ష మందర్‌ను తన కార్యాలయానికి రమ్మని తాఖీదును ఇచ్చింది. అధికారానికి ఎవరో ఒకరు అడ్డుగా నిలవాలి. హర్ష మందర్ చేస్తున్న ట్టుగానే ప్రతి ఒక పౌరుడూ గొంతు విప్పాలి.

ఇలా చేస్తే ప్రభుత్వం దారిలోకి వస్తుంది" అని రిబీరో అన్నారు. బొంబే బార్ అసోసియేషన్‌తో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. 2021, సెప్టెంబర్‌లో దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వసంత్ కుంజ్‌లోని హర్ష మందర్ ఇళ్లు, అధ్చినిలోని ఆయన కార్యాలయం, మెహ్రౌలీలో ఆయన సంస్థ సెంటర్ ఫర్ ఈక్విటీ స్టడీస్ సహాయంతో ఏర్పాటు చేయబడిన చిల్డ్రన్స్ హోంపై దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈడీ చర్యను ఆ సమయంలో 500 మందికి పైగా విద్యావేత్తలు, కార్యకర్తలు, మేధావులు ఖండించారు పద్మభూషన్ అవార్డు గ్రహీత కూడా అయిన రిబీరో ముంబయి పోలీసు కమిషనర్‌గా కూడా పని చేశారు. అలాగే, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలు, సీఆర్‌పీఎఫ్ డీజీగా కూడా విధులు నిర్వర్తించారు. 1986, 1991 సంవత్సరాల్లో ఆయనపై రెండు సార్లు హత్యాయత్నాలూ జరిగాయి.

రెండోరోజు కొనసాగిన.. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె


సమ్మె చేస్తున్న ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ 1, 2 డిపోల ఆర్టీసీ అద్దె బస్సులపై పనిచేస్తున్న డ్రైవర్లు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె ఆదివారం రెండవ రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రెండవ రోజు సమ్మె కొనసాగుతున్నా ఆర్టీసీ యాజమాన్యం, కార్మిక అధికారులు, బస్సు ఓనర్లు ఇంతవరకు చర్చలకు పిలువలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథనిలో నాలుగు రోజులుగా సమ్మె జరుగుతుందని తెలిపారు. ప్రయివేటు ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు ఏడాది కిందటే జీవో 25 అమలు చేయాల్సి ఉన్నప్పటికీ జీ.ఓ.ప్రకారం కనీస వేతనాలు ఇవ్వకుండా నామమాత్రపు వేతనాలిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. డ్రైవర్లకు కనీసం ప్రమాద బీమా కూడా కల్పించలేకపోవడం బాధాకరమన్నారు. ఒకవైపు పోలీసుల వేధింపులు, మరోవైపు ఓనర్ల వేధింపులతో డ్రైవర్లు తీవ్ర మానసిక ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఓనర్లతో మాట్లాడి డ్రైవర్లు ఇచ్చిన సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి, కార్యదర్శి చెలికాని శ్రీనివాస్, అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పులిపాక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పొన్నాల మనోహర్, ఉపాధ్యక్షులు గంగారవేణి సురేష్, కోశాధికారి దుర్శెటి శశికుమార్, సహాయ కార్యదర్శి కామెర చంద్రశేఖర్, కమిటీ సభ్యులు వంద మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

'ఎస్ఆర్ఆర్'లో భాష్యం విజయ సారథి కళావేదిక

సంస్మరణ సభలో మంత్రి గంగుల కమలాకర్


మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-కరీంనగర్:

భాష్యం విజయ సారథి గౌరవార్థం ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో నిర్మించే అమృత వర్షిణి (కళాభారతి) పేరును భాష్యం విజయ సారథి కళా వేదికగా మార్పు చేయనున్నట్టు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ కళా వేదిక ముందు భాష్యం కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్‌లోని యజ్ఞ వరాహ స్వామి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ భాష్యం విజయ సారథి సంస్మరణ సభలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి మంత్రి గంగుల పాల్గొని మాట్లాడారు. భాష్యం విజయ సారథి లేరన్న నిజాన్ని తాను, తన కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక పోతున్నామని, ఆయనతో తమ కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని తెలిపారు. విజయ సారథితో సమాలోచనలు చేయనిదే తాను ఏ కార్యక్రమం చేపట్టలేదని, ఎన్నికల్లో తన నామినేషన్‌తో సహా ఆయన సలహా మేరకే చేసేవాడినన్నారు. ఎప్పుడు ఆయన గౌరవం తగ్గకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వం తరపున తనదేనని చెప్పారు. భాష్యం ఉన్నటువంటి వరాహ స్వామి దేవస్థాన మార్గాన్ని భాష్యం విజయ సారథి మార్గంగా పెట్టుకుందామన్నారు. సంస్కృతంలో పద్మశ్రీ అందుకొని గొప్ప స్థాయిలో మన జిల్లాకు కీర్తి ప్రతిష్టలను అందించిన భాష్యం ఆలోచనలు, ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించటానికి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. భాష్యం రాసిన పుస్తకాలు చిరస్థాయిగా ఉండేలా జిల్లా గ్రంథాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉంచుతామన్నారు. ఆయన సాహిత్యాన్ని బాహ్య ప్రపంచానికి అందించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.

ఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్‌లో చోరీ

- 3 సెల్‌ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ అపహరణ
- అప్రమత్తమైన పోలీసులు.. అదుపులో ఇద్దరు, పరారీలో మరొకరు..
- భద్రత కల్పించాలంటూ విద్యార్థినుల ఆందోళన



నవతెలంగాణ-హసన్‌పర్తి

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ ఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్‌లో వరుస దొంగతనాలతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. నాలుగు రోజులుగా ప్రతి రోజూ గర్ల్స్ హాస్టల్‌లో దొంగతనాలకు పాల్పడు తున్న దొంగలు ఊహించని విధంగా చిక్కారు. కాగా, ఆదివార తెల్లవారు జామునా వారు కాలేజీ హాస్టల్‌లో దొంగతనానికి ప్రవేశించి మూడు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను అపహరించారు. తిరిగి వెళుతుండగా వాష్‌రూమ్ కోసం వచ్చిన విద్యార్థులు వారిని గమనించి కేకలు వేసారు. దాంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది మహిళా వసతి గృహంలోకి చేరుకునే సరికి పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోంచి తప్పించుకొని పారిపోతుండగా వారిలో ఒకరు బావిలో పడిపోయారు. కాగా, దొంగలు పడ్డ విషయాన్ని కాలేజీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శరత్‌కుమార్ స్థానిక ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్‌కు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఇన్‌స్పెక్టర్ ఎస్ఐలు భరత్, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్ పోలీసు సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. చోరీ చేసిన సెల్‌ఫోన్ల జీపీఎస్ ఆధారంగా దొంగల ఆచూకీని కనుగొని వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. వారిలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న సూర్యాపేటకు చెందిన చరణ్ పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూకగా మరొకరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బావిలో పడిన చరణ్‌తో పాటు మరో మైనర్‌ని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.1.10 లక్షల విలువైన ల్యాప్‌టాప్, 3 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని పరారీలో ఉన్న మరొక దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. కాలేజీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు. చోరీ జరిగిన గంటలోపే దొంగలను అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్, ఎస్ఐ భరత్, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్‌తో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లను నగర పోలీసు కమిషనర్ సీవీ.రంగనాథ్ అభినందించారు. కాగా, బాత్‌రూమ్ డోర్స్ పగులగొట్టి దొంగలు హాస్టల్‌లోకి ప్రవేశించడంతో.. తమకు భద్రత కల్పించాలంటూ కళాశాల ఎదుట విద్యార్థులు ధర్నాకు దిగారు. మూడు రోజుల వ్యవధిలో 14 ఫోన్స్ అపహరణకు గురైనా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా

ఎగరడం ఖాయం

- ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా
- కేసీఆర్‌కు గాలి జనార్దన్ రెడ్డికి పట్టిన గతే పడుతుంది
- మాదిగలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయం : పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరం ఖాయమని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అధికారం చేపట్టిన టీఆర్ఎస్ నాయకులు నియంతలుగా మారిపోయారని పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజెనేపల్లి మండల కేంద్రంలో దళిత గిరిజన ఆత్మగౌరవ బహిరంగ సభ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అత్యంత కీలకమైన వ్యక్తుల్లో నాగం ఒకరని, ఆయనతో పెట్టుకున్న గాలి జనార్దన్ రెడ్డి కటకటాల పాలైన విషయం గుర్తు చేశారు. దొరలకు కేంద్ర బిందువుగా టీఆర్ఎస్ ఉంటే, పెట్టుబడిదారులకు బీజేపీ సింబల్‌గా ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ మాత్రం దళిత, గిరిజనులకు చేయూత ఇచ్చే పార్టీ అని గుర్తు చేశారు. ఇచ్చిన వాగ్దానాలు మరిచి సామాజికంగా అత్యంత వెనుకబడిన వారిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. కనీసం మంత్రిమండలిలో దళితులకు చోటు కల్పించకపోవడం కేసీఆర్ నియంతృత్వ విధానాలకు నిదర్శనమని తెలిపారు.

టీఆర్ఎస్ విధానాలు నచ్చక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఐఏఎస్ మురళి, ప్రవీణ్‌చంద్ర లాంటి వారు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రాజెక్టులు కట్టిన చరిత్ర కాంగ్రెస్‌కి దక్కుతుందని, కాదని నిరూపిస్తే ఏ ప్రాజెక్టు దగ్గరికైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. 1200 మంది దళిత, బహుజనుల ఆత్మ బలిదానాలతో వచ్చిన తెలంగాణ పునాదుల మీద కేసీఆర్ కుటుంబ పాలన చేస్తున్నాడని ఆరోపించారు.

రాష్ట్రం రాగానే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి ఇప్పుడు ఆ మాట ఎత్తడం లేదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, బీమాతోపాటు కల్వకుర్తి, పూతల పథకాలను ప్రారంభించి పూర్తిచేసిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్ ఠాక్రే, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, చిన్నారెడ్డి, మాజీ ఎంపీ మల్లురవి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు సంపత్ కుమార్, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, నాయకులు ఉబేదుల్లా కోత్వాల్, షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీవో 317 రద్దు చేయాలంటూ..

ప్రగతి భవన్ ముట్టడికి యత్నించిన ఉపాధ్యాయుల అరెస్ట్

నవతెలంగాణ-బంజారాహిల్స్

జీవో 317 వల్ల 2017 బ్యాచ్ మొత్తం ఇబ్బంది పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ భార్యాభర్తల బదిలీలపై ఉపాధ్యాయులు మరోమారు ఆదివారం రోడ్డెక్కారు. జీవో నంబర్ 317ను సవరించల్సిందేనని డిమాండ్ చేశారు. ఎవరి స్థానిక జిల్లాకు వారిని కేటాయించాలని కోరుతూ ఉపాధ్యాయులు వారి చిన్నారులతో కలిసి ప్రగతిభవన్ ముట్టడికి యత్నించారు. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ట్రాఫిక్ జామ్ కూడా కావడంతో ఉపాధ్యాయ దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకొని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు, గోషామహల్ మైదానానికి తరలించారు. అక్కడా బాధిత ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. జీవో వల్ల పడుతున్న బాధను ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పుకునేందుకు ప్రగతి భవన్‌కు వెళ్తే పోలీసులు తమను, తమ పిల్లలని కూడా చూడకుండా దౌర్జన్యంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు స్థానికత చూశారని, కానీ ఇప్పుడెందుకు చూడటం లేదని ప్రశ్నించారు. చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై టీచర్ల యూనియన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. భార్య భర్తలు ఒకే జిల్లాలో పనిచేసేలా బదిలీలు చేపట్టాలని కోరారు.

రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం కృషి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-వెంకటాపూర్

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో వారసత్వ సంపదగా గుర్తింపుగాంచిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం రామప్ప దేవాలయాన్ని మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి ఆమె ఆలయాన్ని సందర్శించారు. వారికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికగా, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అడగకుండానే ములుగు వాసులకు జిల్లా ప్రకటించారని, ఆదివాసీల సంక్షేమం కోసమే జిల్లా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే గిరిజన యూనివర్సిటీ కోసం 334 ఎకరాల భూ కేటాయింపు జరిగిందన్నారు. సమీకృత కలెక్టరేట్ కోసం 50 ఎకరాల స్థలం.కూడా కేటాయించినట్టు చెప్పారు. ఆసియాలో అతిపెద్ద గిరిజన మహా జాతర సమ్మక్క సారలమ్మలు కొలువు తీరడం జిల్లాకు గర్వకారణం అన్నారు. మేడారం జాతరకు జాతీయ హెూదాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రూ. 1800 కోట్లతో సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం జరిగిందన్నారు. గోదావరి పరివాహక కోత ప్రాంతాల్లో కరగట్టల నిర్మాణానికి రూ.130 కోట్ల నిధుల కేటాయించామని, జిల్లా



ప్రజల ఆరోగ్యం కోసం హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టునూ ఇక్కడనుండే ప్రారంభించినట్టు తెలిపారు. ఆమె వెంట.. స్థానిక జెడ్పీ చైర్‌పర్సన్ కుసుమ జగదీష్, టీఎస్ రెడ్కో చైర్మెన్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఏరువా సతీష్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్లు వీరమల్ల ప్రకాష్, నాగుర్ల వెంకన్న, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు కోరిక రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘంలో యువతకు ప్రాధాన్యత

టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షులు కల్వకుంట్ల కవిత

- భూపాలపల్లి ఏరియాలో పర్యటన
- టీబీజీకేఎస్ (కొక్కుల తిరుపతి స్మారక భవనం) కార్యాలయ ప్రారంభం
- హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి

నవతెలంగాణ- కోల్ బెల్ట్

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అన్ని రకాల పదవుల్లో యువతకు మూడింట ఒక వంతు ప్రాధాన్యత ఇవ్వాలని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన కవితకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ జాగృతి నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొక్కుల తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి, అండదండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సంఘ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి, కొక్కుల తిరుపతి స్మారక భవనంగా నామకరణం చేశారు. కార్యాలయ ప్రాంగణంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు ఎల్. వెంకట్రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. తిరుపతి మరణం తీరని లోటని, వారి కుటుంబానికి డెత్ రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని నాయకులను ఆదేశించారు. సింగరేణి తెలంగాణకే కాకుండా 13 రాష్ట్రాలకు బొగ్గు సరఫరా చేయడమే కాకుండా, బొగ్గు వెలికితీతతో పాటు విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నదని, 12 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, 300 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిందని తెలిపారు.

రాష్ట్రం ఏర్పడ్డాక 18 వేల మంది యువకులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని వివరించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే పనిలో ఉందని ఆరోపించారు. సింగరేణి సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయివేటుపరం కాకుండా అడ్డుకొని తీరుతామని, దానికి కార్మికుల మద్దతు కావాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా డిస్మిస్ అయిన ఉద్యోగులను యాజమాన్యంతో మాట్లాడి విధుల్లోకి తీసుకున్న ప్రయత్నం చేస్తామని, ఏరియాలోని కేటీకే ఓసీ-2 ఉద్యోగుల అభ్యర్థన మేరకు ట్రాన్స్‌ఫర్లను నిలుపుదల చేసే ప్రయత్నం, సింగరేణి స్కూల్ టీచర్లకు 10 నెలల జీతం కాకుండా 12 నెలల జీతం ఇప్పించేలా సీఎం దృష్టికి వెళ్తామని తెలిపారు. భూపాలపల్లి ఏరియా హాస్పిటల్లో సిటీ స్కాన్ యంత్రాన్ని, పిల్లల డాక్టర్లను ఏర్పాటు చేయించాలని సంఘ నాయకులకు సూచించారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు సింగరేణి కార్మికులు నీడ, గూడు లేని విధంగా ఉండేవారని, సీఎం కేసీఆర్ సింగరేణి పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తున్నారని, లాభాలు పంచడంలో దార్శినికత చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ మధుసూనాచారి మాట్లాడుతూ.. రేపటి నుంచి ఏ ఎన్నిక వచ్చిన బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించడమే తిరుపతికి ఇచ్చే ఘన నివాళి అన్నారు. భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి ఇతర ప్రాంతాల కంటే ప్రత్యేక దృష్టి సారించాలని కవితను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, దివ్యాంగుల సంస్థ చైర్మెన్ వాసుదేవరెడ్డి, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, తదితరులు పాల్గొన్నారు.

మెట్రో రైల్లో సౌకర్యాలు భేష్

- మెట్రోపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రశంసలు
- ఎయిర్‌పోర్టు మెట్రో ప్రత్యేకతలు కమిటీకి వివరించిన మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి చెందిన 14 మంది సభ్యులు హైదరాబాద్ మెట్రోరైలులో ప్రయాణం చేశారు. శనివారం రాత్రి రాయదుర్గ్ నుంచి అమీర్‌పేట్ స్టేషన్ వరకు కమిటీ సభ్యులు ప్రయాణం చేశారు. హైదరాబాద్ మెట్రో కార్యకలాపాలను పరిశీలించి.. ప్రశంసలు కురిపించారు. రాజీవ్ రంజన్ సింగ్ నేతృత్వంలో హైదరాబాద్ వచ్చిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ టీమ్ అనేక విషయాలను దగ్గర నుంచి పరిశీలించింది. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డిని, ఎల్ అండ్‌టీ ఎండీ, సీఎండీ కేవీబీ రెడ్డిని వారు కలిశారు. అయిదేండ్లుగా హైదరాబాద్ మెట్రో నడుస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు ప్రాజెక్ట్‌గా హైదరాబాద్ మెట్రో రైలు ఖ్యాతి గాంచిన విషయాన్ని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

అలాగే మెట్రో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఎన్వీఎస్ రెడ్డి



పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి వివరించారు. అమీర్ పేట్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్‌ను కమిటీ సభ్యులకు చూపించారు. అలాగే త్వరలో ప్రారంభం కానున్న ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ గురించి కూడా కమిటీ సభ్యులకు వివరించారు. సర్వే పూర్తయిన వెంటనే పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎన్వీఎస్ రెడ్డి వారికి వివరించారు. మెట్రో రైల్‌ను సందర్శించిన వారిలో కమిటీ సభ్యులు ఆర్. గిరిరాజన్, రామ్ చందర్ జంగ్రా, కవితా పాటిదార్, బెన్నీ బెహనన్, శంకర్ లాల్వానీ, హస్నైన్ మసూది తదితరులు ఉన్నారు.

రైతు ప్రాణాలు తీసిన ధరణి

- భూమి తనకు దక్కకుండా పోతుందని మనస్తాపం
- పురుగులమందు మింగి రైతు ఆత్మహత్య



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ధరణి పోర్టల్‌లో దొర్లిన తప్పు కారణంగా ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలో జరిగింది. మిరుదొడ్డి గ్రామానికి చెందిన మద్దెల కిష్టయ్య(73) 1452 సర్వే నంబర్‌లో 7 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి 30 ఏండ్ల కిందట కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా, కొన్ని రోజులుగా ఈ భూమి నాది అంటూ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నామని పొలంలో ఉన్న వ్యవసాయ బోరును ధ్వంసం చేశారు. 30 ఏండ్ల కిందట సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన కిష్టయ్య.. ఆ రైతు భూమి కబ్జాలోనే ఉంటూ సాగు చేస్తున్నాడు. రిజిస్ట్రేషన్ మాత్రం చేసుకోలేదు. ఇదే ఆ రైతు పాలిట శాపంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో 30 ఏండ్ల కిందట భూమిని విక్రయించిన వ్యక్తి నుంచి తిరిగి కొందరు విక్రయించారు. మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడంతో ఆ వ్యక్తులు ఈ భూమి తమదంటూ దాడికి దిగారు. కేవలం ధరణి పోర్టల్ కారణంగా తన భూమి తనకు దక్కకుండా పోతోందని కిష్టయ్య మనస్తాపానికి గురయ్యాడు. తాను ఎలా బతకాలని, తన కుటుంబాన్ని ఎలా పోషించాలనే బెంగతో ఈ నెల 17న మంగళవారం ఉదయం తన వ్యవసాయ భూమి వద్ద రసాయనిక గుళికలు మింగి అపస్మారక స్థితిలో పడిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం రాత్రి కిష్టయ్య మృతి చెందాడు. కిష్టయ్య కుమారుడు నర్సింలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అటవీశాఖ ప్రాంతీయ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రెండు రోజులపాటు జరగనున్న అటవీశాఖ ప్రాంతీయ స్థాయి క్రీడలు ఆదివారం హైదరాబాదులో ప్రారంభమయ్యాయి. వీటిని చార్మినార్ అటవీ సర్కిల్ సంరక్షణాధికారి బి.సైదులు ప్రారంభించారు. క్రీడా స్ఫూర్తిని కాపాడేందుకు కృషి చేస్తామని క్రీడాకారులు ప్రతిజ్ఞ చేశారు. చార్మినార్ అటవీ సర్కిల్ కు చెందిన మేడ్చల్, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాదు జిల్లాల అటవీ అధికారులు, ఉద్యోగులు, అటవీ అభివృద్ధి సంస్థ, అటవీ కళాశాల మరియు పరిశోధక సంస్థల అధికారులు, ఉద్యోగులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. పరుగు పందాలు, లాంగ్ జంప్, హై జంప్, డిస్కస్, జావెలిన్‌త్రో, క్రికెట్, ఫుట్ బాల్, వాలీబాల్, బాడ్మింటన్, టెన్నిస్, రైఫిల్ షటింగ్ మొదలగు అంశాలలో స్త్రీ, పురుషుల మరియు ఓపెన్, వెటరన్, సీనియర్ వెటరన్ విభాగాలలో పోటీలు నిర్వహించబడుతున్నాయి. రాష్ట్ర ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి (విజిలెన్స్),అటవీ అకాడమీ సంచాలకులు ఎలూ సింగ్ మేరు,అదనపు డైరెక్టర్ ఎస్. రమేశ్, జిల్లా అటవీ అధికారులు, రాహుల్ కిషన్ జాదవ్, జానకిరామ్, డి.వి.రెడ్డి, శ్రీధర్‌రావు, వెంకటేశ్వరరావు, అటవీ కళాశాల సంయుక్త సంచాలకులు, పి. శ్రీనివాసరావు ఇతర అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కె.ఎస్ రావుకు మెమెంటో

- బహుకరించిన పద్మశ్రీ అవసరాల కన్యాకుమారి

హైదరాబాద్ : హోప్ అడ్వర్టయిజింగ్ ప్రయివేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. రావుకు పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ వయోలిన్ విద్వాంసురాలు అవసరాల కన్యాకుమారి గారు మెమెంటోను బహుకరించారు. గత ఐదు రోజులుగా శిల్పారామంలో సంస్కృతి ఫౌండేషన్ వారి హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన మ్యూజికల్ ఫెస్టివల్ 2023 జరుగుతున్నది. కె.ఎస్ రావు ఈ కార్యక్రమాన్ని వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు సాంకేతికంగా సహాయాన్ని అందించారు. ఇందుకు గాను 'పంచరత్న సేవ'లో ఆయనకు మెమెంటోను బహుకరించారు.

ఇన్ఫెక్షన్లు సోకకుండా జాగ్రత్తలు తీసుకోండి

- తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె. అజయకుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సల చేయించుకున్న రోగులకు, కుని ఆపరేషన్ చేయించుకున్నవారికి, బాలింతలకు ఇన్‌ఫెక్షన్ సోకకుండా శాస్త్రీయ పద్ధతిలో అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె. అజయకుమార్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఇటీవల ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో శస్త్రచికిత్స అనంతరం రోగులకు ఇన్‌ఫెక్షన్లు సోకిన నేపథ్యంలో ఆయన డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత, నాంపల్లి ఆస్పత్రి అధికారి డాక్టర్ సునీత, గోల్కొండ ఆస్పత్రి డాక్టర్ తస్లీమా మెహెర్ తదితరులతో కలిసి హైదరాబాద్‌లోని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ జలజా వెరోనిక ఆర్ఎంఓ(సీఎస్) డాక్టర్ సాధన, ఆపరేషన్ థియేటర్ ఇన్‌చార్జి శేషుకుమార్, యూనస్, నర్సింగ్ సిబ్బందితో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ఆస్పత్రిలోని ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సమావేశమై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుకొని, పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరమైతే నాంపల్లి ఆస్పత్రిని కొంతకాలం మూసివేసి, ఆధునికీకరణ పనులు చేపట్టాలని సూచించారు. ఇక్కడ రోగులకు ఇబ్బంది కలుగుతుందనుకుంటే వారికి ఖైరతాబాద్ ఆస్పత్రిలో సేవలందించాలన్నారు.

ఉద్యోగులను ఆదుకుంటాం

- డైరీ ఆవిష్కరణలో మంత్రి కొప్పుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రయివేటు రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులను ఆదుకుంటామని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. తెలంగాణ ప్రయివేటు ఉద్యోగుల సంఘం 2023 డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రయివేటు ఉద్యోగులకు, కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కరెంట్ కష్టాలను తీరుస్తూ 24 గంటలు విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఇదేనన్నారు.కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు ఆంధ్రప్రదేశ్ కమిటీ ఇన్‌ఛార్జ్ మర్రపు గంగాధర్ రావు, ఐటీ వింగ్ అధ్యక్షులు కట్ట రవి కుమార్, ఎర్ర యాకయ్య, సంపత్ , మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మా ఆకలైతుందే

బాల్యం వాక్యాలను తొవ్వుకున్నప్పుడల్లా
తుమ్మ ముండ్లను దాటి ముందుకు వస్తున్నట్లుంది...
ఒక్క వాక్యం గుర్తొచ్చినా బాధ
ముళ్ళు నొప్పి తెలియకుండా నాటుకుంటుంది
ఇప్పుడు...

పొద్దంతా
ఆ ఎగరని ఈతపుల్లల గాలిపటాలతో
మందు సంచుల దారాలు కట్టుకొని
వీధుల పొంటి పొలాల వెంట తిరుగుతాడు
జ్వరంతో పొద్దాకి మూలుగుతుంటాడు
ఏం పిల్లాడో ఏమో.....

ముసురు తేనీగా శబ్దంలా అమ్మ మాటలు...
లేవ్ రా చిన్నా లేవ్ మీదికి చాయ్ తాగుదువు..

అసంతృప్తితో
అమ్మ... నేను నాలుగుసార్లు
గాలిపటం ఎగరేసా తెలుసా...
డికాసినలో నువ్వుల జొన్నరొట్టె అద్దుకొని
తింటూ ములుగుతు నేనూ.....

ప్రతి సంక్రాంతికి
బడి సెలవులు ఉండే ఆ నాలుగు రోజులు
అమ్మ నేను రాత్రికి మాటల తూటాలను
గాలిపటాలలా ఎగరేస్తాం....

అమ్మ మాటలను రాత్రి
ముద్ద ముద్దకు మూలుగుతూనే..
పొద్దున్నే గాలిపటాల మరమ్మత్తుల సోకులో
మరిచిపోవడం వెన్నతో విద్యా
గాలిపటం అంటే అంత ఇష్టం నాకు...

మా ఇంటి మీద నుండి
గాలికి కొట్టుకొచ్చిన రంగుల గాలిపటాలు దొరికితే
ఎన్ని మరమ్మతులు చేసేవాడ్నో
సొప్ప పుల్లలతో ఈత పుల్లలతో
పేపర్ గాలిపటాలను..
అన్నం మెతుకులతో అంటించుకునేవాడ్ని
న్యూస్ పేపర్లతో గాలిపటం చేసే
ఇంజనీర్ను మరి నేను...
రంగుల గాలిపటం ఇప్పించే నాన్న
చిన్నప్పుడే అమ్మ నుండి దారం తెంచుకొని
గాలిపటంలా ఎగిరిపోయిండు

పేపర్ గాలిపటాలను
ఎన్నిసార్లు ఎగిరేసానో అందనంత ఎత్తుకు...
ఎగుర గలిగేంత దూరం ఎగిరేయడానికి
దారం లేదని తెలిసి ఆగిపోయేవాడిని....

ఆరోజు కూడా
పొద్దంతా గాలిపటం ఎగిరేసే వాడ్ని
కాని నాలుగు సార్లే ఎగరేసా...
ఈత పుల్లలతో తయారు చేసిన ఆ గాలిపటం
ఎగిరినట్టే ఎగిరి మా వీధులన్ని నన్ను పరిగెత్తించింది
ఆ పరిగెత్తే క్రమంలోనే
పొద్దున్నే తెచ్చిన ఈత కొమ్మల ముల్లులు
కాలికి నాలుగు చోట్ల దిగాయి
అలాగే పరిగెత్తా గాలిపటం సుడిగుండాలు తిరిగింది

అందరి రంగుల గాలిపటాలు పైపైకి ఎగిరినా
నా గాలిపటం ఎగరలేదు

మూలుగుతూ పడుకున్న...
పేదరికం కలలో రంగులా గాలి పటాలను స్వేచ్ఛగా
ఎగిరేస్తున్న రాజకుమారుడిలా
ఆ రాత్రంతా ముల్లు గాయం మర్చిపోయా
ఇక పొద్దున్నే లేవలేదు...

మళ్లీ ముసురు తేనీగా శబ్దం
నా చెవిని తోలుస్తుంది

ఈసారి అమ్మ కాదు
వరి మొల్కా మండ అలికినాం
ఇత్తులు సల్లిన రోజు
ఇంట్ల నుండి పైసలిస్తే అరిష్టం
అందుకే ఇంటికొచ్చి ఇస్తున్నా
ఇంటికి వచ్చి ఉట్టి కొంగుతో వొస్తివి
నారెయ్యడానికి రావాలి చూడు బిడ్డ
పో పిల్లగాడు చానా కాలుతుండు
దవాఖానాకి పో అని గొంతు నిమురుతున్న
ఇంటి పక్కలి అవ్వ...

నేనేమో పడుకున్నట్లే ఉంది
కాని ప్రయాణం...
అమ్మ చీర కొంగు నెత్తికి తాకుతుంది
గాలికి ఎగురుతుంది
బహుశా కలలో గాలిపటం
ఎగరేస్తున్నా అనుకున్నా..

కలల ప్రయాణం అమ్మ కన్నీళ్ళతో
వీపుల మీద వర్షం చినుకుల్లా పడుతుంటే
తేరుకుంటున్నా ...

దవాఖానా అంటే భయం
కాని ఈ సారి నాకు తెలియకుండానే
చికిత్స అయిపోయింది
రోడ్డు పక్కలా ఆటో బండికాడికి పోతుంటే
నా కాలికి తెల్లని పట్టి కనిపిస్తుంది
అచ్చం గాలిపటం దారం లానే

రోడ్ పక్కలా చాయ్ బండినే
మొదట చూసా నోరు గుంజింది
అమ్మ నడిగేసా

'అమ్మ ఆకలైతుందే'
బొగ్గుల బండి కాడి చాయ్ డబల్ రొట్టె కావాలే
నేను చాయ్ తాగి గాలిపటం
ఎగరేస్తా..

ఎలాగైతేనేం నా మాట దారం
నోట్లో నుండి బయటకి రాగానే
అమ్మ నవ్వు గాలిపటంలా ఎగిరింది

– దండు వెంకటరాములు
6303163202



మనం మనుష్యులం కాదు

మనం మనుష్యులం కాదు
మనకు ఏవో పేర్లు ఉన్నాయి
అవీ కాదనీ
తోకలు తొడిమెలు ఓ గంప నిండేటన్నీ ఉంటాయి.

మనిషిని మనిషనీ పిలిచే కాలం కాదు.

ప్రాధాన్యతకు కులం
గౌరవాలకు తోకలు
రాజులు మహారాజులు
పదవులు పట్టాలు ఇంకేవేవో ఉంటాయిలే.

పేరుబెట్టి పిలిస్తే
మానాలకు మానభంగం జరిగిపోయినట్లే.

పేరు చివర కులం తోక లేకపోతే
వాడికి జీవితమే లేదు
వాడు సచ్చిన శవంకన్న హీనం.

ఇప్పుడు ఇక్కడ మనుష్యులు లేరు
డాక్టర్లు ఇంజనీర్లు కలెక్టర్లు కంట్రాక్టర్లు
ఎమ్మెల్యేలు ఎంపీలు ముఖ్యమంత్రులు..
కూలీలు పేదలు నిరుపేదలు అలగా జనాలు
ఇంకా మనుష్యులెక్కడున్నారు.

మనిషిలోని ఇరుకుతనమే
మనిషిని మనిషిగా పిలవనివ్వదు.

ఇప్పుడు
మనిషిని మనిషిగా చూసే కాలం కూడా కనుమరుగైంది.

ఇదే ఇప్పుడు
ఈ భూమిమీద అతిగొప్ప నాగరికత.

– అవనిశ్రీ, 9985419424

'గంగెద్దు' కథలు సిస్మోగ్రాఫిక్ కథలు

– చేకూరి శ్రీనివాస రావు, 9949340559


తెలుగులో కథా వైవిధ్యం గొప్పది. మొదటి నుంచీ తెలంగాణ కథల్లో "రియలిజం" (వాస్తవికత) ఎక్కువగానే ఉంది. కోస్తా కథలు సంస్కరణోద్యమం, హేతువాదోద్యమ నేపథ్యంలో, రాయలసీమ కథలు కరువు నేపథ్యంలో ఎక్కువగా వచ్చాయి. సోషలిస్టు దృక్పథంతో పరిశీలించినపుడు కథల్లో ఉండే వాస్తవికతను "రియలిజం" అంటారు. ఇది వివిధ రకాలుగా ఉంటుంది. మాజిక్ రియాలిజం (అతీత శక్తులు కలిగిన పాత్రలు), రొమాంటిక్ రియలిజం (కాల్పనిక వాస్తవికత), మార్క్సిస్ట్ రియలిజం, సోషల్ రియలిజం, క్రిటికల్ రియలిజం, సోషలిస్టు రియలిజం (సమసమాజ వాస్తవికత).

నేటి కథలు ఎక్కువగా 'ఫొటోగ్రాఫిక్ స్టిల్స్' కథలుగా (కదలిక లేకుండా) ఉంటున్నాయి. అలా కాకుండా పాఠకుడిలో భూకంపంలా ఒక ఆలోచన, ఒక అలజడిని సృష్టించే సిస్మోగ్రాఫిక్ కథలు తక్కువగా వస్తున్నాయి. శీలం భద్రయ్య రాసిన "గంగెద్దు" కథలు సిస్మోగ్రాఫిక్ కథల్లా ఉన్నాయి. ఈ కథల్లో ప్రధానంగా రియలిజం ఉంది. ఇవి సమాజానికి అద్దం పట్టినట్టు ఉండే కథలు. కథల్లోని పాత్రలు సామాజిక దుర్నీతిని బయటపెట్టి, పాఠకులకు ఒక మేల్కొలుపును కలుగజేసే ప్రయత్నం చేస్తాయి. 'పరువు, పాకీజ, కుర్చీ, అద్దం, యాక్సిడెంట్, భయం, ఆశ, సంఘర్షణ' వంటి కథలు.

రష్యన్ నవలల్లో ఎక్కువగా 'విప్లవ వాస్తవికత' (రివల్యూషనరీ రియలిజం) ఉంటుంది. దీనిలో విజయం సాధిస్తామనే ఆశావాద దృక్పథం ఉంటుంది. గంగెద్దు కథల్లోని "పరువు" కథలో వేశ్యావృత్తి కుటుంబం నుంచి వచ్చిన మనోరమ కష్టపడి చదివి గౌరవంగా బతుకుతూ, తన స్నేహితురాలు రమ్య కొందరు దుర్మార్గుల వలలో చిక్కి వేశ్యా వాటికకు అమ్ముడుపోయే విషయం తెలుసుకుని, దానికి కారణమయిన వారినందరినీ చట్టానికి పట్టిస్తుంది. "తావు" కథలో ప్రభుత్వ అభివృద్ధి వల్ల నష్టబోయిన శాంతమ్మ తన పిల్లల ద్వారా తిరుగుబాటు ఉద్యమం చేసి, తనలా అన్యాయానికి గురైన తమ గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుంది. తిరుగుబాటుకు కారణాలను సహేతుకంగా చూపించిన కథలు ఇవి.

తీరాంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన కథల్లో 'క్రిటికల్ రియాలిజం' (సవిమర్శనాత్మక విమర్శ)తో వచ్చినవి గురజాడ, రావిశాస్త్రి లాంటి వారి కథలు. ఈ కథలు సమాజంలోని లోపాలను ఎండగడుతూ, సమాజాన్ని తప్పుబడుతూ ఉంటాయి. 'గంగెద్దు' కథల్లోని 'ఆశ' కథలో ఇలాంటి సామాజిక ఆక్షేపణ ఉంటుంది. రచయిత 'ఆకలికి, పిచ్చికీ మందు ఉంది. కానీ ఆశకు లేదు' అని సామాజిక ఆక్షేపణతో కథను ముగిస్తాడు. కథలో వివిధ రకాల పాత్రల మనస్తత్వాలు, ఆశలు ఆక్షేపణతో ఉంటాయి.

తరువాత ఒకడుగు ముందుకేసి 'సోషలిస్టు రియాలిజం' తో కథలు రాసినవారు అల్లం రాజయ్య. 'సోషలిస్టు రియాలిజం'లో విప్లవానికి అనుకూల శక్తులు, ప్రతికూల శక్తులుంటాయి. విప్లవానికి అనుకూల శక్తిని నడిపించే నాయకుడు పాజిటివ్ హీరో. ఇతను కథానాయకుడు. ఉద్యమానికి నాయకత్వం వహించి, అందరినీ కూడగట్టి సామూహిక తిరుగుబాటు ద్వారా అంతిమ విజయం సాధిస్తాడు. విప్లవానికి అవరోధాలను కల్పిస్తూ విప్లవాన్ని అణిచి వేయాలనుకునే పాత్రను నెగెటివ్ హీరో అంటారు. సమాజంలోని చెడును గుర్తించడం, దానికి నిరసన వ్యక్తం చేయడం, ఇంకో నలుగురిని పోగు చేసి, దానికి వ్యతిరేఖంగా పోరాడడం "సోషలిస్టు రియలిజం" పేర్కొంటుంది. అల్లం రాజయ్య రాసిన "కొలిమి అంటుకున్నది" నవలలోని నర్సింహులు పాత్ర అన్యాయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసే పాజిటివ్ హీరోగా కనబడుతుంది. నర్సింహులు అందరినీ సమీకరించి, 'సామూహిక తిరుగుబాటు'కు నాయకుడుగా మారి అన్యాయంపై అంతిమవిజయం సాధిస్తాడు. 'గంగెద్దు' కథలో కూడా ఇలాంటి పాజిటివ్ హీరో 'శివుడు' కనబడుతాడు. గ్రామంలోని కర్ణం పంతులు ఊరిని, ఊరి పెద్దలను, భూమిని తన గుప్పిట్లో పెట్టుకొన్నాడు. కథా నాయకుడు శివుడు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అత్యంత బలహీనుడు. కనీసం ఉపాధి, నివాసం, సాంఘీక జీవనానికి సైతం అర్హత లేని వ్యక్తి. మొదట 'శివుడు' తనకు తానే సంఘర్షిస్తాడు. తరువాత స్వీయ చైతన్యం పొందుతాడు. ఆ తరువాత సమాజంలో తనలా అన్యాయానికి గురైన అందరినీ ఏకం చేస్తాడు. అంతిమంగా సామూహిక తిరుగుబాటుతో భూమిని, సాంఘీక జీవనాన్ని సాధిస్తాడు. విప్లవంతో గ్రామీణ జీవనంలో కొత్త సమసమాజ స్థాపనకు నాంది పలుకుతాడు. తెలంగాణ తొలి నవల అనదగిన వట్టికోట ఆళ్వారుస్వామి 'ప్రజల మనిషి'లోని కంఠీరవం పాత్ర, నిజాం వ్యతిరేక ప్రజా పోరాటాన్ని చిత్రించిన దాశరథి రంగాచార్య రాసిన 'మోదుగపూలు' నవలలోని రఘు పాత్ర, అల్లం రాజయ్య రాసిన "కొలిమి అంటుకున్నది" నవలలోని నర్సింహులు పాత్ర, శీలం భద్రయ్య రాసిన "గంగెద్దు" కథల్లో శివుడు పాత్ర సోషలిస్టు రియాలిజం కలిగినవి.



"గంగెద్దు" కథల్లో బ్యూరోక్రసి (ఉద్యోగ సమాజం) జవాబుదారితనం మరొక ప్రధానమైన అంశం. "తావు, అద్దం, యాక్సిడెంట్, భయం, ఆశ" వంటి కథల్లో దారితప్పిన ఉద్యోగస్తులు ఉంటారు. నిస్తేజం, స్వార్థం కలిగిన ఉద్యోగ సమాజం అభివృద్ధికి గొడ్డలిపెట్టు. రష్యన్ విప్లవం తరువాత సమాజం చైతన్యం కోల్పోయి, నీరసించిపోవడానికి అక్కడి బ్యూరోక్రసి పద్ధతులే ప్రధాన కారణం. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజా సమస్యల పట్ల సానుభూతి అవసరం. అయితే కథా రచయితగా శీలం భద్రయ్య ఈ అంశంపై లెజిట్‌మేట్‌గా విమర్శ చేయడం గమనార్హం.

> "జీవితం తెలిసి రాసిన రచనలు బాగుంటాయి. జీవితాలను నడిపించే శక్తుల గురించి రాసిన రచనలు మరింత బాగుంటాయి." శీలం భద్రయ్య రాసిన "గంగెద్దు" కథలు జీవితం తెలిసి, జీవితాన్ని నడిపించే వ్యక్తులు, శక్తుల గురించి రాసిన కథలు. ఈ కథల్లో వస్తువు వైవిధ్యం, శైలిపరంగా చూసినపుడు వర్ణన, నాటకీయత, ఆఖ్యానం అనే మూడు ప్రధాన లక్షణాలున్నాయి.

1991 తరువాత గ్లోబలీకరణ వచ్చింది. ప్రజల జీవన విధానంలో, 'వైయుక్తిక సంఘర్షణ' నేపథ్యంగా గల "గంగెద్దు" కథలు "అద్దం, కుర్చీ, సంఘర్షణ" వంటివి. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ నేపథ్యంలో కథలు రావాల్సిన అవసరం ఉంది. రచయిత పర్యావరణ స్పృహతో రాసిన కథ 'సిగ్గు'. ఈ కథలో అమ్మమ్మను దేవదారు చెట్టుతో పోల్చి చెబుతూ, చివరికి చెట్టు మురవడంతో కథను ముగిస్తాడు. పోడు భూముల నుంచి గిరిజనులు, ఆదివాసీలను తరమడంతో వారి జీవనం దెబ్బ తింటున్నది. ఇది కూడా పర్యావరణ సమస్య కిందనే వస్తుంది. విదేశాల్లో అనర్థమని వదిలేసిన అణు విద్యుత్ కర్మాగారాలకు ఇక్కడ అనుమతి ఇస్తున్నారు. ఇది మనిషి తాను కూర్చున్న కొమ్మను తానే నరుకుతున్నట్టుగా భావించాలి. మనిషి జంతువులను వేటాడడం ఆదిమకాలపు లక్షణం. ప్రకృతి మనిషిపై తిరగబడడం ఆధునిక లక్షణంగా మారుతుంది. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలలో పర్యావరణం మీదనే అధికంగా సాహిత్యం వస్తుంది. గంగెద్దు కథల్లో 'తావు' కథలో తండాకు చెందిన గిరిజన మహిళ ఇల్లు, వ్యవసాయ భూమిని ప్రభుత్వం లాక్కోవడం, ఆమె తట్టుకోలేక బిడ్డలతో పాటు బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం ఇకోఫెమినిజం దృష్టితో, గ్రామస్థుల తరపున పోరాడి వారికి న్యాయం చేయడం 'సోషలిస్టు ఫెమినిజం' దృష్టితో చూడాల్సిన అవసరం ఉంది.

శీలం భద్రయ్య రాసిన "గంగెద్దు" కథా సంపుటిలోని 'సిగ్గు, పరువు, పాకీజ, యాక్సిడెంట్, కాగడా, బ్యాడ్ టచ్, ఆశ' వంటి కథలు నూతన స్త్రీవాద దృక్పథం (ఫెమినిజం)తో ఉన్నాయి. ఫెమినిజంలో చాలా రకాలున్నాయి. ఫెమినిజం మధ్య తరగతి, సంపన్న వర్గాలకే పరిమితమయ్యిందన్న విమర్శ లేకపోలేదు. ఇందులో కూడా 'సిగ్గు' అనే కథలో అమ్మమ్మకు పెండ్లి చేసే మనీష ఆధునిక ఫెమినిస్టుగా కనబడుతుంది. కానీ ఫెమినిజంలో 'సోషల్ ఫెమినిజం, సోషలిస్టు ఫెమినిజం, ఇకో ఫెమినిజం' అనేవి ఆధునిక పరమైనవి. చర్చనీయాంశాలు. గ్రామీణ వ్యవసాయంలో పాల్గొనే స్త్రీలు కలుపు తీయడం, చేను మందు చల్లడం, పంట సేకరణ, ఇంటి శుభ్రత, వంట చేయడం వంటి పనుల్లో భద్రతను చర్చించేది ఇకో ఫెమింజం. వీరి భద్రతకు ముప్పు ఆధునిక వ్యాపార సముదాయాలు తయారు చేసే రసాయన ఎరువులు కావొచ్చు. లేదా మరొక అంశం కావొచ్చు. ఆధునిక ఫెమినిజం విమర్శ దృష్టితో చూడాల్సిన కథలు 'తావు, పాకీజ, బ్యాడ్ టచ్' వంటి కథలు.

"జీవితం తెలిసి రాసిన రచనలు బాగుంటాయి. జీవితాలను నడిపించే శక్తుల గురించి రాసిన రచనలు మరింత బాగుంటాయి." శీలం భద్రయ్య రాసిన "గంగెద్దు" కథలు జీవితం తెలిసి, జీవితాన్ని నడిపించే వ్యక్తులు, శక్తుల గురించి రాసిన కథలు. ఈ కథల్లో వస్తువు వైవిధ్యం, శైలిపరంగా చూసినపుడు వర్ణన, నాటకీయత, ఆఖ్యానం అనే మూడు ప్రధాన లక్షణాలున్నాయి. దీనికి తోడు అచ్చమైన తెలంగాణ నుడికారం, గ్రామీణ జీవన కళాత్మకత, ఆసక్తికర కథనం ప్రధాన భూమిక పోషించాయి. కథా రచనలో ఒక్కో రచయితకు ఒక్కో శైలి ఉంటుంది. శీలం భద్రయ్య శైలి ప్రత్యేకం. అతని "శైలీయే శీలం. శీలమే శైలి".

వైవిధ్య కథల సమాహారం – ఆకాశంలో ఒక నక్షత్రం

– తెలిదేవర భానుమూర్తి, 9959150491



డాక్టర్ సుగుణారావు రాసిన 'ఆకాశంలో ఒక నక్షత్రం'లో వైవిధ్యమైన కథలున్నాయి. వీటిని చదివితే అగరుబత్తి పొగ అత్రను కమ్మేసినట్లు అనుభూతి హృదయమంతా నిండి ఒక ఊపు ఊపేస్తుంది. ఈ కథా సంకలనంలో వర్ణ వివక్షనూ వర్గ విబేధాలనూ చిత్రీకరించే విభిన్న ఇతివృత్తాల కథలున్నాయి. ఈ కథల్లోని పాత్రలు మనలను వెంటాడుతాయి. ఆలోచింపజేస్తాయి.

కుల వివక్షను అద్దం పట్టి చూపిన కథ కాల భైరవుడు. అబ్రహాం లింకన్ వృత్తిరీత్యా వైద్యుడు. పేరు మూలంగా ఎక్కడా ఇల్లు అద్దెకు దొరక్క అతను ఇబ్బందులు పడుతుంటాడు. అతని అసలు పేరు చెప్పకుండా కవితలు రాసే కలం పేరు చెప్పి తమ బంధువుల ఇంట్లో ఒక పోర్షన్ అద్దెకిప్పిస్తాడు స్నేహితుడు రమణమూర్తి. ఓ రోజు లింకన్ ఊరి వాళ్లు అతని కోసం రావడం ఇంటి వాళ్లకు అతని కులమేమిటో తెలిసి పోతుంది. లింకన్ కరోనా పేషంట్లను చూస్తున్న కారణంగా తమకు భయంగా ఉందని ఇల్లు ఖాళీ చేయమని వాళ్లతనికి చెప్తారు. కరోనా మూలంగా ఆ ఇంట్లోని పెద్ద మనిషి చనిపోతే వాళ్ల బంధువులెవరూ రారు. శవ దహనంతో పాటు తక్కిన కార్యక్రమాలన్నిటినీ లింకనే ముందుండి నడిపిస్తాడు. దాంతో కులం కన్నా మానవత్వం ముఖ్యమని ఇంటి ఓనరు తెలుసుకుంటాడు.



'ఆపాల పెద్దమ్మ' కథ కూడా కుల వివక్షపై రాసిందే. అనిల్‌కుమార్ ఉన్నతస్థాయి అధికారి. సంఘంలో గుర్తింపూ, గౌరవమూ అతనికున్నాయి. కాని చిన్నప్పటి వివక్ష తాలూకు గాయాలు అతన్ని కల్లోల పరుస్తూనే ఉంటాయి. 'ఒరేయ్ మొన్న నువ్వు ఇచ్చిన ఆపాలు తిన్నాను. చాలా బావున్నాయి. ఆ విషయమే అమ్మకు చెప్పాను. అమ్మ తిట్టిందిరా ఎప్పుడూ వాడు ఏమిచ్చినా తినకు అంది'.

ఈ మాటల మూలంగా చిన్నప్పుడు అనిల్‌కుమార్ మనసుకు ఏర్పడిన గాయాలు పెద్దయి పెరిగిన తరువాత కూడా సలుపుతూనే ఉంటాయి.

సుగుణరావు తన కథల్లో ఎక్కడా కులవివక్ష, దళితులు, అగ్రవర్ణాలు, మనువాదులు, బ్రాహ్మణీయ భావజాలం వంటి పడికట్టు పదాల్ని వాడలేదు.

'వీడు అబ్రహం లింకన్, మా ఊరోడే. మా కాటమయ్య కొడుకు. వీళ్ళ నాన్న మంచి పనోడండి. ఇంటింటికీ తిరిగి కొలతలు తీసుకుని చక్కగా ఎవరి సైజుకు తగట్టు వారికి చెప్పులు కుడతాడు. అలాగే, పీనుగుల్ని కదిలించేటప్పుడు డప్పు వాయిస్తాడు' అంటూ అప్పలనాయుడు చెప్పగానే లింకన్ కులమేమిటో పాఠకుడికి అర్థమైపోతుంది. ఇలా రచయిత పరోక్షంగా చెప్పాడే తప్ప కులం పేరును ప్రస్తావించలేదు.

రోహిత్ వేముల ఆత్మహత్య ఉదంతంపై రాసిన కథే 'ఆకాశంలో ఒక నక్షత్రం'. ఈ కథను కళాత్మకంగా తీర్చిదిద్దడంలో రచయిత విజయం సాధించారు. రోహిత్ పేరును తొహిరోగా మార్చి కథ నడిపారు.

ఆదివాసీ సర్పంచుల రిజర్వేషన్ దుర్వినియోగాన్ని 'నాయకుడు' అనే కథలో రచయిత కళ్లకు కట్టినట్లు చూపారు. ఆదివాసీలకున్న రిజర్వేషన్‌ను తనకనుగుణంగా మార్చుకోవడానికి బుగత అప్పలస్వామి ఎంత ప్రాధేయపడినా సంతకం పెట్టకుండా నర్సింహ నిశ్శబ్దంగా తిరుగుబాటు చేస్తాడు. తన పెంపుడు కుక్కను వెంటబెట్టుకుని అడవిలోకి వెళ్లిపోతాడు.

'దేవుడిని చూసినవాడు' కథలో నిజాయితీగా పని చేయడం మూలంగా సుదర్శనానికి ఇల్లు వదిలి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దేవుని అవగారంగా భావించి ప్రజలు అతణ్ని పూజిస్తారు. నిజాయితీగా నిలబడే వారిని బయటివారే కాకుండా ఇంట్లోని వాళ్లు కూడా అర్థం చేసుకోలేరని రచయిత అంటాడు. యధార్థ వాదులు లోక విరోధులు అయితేనేం సత్యం జయిస్తుంది. యదార్థ మార్గం సార్వజనీనం అనే సత్యాన్ని పూజారి పాత్ర ద్వారా రచయిత చెప్పిస్తాడు.

ఒక స్థాయికి ఎదగగానే తన మూలాలను మరిచిపోయిన లక్ష్మిపతిరావుకు ఎలా కనువిప్పు కలిగిందో 'కన్నీరు ఉప్పగా ఉంది' కథలో రచయిత ఆకట్టుకునే విధంగా చిత్రించారు. ఈ కథ ముగింపు పాఠకుల్ని కదిలించేస్తుంది. తన ఊరి వాడే కాకుండా నిజాయితీ పరుడైన డాక్టర్ తన కూతుర్ని ప్రేమిస్తే కోటీశ్వరుడైన లక్ష్మిపతిరావు సహించడు. అతను తన మూలాలను మరిచిపోయాడు. ఉప్పు మడులలో పని చేసి తనను చదివించిన తల్లిదండ్రులను మరిచిపోయాడు. ఉన్న వాళ్ల అమ్మాయిని పెళ్లి చేసుకుని దూరంగా వెళ్లిపోతాడు. ఉప్పు మడులలో పని చేసే వారికోసం తనకన్నా చిన్నవాడైన డాక్టర్ పని చేయడంతో అతనికి కను విప్పు కలుగుతుంది.

ఒక్కో రచయిత ఒక్కోటి ఊతపదంగా ఉంటుంది. సుగుణరావుకు 'పలచని చీకటి' ఊతపదంగా ఉన్నట్టుంది. 'చీకటి తెరలు పలచగా' (క్షమాభిక్ష) 'పల్చటి చీకటి తెరలు' (రెయిన్ డేన్స్) 'పల్చటి చీకటి తెరలు (దేవుడిని చూసిన వాడు) ఈ కథా సంపుటిలో ప్రతి కథా ప్రత్యేకమైందే చదువదగిందే.

నేడు ఆధ్మాత్మిక దారుల్లో చార్‌ధామ్ యాత్ర ఆవిష్కరణ

కూరెళ్ల పద్మాచారి యాత్రా రచన ఆధ్మాత్మిక దారుల్లో చార్‌ధామ్ యాత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఉస్మానియా పీజీ (ఫ్రెండ్స్) ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య హాల్‌లో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నారు.డా॥ ఎస్. రఘు అధ్యక్షత వహించే ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి డా॥ ఎన్ గోపి ముఖ్య అతిథిగా, డా॥ వోలేటి పార్వతీశం విశిష్ట అతిథిగా, ఆచార్య సూర్యధనంజయ్, డా॥ మచ్చ హరిదాసు ఆత్మీయ అతిథులుగా హాజరు కానున్నారు.

సాహితీ వార్తలు

29న నాగలికి నా నమస్కారం ఆవిష్కరణ

సోమేపల్లి వెంకట సుబ్బయ్య నానీల సంపుటి నాగలికి నా నమస్కారం పుస్తకావిష్కరణ కార్యక్రమం గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా కేంద్రంలోని 2/7 బ్రాడీపేట కొరటాల మీటింగ్ హాల్‌లో నిర్వహించనున్నారు. వెలువోలు నాగరాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి చిల్లర భవానీ దేవి ముఖ్యఅతిథిగా రానున్నారు.

జాషువా స్మారక కవితల పోటీ ఫలితాలు

విమల సాహితీ సమితి–పాలపిట్ట సంయుక్తంగా నిర్వహించిన జాషువా స్మారక కవితల పోటీ ఫలితాలు నిర్వాహకులు వెలువరించారు. మొదటి బహుమతి నెల్లుట్ల రమాదేవి – సావు డప్పు, రెండో బహుమతి పెనుమాక నాగేశ్వరరావు విస్మరిద్దాం – విస్తరిద్దాం, మూడో బహుమతి బెల్లి యాదయ్య – నది పిలుస్తున్నది అందుకోనున్నారు. వీటితో పాటు అరుణ సందడి, ఉదారి నారాయణ, బి. కళాగోపాల్, గోపగాని రవీందర్, రమాదేవి కులకర్ణి, చిత్తలూరి సత్యనారాయణ, స్వయంప్రభ, చొక్కర తాతారావు, నల్లా భాగ్యలక్ష్మి, దాసరి మోహన్, డా. జడా సుబ్బారావు, రమేశ్ నల్లగొండ, సుజాత పోచం, అష్ఫద్, యారీదా రాధాకృష్ణారావు, మంజుల సూర్య, డా. కె. దివాకరాచారి, గాదిరాజు రంగరాజు, తుమ్మల దేవరావ్, బొల్లారపు బాబన్న 20 ప్రత్యేక బహుమతులు అందించనున్నారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లో త్వరలో జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

జన రంజక కవి ప్రతిభా పురస్కారాల ఫలితాలు

రావి రంగారావు సాహిత్య పీఠం నిర్వహించిన "జన రంజక కవి ప్రతిభా పురస్కారాలు" ఫలితాలు ప్రకటించారు. వచన కవితల విభాగంలో అరిసేతిలో బువ్వ పువ్వు – చింతా అప్పలనాయుడు, ఎగురుతున్న పద్యం – అవ్వారు శ్రీధర్ బాబు, సమీకరణం – డా. భూసురపల్లి వెంకటేశ్వర్లు, చినుకు తాకిన నేల – శాంతి కృష్ణ, దీర్ఘ వచన కవిత కల్లంచుల బువ్వ – ఈ. రాఘవేంద్ర, పద్య కవితలలో మువ్వ – బులుసు వెంకటేశ్వర్లు తదితరులు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 9 గురువారం సాయంత్రం 6 గంటలకు గుంటూరు బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య కళావేదికలో నిర్వహించే సభలో గెలుపొందిన వారికి పురస్కారాలు అందించనున్నారు.

అడవి ఆత్మను కోల్పోయాక ..!

అడవిని బుగ్గి చేయాలంటే అగ్గే పెట్టనక్కర లేదు
తనదైన సంస్కృతిని భాషని ధ్వంసంజేస్తే చాలు
ఆత్మను కోల్పోయాక .. యివాల అడవి అడవిలా లేదు ..
అక్కడ మనిషి మనిషిలా లేదు !

కట్టూ బొట్టూ చెరిపేసుకొని
శిలువముందు మోకరిల్లింది జాకరమ్మ
సువార్తల సందళ్లలో కందికొత్తలు కునారిల్లిపోయాక
పాతబడిపోయేయి పరుబు బయమాలు పండగలు
బాప్తిస్మంలో మునకలేసి
తెల్లని ముసుగుతో తలదించుకున్నాయి పచ్చని కొండలు
గూడేం చుట్టూ గౌలీలై కాపాడాల్సిందిపోయి
రెక్కలు తెగిన జటాయువై పోయేడు జన్నోడు
పెళ్లిళ్లలో వేదమంత్రాల మాటున
కానికదీసిన కోడిపెట్టె కునుకుతున్నాడు యజ్జరోడు
చెట్టుముహూర్తాలు చెల్లిపోయాక .. దీసరోడ్ని జూసి
పగలబడి నవ్వుతోంది బాపనీధి పంచాంగం !

అనివార్యంగా పల్లం ముందు మోకరిల్లింది
సనాతన ఆదిమ సంస్కృతి
తడబడుతున్నాయి నెమలి పిట్టల థింసా అడుగులు
డీజె కూతలు కూస్తున్నాయి అడవి కోయిలలు
జీలుగు జీవధార తాగి మొహం మొత్తిందేమో ..
చీల్డ్ బీరై పొంగుతోంది గూడ
విషగాలులకు కొండగాలి కలుషితమైపోయింది
పిట్ట కట్టుకున్న గూడు పిట్టకే ఇరుకైపోయింది
అడవి మాయమై యివాల అంగడి వచ్చింది !

పరాయి కూత ముందు చిన్నబోయింది తరాల జీవద్భాష
యిది బతుకు పచ్చనితనాన్ని కోల్పోయిన అడవి ఆత్మ ఘోష
అస్థిత్వాన్ని కోల్పోయాక ..
ఆసాంతం నేలపొరల్లోకి చొచ్చుకుపోయిన మా మూలవేళ్ళ
ఒక్కటొక్కటిగా తెగిపోతున్న చప్పుడు
గుండె గుట్టనెవరో..
కనిపించని గడ్డపారతో తవ్వుతున్న పచ్చిదుఃఖం !

అన్ని దిక్కుల్నీ ముంచేస్తూ
పల్లం మీంచి కొండల మీదకి పోటెత్తింది రంగుల వరద
పుట్టలు కరిగిపోతున్నాయి.. చెట్లు కూలిపోతున్నాయి
గూడేలకి గూడేలు వరదలో కొట్టుకుపోతున్నాయి
కళ్ల కడవల నిండా భయంకరమైన కలలు
గతం పూసిన స్మృతులు రాలిపోయి
పొదల మాటున బుసలు గొడుతున్నాయి
కార్పోరేట్ కాలసర్పాలు !

తొలిసారిగా అడవిలో..
ఏదో తెలియని ఒంటరితనం..
ఒక సామూహిక ఏకాకితనం
పిట్ట అలికిడిలేదు.. పిల్లంగోవి పాటలేదు
ఎల్టిమేక అరుపులేదు.. కొండవాగు పిలుపులేదు
ప్రతి శబ్దం ఒక ఉలికిపాటుకు గురిజేస్తోంది
ఎవడి నీడ వాడినే భయకంపితుడ్ని జేస్తోంది
అడవి నాగరికతను హత్తుకుందో.. లేదా
నాగరికతే అడవిని ఆవాహన జేసుకుందో గానీ..
పచ్చని కొండల మీంచి దుఃఖం మాత్రం
యివాల పాయలు పాయలుగా ప్రవహిస్తోంది !!

– సిరికి స్వామినాయుడు, 9494010330

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
ఖమ్మం 5
సోమవారం 23 జనవరి 2023



సమ సమాజ స్థాపనకై కృషి చేయాలి

సీపీఐ(ఎం) నాయకులు తమ్మినేని వెంకట్రావు

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

సమ సమాజ స్థాపనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్)క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడారు. ఆత్మగౌరవం, సమానత్వం,కుల నిర్మూలన కోసం కెవిపిఎస్ సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ మహనీయుల మార్గంలో నడిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కెవిపియస్ పోరాటాల ఫలితంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం,342 జీఓ,ఉచిత విద్యుత్ పోరాడి విజయాలు సాధించిన సంఘం కెవిపిఎస్ అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గుంటి వెంకన్న,పాము ఉపేందర్, పడిశాల లక్ష్మణ్, పడిగెపల్లి వెంకట్రావు, అవిరేణి బాబీ,కలపాల బద్రీ, ఇనుప వెంకన్న, వంగూరి పోతయ్యా పడిశాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా మండలం పాలడుగు గ్రామంలో మాజీ నీటి సంఘం అధ్యక్షులు, వైరా సొసైటీ డైరెక్టర్ వనమా చిన్న సత్యనారాయణ ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ సౌజన్యంతో ఆదివారం విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సొసైటీ డైరెక్టర్ వనమా చిన్న సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వనమా చిన్న సత్యనారాయణ మాట్లాడుతూ పాలడుగు గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో శరత్ మాక్స్ విజన్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వనమా చిన్న సత్యనారాయణను పలువురు ప్రముఖులు అభినందించారు. వైద్య శిబిరం కోఆర్డినేటర్ విక్రమ్ సింగ్, ఆప్తమిస్ట్ నితిన్, క్యాంప్ కౌన్సిలర్ హరికృష్ణ, టెక్నీషియన్ అనిల్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనమా జానకి రామయ్య, ఎస్.కె మజీద్, ఎస్.కె వహాబ్, బాజోజు రమణ, రిహానా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

నవతెలంగాణ-పెనుబల్లి

ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల ఆవశ్యకత అనే అంశంపై ఆదివారం మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర సదస్సు జాతీయ ప్రధాన కార్యదర్శి మేక తొట్టి కాంతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హసేన్ హాజరైనారు. గత కొన్ని సంవత్సరాలుగా మనదేశంలో ప్రైవేట్ రంగం విస్తరించడం వలన లక్షలాది ఉద్యోగాలు కోల్పోవడం జరిగిందని, కేవలం 8% ఉద్యోగాలు మాత్రమే ప్రభుత్వ పరంగా ఉండటం వలన ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవడం జరిగిందని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో 92 శాతం ప్రైవేటుపరం జరగటం వలన ఉన్నత విద్యలు అభ్యసించిన ఎస్సీ ఎస్టీ విద్యార్థి యువకులు నిరాశ నిస్పృహలలో కొట్టుమిట్టాడుతూ తమ జీవితాలను తమ భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలోపలు తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించినారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు సాదే డేవిడ్ రాజ్, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి గిద్ద పరంజ్యోతి రావు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఖమ్మం

ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిరుపేద అందురాలికి ఆర్థిక సాయం అందించారు. ఏన్కూరు మండలం తిమ్మారావుపేట సమీపంలోని ఎర్రబోడు తండకు చెందిన గుగ్గిలో చంద్రకళ పూర్తిగా అందురాలు, తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. లంబాడ సామాజిక వర్గానికి చెందినవారు. చంద్రకళకు మంచి ఆసుపత్రిలో చూపించటానికి స్వరూపురాని పుల్లయ్య చౌదరి దంపతులు 10వేల రూపాయలు, దాతలు మరొక 13వేల మొత్తం 23 వేల రూపాయలు ఖమ్మం ఏసిపి ఆంజనేయులు చేతుల మీదుగా అందించారు.



సమాజంలో పెరుగుతున్న హింసా ప్రవృత్తి

సమాజ గతిని మార్చగలిగే రచనలు రావాలి

ప్రముఖ నవల రచయిత అంపశయ్య

నవతెలంగాణ-ఖమ్మం

సమాజంలో హింసా ప్రవృత్తి పెరుగుతుందని ఆలోచనకు అందని వికృత చేష్టలకు కొందరు పాల్పడుతున్నారని ప్రముఖ నవల రచయిత, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్ తెలిపారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వైబోయిన సత్యనారాయణ రచించిన సదువు చెబుతవ సారూ (నవల) పుస్తకాన్ని అంపశయ్య నవీన్ ఆవిష్కరించారు. తెలుగు అధ్యాపకులు కవి సిహెచ్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో నవీన్ మాట్లాడుతూ సాహిత్యం విస్తృతంగా రాకపోవడం వల్ల సమాజం గతి తప్పుతుందని పఠనాశక్తి తగ్గడం కూడా వికృత, సంస్కారరహిత పనులకు కారణమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కటి మన చేతుల్లోనే ఉన్నదని మన చేతలకు మనమే బాధ్యులమని మన నిర్ణయాల పైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. మంచి సాహిత్యాన్ని సమాజంలోని మంచితనాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి పల్లెరు వీరస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నిధి, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, సాహితీవేత్తలు ముల్క సురేష్, ఉప్పల శ్రీనివాసరావు, కార్యక్రమ కన్వీనర్ ఏనుగు వెంకటేశ్వరరావు, కవి కంచర్ల శ్రీనివాస్, ప్రజానాట్య మండలి కళాకారులు వై. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

100 మంది ఆయుర్వేద డాక్టర్‌లకు సన్మానం

నవతెలంగాణ-ఖమ్మం

రాజస్థాన్ ఔషధాలయం ప్రైవేట్ లిమిటెడ్ ముంబై ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం వైరా రోడ్డు కావేరి ఫంక్షన్ హాల్ లో 100 మంది ఆయుర్వేద డాక్టర్ లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేద ఎండి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ హరికిషన్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రమేష్ బాబు , డాక్టర్ సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ అలోపతి , హెూమియోపతి వైద్యంలో నయంగాని దీర్ఘకాలిక వ్యాధులను ఆయుర్వేదంలో నయం చేయొచ్చని పేర్కొన్నారు. కరోనాకు మొట్టమొదట మందు కనిపెట్టింది ఆయుర్వేదం లోనే అన్నారు. అనంతరం వారిని శాలువలతో ఘనంగా సత్కరించి మెమెంట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎస్ ఎం.రవీందర్ రెడ్డి, ఏఎస్ఎంలు విజయ్ కుమార్, విజయ ప్రసాద్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నూతన కలెక్టరేట్ లో గ్రీవెన్స్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రతి సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే గ్రీవెన్స్ డేను నేటి నుండి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, వివి పాలెంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీవెన్స్ డే లో దరఖాస్తుల సమర్పణకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, వివి పాలెంకు రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

అక్రమ క్వారీపై రెవెన్యూ పంజా

- పత్రాలు లేకుండానే నిర్వహణ
- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న
- బినామీ యజమాని
- ఏజెన్సీలో బాంబుల మోత
- తనిఖీలో నివ్వరపోయిన తహసీల్దార్

నవతెలంగాణ-పెనుబల్లి

మండలంలోని దేవతల గుట్ట ఏజెన్సీలో బినామీ పేరుతో అక్రమ క్వారీ నిర్వహణ చేస్తున్న పోపూరి కన్స్ట్రక్షన్ క్వారీ అక్రమాలపై రెవెన్యూ పంజా విసురుతోంది. దీంతో నిర్వాహకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఏళ్ల తరబడి అడ్డూ అదుపు లేకుండా కోట్ల రూపాయలు ఆర్జించిన బినామీ క్వారీ యజమాని ప్రభుత్వానికి, మానవ వనరులకు పంగ నామాలు పెడుతున్నాడు. లింగగూడెం రెవెన్యూ పరిధిలో దేవతల గుట్ట విస్తరించి ఉంది. దీని నుండి వచ్చే ముడి రాయి బిల్డింగు, రహదారి అవసరాలకు పెట్టింది పేరుగా మారింది. ఓ ప్రాంతానికి చెందిన బడా బినామీ, సంబంధిత శాఖఅధికారులను ఆ కట్టుకొని క్వారీ విచ్చలవిడి దందాను ఏళ్ల తరబడి సాగిస్తున్నాడు. గిరిజనుడు పేరుతో క్వారీ లైసెన్స్ సృష్టించి ఏజెన్సీ ప్రాంతంలో బాంబుల మోతతో పక్క గ్రామాల ప్రజలను సైతం భయానక వాతావరణం సృష్టిస్తున్నాడు. ఇతని వద్ద క్వారీ నిర్వహణకు ఉండవలసిన పత్రాలు కూడా సక్రమంగా లేవని సమాచారం. ఇటీవల క్వారీ సందర్శించిన తాసిల్దార్ రమాదేవి బినామీ కాంట్రాక్టర్ క్వారీ నిర్వహణ చూసి ఆశ్చర్యపోయారు. సంబంధిత బినామీ కాంట్రాక్టర్ గుమస్తాను క్వారీ లైసెన్స్ కు సంబంధించిన వ్యక్తి ఎవరు, క్వారీ నిర్వహణ పొందిన విస్తీర్ణం, బ్లాస్టింగ్ నిర్వహణపై పత్రాలు సమర్పించాలని ఆదేశించినప్పటికీ, నేటికీ క్వారీ నిర్మాణ లైసెన్సు పొందిన వ్యక్తిని తాసిల్దార్ ముందు బినామీ కాంట్రాక్టర్ ప్రవేశ పెట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల క్వారీని సర్వే చేయాలని సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. క్వారీ నిర్వహణ భూమికి మించి గుట్టను ఆక్రమించి అదనపు భూమిని కబ్జా చేసినట్టు సమాచారం. గుట్ట కింద భాగంలో కొందరు ఏజెన్సీ రైతులు వద్ద భూమిని కొనుగోలు చేసి షెడ్డు నిర్మాణం, క్రషర్‌ను ఏర్పాటు చేసి ఆ భూమిని తమ పేరుతో బినామీ కాంట్రాక్టర్ పాసు పుస్తకాలు పొందినట్టు సమాచారం. సంబంధిత బినామీ కాంట్రాక్టర్ చుట్టుపక్క ఉన్న గ్రామాలకు తన వంతుగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోకుండా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. లింగగూడెం గ్రామంలో సైతం గుట్ట బ్లాస్టింగ్‌లో గృహాలు దెబ్బతిన్న పలుమార్లు సంబంధిత గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్న, బినామీ కాంట్రాక్టర్ పలుకుబడితో లెక్కలేనితనంగా వ్యవహరించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పర్యావరణ అనుమతులతో పాటు మరెన్నో అనుమతులు ఏజెన్సీలో క్వారీ నడపాలంటే కావలసి ఉంది. చట్టాన్ని తుంగలో తొక్కి, సంబంధిత శాఖ అధికారులతో కుమ్మక్కై అక్రమ క్వారీ నిర్వహిస్తున్న బినామీ దారునిపై జిల్లా కలెక్టర్ కల్పించుకొని క్వారీ నిర్వహణపై విచారణకు ఆదేశించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పరిశీలిస్తున్న తహసీల్దార్

భారత దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రతరం

50 శాతం ప్రజలకు కనీస అవసరాలు తీరడం లేదు

నవతెలంగాణ-వైరాటౌన్

భారతదేశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా తీవ్ర ఆర్థిక వ్యత్యాసాలు పెరిగి 50 శాతం ప్రజలకు కనీస అవసరాలు తీరడం లేదని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్ అధ్యక్షతన లెనిన్ 99వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, బండారు రమేష్ మాట్లాడుతూ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం ప్రపంచ వ్యాప్తంగా విస్తృతం అవుతుందని, అనేక బహుళజాతి కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను విధులు నుంచి తొలిగించే ప్రయత్నాలు తీవ్రతరం చేశాయని, కారుచౌకగా శ్రమ లభించే దేశాలకు పెట్టుబడులు ఎగుమతి చేసి సంక్షోభం అధిగమించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. మనదేశంలో సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలు వలన ప్రజల సంపద కార్పొరేట్ సంస్థల చేతులలోకి వెళ్ళిందని అన్నారు. ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో ఏభై శాతం ప్రజలకు సంపదలో వాట మూడు శాతం వస్తే, ఒక్క శాతం కార్పొరేట్లు నలభై శాతం సంపద పొందారని, తీవ్ర ఆర్థిక వ్యత్యాసాలు మరింత సంక్షోభంకు దారి తీస్తుందని అన్నారు. సరళీకరణ విధానాల ప్రభావం సమాజంను తీవ్ర మార్పులకు గురిచేస్తుందని, వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తుల చొరబాటు అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు బొంతు సమత, చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం, పారుపల్లి కష్టారావు, కురగుంట్ల శ్రీనివాసరావు, ఎస్.కె జామాల్, మందడపు రామారావు, గొల్లపూడి ప్రకాశరావు, సంక్రాంతి నర్సయ్య, అనుమోలు రామారావు, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరసింహరావు, రాచబంటి బత్తిరన్న, మల్లెంపాటి ప్రసాదరావు, నర్వనేని ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



తల్లాడకు నెల రోజుల్లోనే 57 కోట్ల నిధులు మంజూరు



- ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య
- 51 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-తల్లాడ

కేసీఆర్ ప్రభుత్వం తల్లాడ మండలానికి ఒక్క నెలలోనే 57 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. ఆదివారం స్థానిక రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మేజర్ గ్రామపంచాయతీ తల్లాడ అభివృద్ధి పనులకు 10 కోట్ల రూపాయలు కేటాయించిన కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు ప్రతి లబ్ధిదారు తాను తీసుకున్న పథకం గురించి పక్క వారికి ప్రచారం చేస్తే అదే ప్రభుత్వానికి శ్రీరామరక్ష అవుతుందని లబ్ధిదారులు తాము పొందిన పథకాలను పక్కవారిని వివరించాలన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రజలందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 30 కోట్లు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీకి పది కోట్లు కేటాయించామన్నారు. జిల్లాలో ప్రతి పంచాయతీకి పది లక్షల రూపాయల చొప్పున 27 పంచాయతీలకు మరో నాలుగు కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. ఇలా ఒక నెల రోజులునే తల్లాడ మండలంలో 57 కోట్ల నిధులు కేటాయించిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యురాలు దిరిశాల ప్రమీల, సొసైటీ అధ్యక్షుడు వీరమోహన్ రెడ్డి, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి భద్రరాజు, తాసిల్దార్ ఘంటా శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పలువురిని పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గాజుల తిరుపతిరావు ఇటీవల ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. అతని దశదినకర్మ ఆదివారం నిర్వహించారు. తిరుపతిలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. నూతనకల్ గ్రామానికి చెందిన పమ్మి మురళి రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి శ్రీనివాసరావు, జెడ్పిటిసి సభ్యురాలు దిరిశాల ప్రమీల, పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డి వీర మోహన్ రెడ్డి, సర్పంచ్ బద్దం నిర్మల, తూము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తాతా మధు కుటుంబానికి పరామర్శ

మధిర : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు నాగమణి దంపతుల కుమారుడైన తాతా నిఖిల్ మృతి చెందగా దెందుకూరు టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అమిరినేని వెంకటేశ్వరావు, కోదండరామ దేవస్థానం చైర్మన్ చల్లా వెంకటేశ్వరావు, గుర్రం వీరయ్యచౌదరి, గోపాలకృష్ణ చుంచు అజాద్.రైతు బంధు సభ్యులు చుంచువిజయ్ తదితులు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కారేపల్లి : మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆదివారం పర్యటించి బాధితులను పరామర్శించారు. ఉసిరికాయలపల్లి, కారేపల్లి, పాతకమలాపురం, కొత్తకమలాపురం గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, ఎంపీటీసీ జడల వసంత, రైతు బంధు మాజీ మండల కన్వీనర్ హన్మకొండ రమేష్, జామేమసీద్ అధ్యక్షులు ఎస్కె.గౌసుద్దీన్ ఉన్నారు.

దళిత బంధు నిధుల విడుదలకై 25న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

- కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు

నవతెలంగాణ-ఖమ్మం



దళిత బంధు పథకం అర్హులకు దక్కకుండా కాగితాల్లోనే నిధులు కేటాయించబడ్డాయి, కానీ అవి విడుదల కావడం లేదని ఫలితంగా అర్హులందరూ ఎమ్మెల్యేలు పైరవీకారుల చుట్టూ తిరుగుతున్నారని, ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించి రాజకీయ జోక్యం లేకుండా దళిత బంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని కెవిపిఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన కెవిపిఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ 2022- 23 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధుకు 17,700 కోట్ల రూపాయలు కేటాయించి పది నెలలు గడుస్తున్నా పది పైసలు కూడా విడుదల చేయకుండా దళితులను మోసగించిందని వారు విమర్శించారు. దళిత బంధు పథకం కోసం లబ్దిదారులు ఆన్లైన్ ఆఫ్ లైన్ లు ఏది తెలియక ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసులు పైరవీకారుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తొలుత ప్రకటించినట్టుగా నియోజకవర్గానికి 1500 మందికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 1500 నుండి 500 కు,500 నుండి 200 కు లబ్ధిదారుల సంఖ్యను తగ్గించిందని, దీనివల్ల ఆయా నియోజకవర్గాలలో అర్హులైన లబ్ధిదారులు దళిత బందుకు నోచుకోవటం లేదన్నారు. దళిత బందులో రాజకీయ జోక్యం విడనాడి అధికారుల ద్వారా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఖమ్మం, కామారెడ్డి, నాగర్ కర్నూల్, సూర్యాపేట జిల్లాల్లో తీసుకున్న మండలాలకు సత్వరమే నిధులు విడుదల చేయాలన్నారు. దళిత బంధు పథకం ఆమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి పథకం అమలు చేయాలన్నారు తక్షణమే నిధులు విడుదల చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 25 న జరిగే ధర్నాలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము శ్రీను, బొట్ల సాగర్, పాపిట్ల సత్యనారాయణ, ఎస్.కె. సైదులు, కుక్కల సైదులు, గుర్రం ఉపేందర్, నకరికంటి చిరంజీవి, ఆరేంపుల ఉప్పలయ్య పంది నాగరాజు, చెరుకుపల్లి వీరభద్రం, కిరణ్, పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆలోచింపజేసిన ప్రేమతో నాన్న

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో అమరజీవి అన్న బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ, ప్రజా నాట్యమండలి, ఖమ్మం కళాపరిషత్ , తెలంగాణ భాష సౌజన్యంతో నెల నెలా వెన్నెల ఆధ్వర్యంలో శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి ప్రేమతో నాన్న నాటిక ప్రదర్శించారు. ప్రేమతో నాన్న దర్శకత్వం : గోపరాజు విజయ్, రచన : రావి నాగేశ్వరరావు, ప్రదర్శన స్పాన్సర్స్ ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ సీనియర్ అసిస్టెంట్ కీర్తిశేషులు ఎం.వి శారదా దేవి, ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రవీందర్, విశిష్ట అతిథి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ జూలపల్లి సంపత్ రావు, ఆత్మీయ అతిథులుగా సిఐటియు జిల్లా కోశాధికారి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమల చార్యులు మరింగంటి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెనుగొండ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమర జీవి అన్న బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు ఏఎస్ కుమార్, మోటమర్రి జగన్ మోహన్రావు, ప్రజా నాట్యమండలి సదానంద్, ఖమ్మం కళాపరిషత్ వి.వి అప్పారావు, నాగబత్తిన రవి, ఏసీపీ ఆంజనేయులు, దేవేందర్(ప్రజా నాట్య మండలి) తదితరులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఎర్రుపాలెం



ఎర్రు పాలెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1992-93 బ్యాచ్ లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సమ్మేళనానికి నాటి బ్యాచ్‌మెట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ రానున్నట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. స్కూల్‌లోని విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఆ బ్యాచ్ లో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని నిర్వాహకులు జానకి శివ, శివారెడ్డి, నాగరాజు బాలకృష్ణ తదితరులు తెలిపారు.



తాతా నిఖిల్ కు మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ పల్లా నివాళి

తిరుమలాయపాలెం : బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందగా సోమవారం పిండిప్రోలు గ్రామంలోని వారి నివాసంకు వెళ్లి మంత్రి అజయ్ కుమార్, ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు బందు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎ

కల్లు నర్సిరెడ్డి మృతికి వైటీపీ నివాళి

తిరుమలాయపాలెం : మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన కల్లు నర్సిరెడ్డి గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతి వార్త తెలుసుకున్న వైయస్సార్‌టీపి అధినాయకురాలు వైయస్ షర్మిలమ్మ వ్యక్తిగత సహాయకుడు నంద్యాల నరసింహారెడ్డి నర్సిరెడ్డి భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపం సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అన్న బత్తుల కృష్ణ రావు, జగన్నాథరెడ్డి, మండల అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్ రాజ్ పాల్గొన్నారు.

పోచంపల్లి రామచంద్రకు యూనిట్ ఆఫ్ మాల నివాళి

మండల పరిధిలోని బీరోలు గ్రామంలో, అంబేద్కర్ అభ్యుదయ సంఘం గ్రామ కోశాధికారి, పోచంపల్లి, రామచంద్రు. అకాల మరణం, చెందినారు, విషయం తెలుసుకున్న, యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ, వారు, బీరోలు పోయి పార్ధిహదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు. ఈ నేపథ్యంలో, యూనిటీ ఆఫ్ మాల జిల్లా గౌరవ స్టీరింగ్ కమిటీ సభ్యులు చిలకభత్తిని కనకయ్య పాల్గొన్నారు.

బస్టాండ్ కూల్చిన వ్యక్తులపై ఫిర్యాదు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్మించిన బస్టాండ్ షెల్టర్‌ను కూల్చివేసిన వ్యక్తులపై ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారేపల్లి క్రాస్‌రోడ్‌లో సంగబత్తుల వీరారెడ్డి ఎకరం భూమిని బస్టాండ్ నిర్మాణానికి దానం చేయగా ఆర్టీసీ వారు 1999లో బస్టాండ్‌ను రూ.3 లక్షలతో నిర్మాణం చేశారు. ఆ బస్టాండ్‌లో కొన్ని రోజులు ఆర్టీసీ బస్‌లను నిలిపే వారు. తర్వాత ఆర్టీసీ వారు బస్‌లు నిలపక పోవటంతో అది నిరుపయోగంగా మారింది. ఇటివల ఆ బస్టాండ్ స్థలం మాదే నంటూ కామేపల్లి మండలం ఊట్కూర్‌కు చెందిన వ్యక్తులు వివాదం లేవనెత్తారు. ఈ క్రమంలో ఈనెల 14వ తేదిన బస్టాండ్‌ను కొందరు కూల్చి వేసి పునాదులు సైతం కనిపించకుండా మట్టితోలకాలు చేశారు. ఈ విషయమై ఖమ్మం డిపో మేనేజర్ కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పేకాట స్థావరంపై దాడి.. 8 మందిపై కేసు

నవతెలంగాణ-కారేపల్లి

ఉసిరికాయలపల్లి స్మశాన వాటిక సమీపంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో కారేపల్లి ఎస్సై పీ.రామారావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేయగా పేకాట స్థావరం వద్ద 8 మంది పేకాడుతూ కనిపించారు. వారి వద్ద నుండి రూ.10300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పీ.రామారావు తెలిపారు. పేకాడుతున్న ఉసిరికాయలపల్లికి లాకావత్ రత్న, ఎల్లబోయిన ప్రేమ్, బోడ సుధాకర్, గుగులోత్ కిరణ్, బోడ సాయి, లాకావత్ సుందర్, మూడు వీరన్న, గుగులోత్ దస్రులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది సుధాకర్, వెంకన్న, శంకర్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు. అసాంఘీక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్సై తెలిపారు.

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
6
సోమవారం 23 జనవరి 2023

ఓపెన్ స్కూల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-కారేపల్లి

చదువులు వివిధ కారణాలతో మానివేసిన వారికి ఓపెన్ స్కూల్ చక్కని అవకాశమని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు అన్నారు. ఆదివారం కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ తరగతులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ రెగ్యులర్ విద్యావిధానంలో ఉత్తీరణ ధృవీకరణలకు ఎంత విలువ ఉంటుందో ఓపెన్ స్కూల్ ధృవీకరణలకు అంత విలువ ఉంటుందన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగ ప్రమోషన్లు, విజ్ఞాన సమపార్జనకు ఓపెన్ స్కూల్ వ్యవస్థ ఎంతో అనువైనదన్నారు. ఉన్నత విద్యా అక్షరాస్యతను పెంచటమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్యను ఓపెన్ స్కూల్ ద్వారా ప్రవేశపెట్టిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ.నసీర్, తోటమళ్ల సాయికుమార్, ముండ్ల సురేష్, యాకుబ్, అతీక్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహశీలి వడ్డే శ్రీనివాసరావు

నివాళ్లు అర్పించిన టీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కారేపల్లి

గ్రామాభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేయటం, అందరితో ఆత్మీయంగా ఉండే స్నేహశీలిగా వడ్డే శ్రీనివాసరావు అని టీఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావులు అన్నారు. కారేపల్లి మండలం పాతకమలాపురంలో ఆదివారం టీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు, ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు వడ్డే శ్రీనివాసరావు సంస్మరణ కార్యక్రమం జరిగింది. వడ్డే శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, సర్పంచ్ గుగులోత్ పద్మమంగ్యా, సంత ఆలయ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు బానోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జీని కలిసిన మంజుల

నవతెలంగాణ-కారేపల్లి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులురాలు పగడాల మంజుల ఆదివారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీ మాణిక్యారావు థాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ సునితరావులను హైదరాబాద్ లో కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలపై వారికి విన్నవించినట్లు పగడాల మంజుల తెలిపారు. రానున్న ఎన్నికల నైపధ్యంలో కాంగ్రెస్‌పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటంలో చురుకైన పాత్ర పోషించాలని థాక్రే కోరినట్లు తెలిపారు.

భట్టరాజ సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలిగా శైలజ

నవతెలంగాణ- సత్తుపల్లి



భట్టరాజ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా సత్తుపల్లి పట్టణానికి చెందిన జనకనూరి శైలజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సంఘ సమావేశంలో సంఘ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కూరపాటి రంగరాజు, టీవీ పుల్లంరాజులతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ పరిధి నుంచి శైలజను జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని శైలజ తెలిపారు. జిల్లా కమిటీలో తనకు చోటు కల్పించడంపై జిల్లా కమిటీ బాధ్యులకు ఈ సందర్భంగా శైలజ కృతజ్ఞతలు తెలిపారు. శైలజ సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎన్నిక అవడం పట్ల ఆ సంఘ సత్తుపల్లి బాధ్యులు భాస్కరిణి వీరంరాజు, విలాసకవి వెంకటరాజు, డాక్టర్ కూరపాటి శ్రీనివాసరాజు, ధేనువుకొండ శ్రీనివాసరాజు, వందన, బొల్లేపల్లి మధుసూదనరాజు, శ్రీకాంత్ శైలజకు అభినందనలు తెలిపారు.

లారీ చోరీ...

ఖమ్మం రూరల్ : లారీ చోరీకి గురైన సంఘటనపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుదిమళ్ల గ్రామానికి చెందిన రామరాజు తన లారీని ఈ నెల 16వ తేదీన నాయుడుపేట వద్ద బై పాస్ రోడ్ లోని ఓ పెట్రోల్ బంకు వద్ద ఉంచి ఇంటికి వెళ్లాడు. ఈ నెల 19వ తేదీన వచ్చి చూసేసరికి లారీ కన్పించలేదు. లారీ కోసం వెతకగా ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు లారీని తీసుకెళ్లి ఉంటారని స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

సామినేని బ్రదర్స్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో చిరుమర్రి గ్రామానికి చెందిన వైఎస్సార్ టిపి మండల అధ్యక్షులు సామినేని రవికుమార్ మాతృమూర్తి సామినేని రాధాబాయి ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి మృతి చెందింది. జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,ఆర్జెసి విద్యాసంస్థల చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గుండాల కృష్ణ చిరుమర్రి గ్రామాన్ని ఆదివారం సందర్శించే సామినేని రాంప్రసాద్ ఇంటికి వెళ్లి రాధాబాయి చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించి సామినేని (బ్రదర్స్) కుటుంబసభ్యులను వారు పరామర్శించారు. రాధాబాయికి ఐదుగురు కుమారుల్లో రెండో కుమారుడు సామినేని కృష్ణ మురారి జర్నలిస్టుగా ఖమ్మంలో పనిచేస్తున్నారు. ఐదో కుమారుడు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పిటిసి వసుపులేటి దుర్గవెంకట్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్, బంక మల్లయ్య, ఎర్ర వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం, మేడేపల్లి గ్రామ సర్పంచ్ సామినేని రమేష్, నాయకులు అమరబోయిన వీరబాబు,చిరుమర్రి గ్రామ ఉపసర్పంచ్ వినుకొండ రమేష్,వైయస్సార్ టిపి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నంద్యాల రవీందర్ రెడ్డి,చింతకాని బోనకల్, మధిర, ఎర్రుపాలెం వైయస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులతోపాటు, రాధాబాయి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు జిల్లా క్రీడాకారుడు శ్రవంత్

నవతెలంగాణ-కల్లూరు

ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జూనియర్ ఖోఖో జాతీయ స్థాయి ఖేలో ఇండియా యూత్ జట్టుకి బి.శ్రవంత్ ఎంపికయ్యాడు. ఈ పోటీలు మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్ లో ఈనెల 31 నుండి ఫిబ్రవరి 4 వరకు జరుగు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేటి కృష్ణమూర్తి తెలిపారు.



రైతాంగ వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ

- నిరసనగా దశలవారీ ఉద్యమ కార్యాచరణ
- 26న ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో కలెక్టరేట్ ముట్టడి
- ఏప్రిల్ 5న 10లక్షల మందితో పార్లమెంట్ ముట్టడి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ- సత్తుపల్లి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం సత్తుపల్లిలోని మదర్ థెరెసా టెక్నోస్కూలులో తెలంగాణ రైతుసంఘం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా రానున్న మూడు నెలల కాలంలో దశలవారీ ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. జనవరి 26న రైతాంగానికి మద్దతు ధరను తీసుకొస్తామంటూ ఎంతో గొప్పగా చెప్పిన మోడీ అందింత వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ఇందుకు నిరసనగా జనవరి 26న తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నున్నా తెలిపారు. దీంతో పాటు 10లక్షల మందితో ఏప్రిల్ 5న ఢిల్లీలో ధర్నా కార్యక్రమంతో పాటు పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాకంఠక పాలకులు, రైతాంగ వ్యతిరేక ప్రభుత్వాలపై రానున్నదంతా ఉద్యమాలేనని, ఇందుకు ప్రజలు, కార్మికులు, కర్షకులు, అన్నదాతలు, సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన శ్రామికులంతా రాబోయే రోజుల్లో చేపట్టబోయే ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని నున్నా పిలుపునిచ్చారు. రైతుసంఘ వేంసూరు మండల అధ్యక్షుడు కొత్తా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు రావుల రాజబాబు, వేంసూరు మండల కార్యదర్శి అర్వపల్లి గోపాలరావు, పెనుబల్లి మండల కార్యదర్శి నల్లమల ప్రతాప్, గాయం తిరుపతిరావు, అర్వపల్లి జగన్మోహనరావు, నాయకులు మోరంపూడి పాండురంగారావు, కొలికపోగు సర్వేశ్వరరావు, పాకలపాటి ఝాన్సీ పాల్గొన్నారు.



'చీకటి' కుటుంబ సభ్యులను.. పరామర్శించిన జిల్లా కామ్రేడ్లు

దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన చీకటి రామారావు కుటుంబ సభ్యులను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఆదివారం వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. సీపీఐ(ఎం) సత్తుపల్లి పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు వియ్యంకుడు చీకటి రామారావు మాతృమూర్తి చీకటి రాఘవమ్మ ఇటీవల మృతిచెందిన విషయం విదితమే. సత్తుపల్లి వచ్చిన నున్నా, బొంతు సమావేశానంతరం నాచారం వెళ్లి చీకటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నున్నాతో పాటు సీపీఐ(ఎం) నాయకులు మోరంపూడి పాండురంగారావు, రావుల రాజబాబు, ఐద్వా జిల్లా నాయకురాలు పాకలపాటి ఝాన్సీ, కుటుంబ సభ్యులు రామారావు, బేబీ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

మతసామరస్యంతో కలిసిమెలిసి ఉండాలి

పాఠశాల నిర్మాణం దాతను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్లూరు

ఏ మతమైనా విద్యాబోధన విలువలతో కూడి సక్రమ మార్గంలో యువతను నడిపించే విధంగా ఉండాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం ఉర్దూ మదర్స పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో విలువల సన్నగిల్లుతున్నాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉర్దూ మదర్స పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించి యువతను సక్రమ మార్గంలో నడిపించాలన్నారు. పాఠశాల నిర్మాణదాత



మహమ్మద్ అన్సర్ అలీ తాను ఇక్కడ అల్లుడుగా వచ్చి కల్లూరుపై ఉన్న మమకారంతోనే లక్షలు వెచ్చించి పాఠశాల నిర్మించటం అభినందనీయం అన్నారు. డబ్బులు ఉన్న ముందుకొచ్చి దానం చేసే గుణం అందరికీ ఉండదని అన్సర్ అలీ తాను సంపాదించిన దాంట్లోనే లక్షలు వెచ్చించి పాఠశాల నిర్మించి ఈ పాఠశాలను ప్రారంభించారన్నారు. ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. సత్తుపల్లిలో రెండు కోట్ల రూపాయలతో షాది ఖానా నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. కల్లూరులో 75 లక్షలతో షాదీ ఖానా నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మాణదాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కినేని నీరజ రఘు, ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా. అజయ్ కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇస్మాయిల్, రైతు సమితి మండల జిల్లా ప్రతినిధులు లక్కినేని రఘు, పసుమర్తి. చంద్రరావు, ఎంపీటీసీ కమీలి, ముజాహిద్ అన్సర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం

హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని సంజీవరెడ్డి భవనం జిల్లా సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడప కు హాత్ సే హాత్ జోడోయాత్ర ఉద్దేశాలను,వివరించాలని,సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. జిల్లా లో సోషల్ మీడియా మరింత బలోపేతం చేయాలని, పార్టీ కార్యక్రమాలు పార్టీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, పార్టీకి, పార్టీలో నాయకులకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా తీవ్ర చర్యలు తీసుకుంటామని వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మల్లెల అజయ్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ పమ్మి అశోక్, కో- కోఆర్డినేటర్ బండి మాధవరావు, ఖమ్మం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏలూరి రవి,కో కోఆర్డినేటర్ సాయి,మధిర కో కోఆర్డినేటర్ జహంగీర్, పాలేరు కో కోఆర్డినేటర్ సుదర్శన్, వైరా కో కోఆర్డినేటర్ నర్సింహారావు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోదారులపై మోపుతున్న ఏసిడిలను రద్దు చేయాలి

నవతెలంగాణ-బోనకల్

ప్రజలపై మోపుతున్న అడిషినల్ కనజంషన్ డిపాజిట్ ఛార్జీలు (ఏసిడి)లను రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. లోడ్ డెవలప్మెంట్ పేరిట గత ఏడాది డబుల్, త్రిబుల్ బిల్లులు వసూలు చేశారన్నారు. ప్రతి నెల రూ.500 వచ్చే బిల్లు ఏసిడిల పేరిట రూ.1500, రూ.2 వేలు బిల్లులు వచ్చాయన్నారు. సామాన్యులు వీటిని చెల్లించడం కోసం అప్పులు చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా బిల్లులు వేయడం, అంతా లెక్క ప్రకారమే జరిగిందని బిల్లు కట్టకపోతే కరెంటు కట్ చేస్తామంటూ హెచ్చరికలు చేసే విద్యుత్ శాఖ ఇప్పుడు ఎసిడి పేరిట ముక్కు పిండి వసూలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ ఏసిడి ఛార్జీలపై దృష్టిసారించి వినియోగదారునిపై భారాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ఏఐటియూసి మండల నాయకులు సాధనపల్లి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ ఆశయ సాధనకు ఉద్యమించాలి

నవతెలంగాణ-నేలకొండపల్లి

ఎమ్మార్పీఎస్ నాయకులు అమరజీవి పగిడికత్తుల రామకృష్ణ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, మహాజన సోషలిస్టు పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పట్టణంలో రామకృష్ణ ప్రథమ వర్ధంతి సభ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మతోన్మాద శక్తుల పట్ల ప్రజలు ప్రమాదంగా ఉండాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

నవతెలంగాణ-మధిర

దేశంలో రాష్ట్రంలో మతోన్మాద శక్తులు పెరుగుతున్నాయని దీని ద్వారా ప్రజలకు నష్టమని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు మధిర పట్టణ మండల కమిటీల పార్టీ సభ్యులతో జనరల్ బాడీ సమావేశం మధిర పట్టణ కార్యదర్శి మండల ఫణీంద్ర కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతుందని, రైతులకు, కార్మికులకు, వ్యతిరేకంగా చట్టాలను తీసుకొచ్చి అమలు పరచాలని చూస్తుందన్నారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్ సంస్థలకు విచ్చలవిడిగా అమ్మి వేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలను పెంచి పోషిస్తూ, వ్యవసాయ రంగాన్ని కూడా దివాలా తీయాలని ప్రయత్నాన్ని రైతు సంఘం నాయకులు, రైతులు, సంవత్సరం పాటు పోరాడి రైతులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలను వెనక్కి నెట్టు కలిగారు. మతోన్మాద పార్టీకి వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్తులో ఇట్లాంటి వారిపై ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని, వాటి అమలు సాధనకు ప్రజా సమీకరణ ద్వారా ఉద్యమాల నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూముల సమస్య, దళితులకు 3 ఎకరాల భూమి, ఇలా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్వహించటం కోసం ప్రజల తరపున సిపిఎం పార్టీ, సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలు ఎప్పుడు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటాయన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కమిటీ సభ్యులు పడకంటి మురళి, తెలపోలు రాధాకృష్ణ, ఫాతిమా బేగం, దోర్నాల విజయ్, అనుముల భాస్కరరావు, పాటిబండ్ల వెంకట్రావు, పల్లి కంటి విల్సన్, జద్ధర్ల జగన్మోహన్రావు, మండల కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్, ఓట్ల శంకర్రావు, పట్టణ మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మధిరలో హెూమియోపతి మందులు పంపిణీ

నవతెలంగాణ-మధిర

పట్టణంలోని కుందా వారి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం మధిర పట్టణ ప్రజలకు ఉచితంగా హెూమియోపతి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెూమియోపతి వైద్యులు ప్రభాకర్ రావు, సంక్రాంతి శ్రీనివాసరావు, చాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-చింతకాని



పనులు లేక సుదూర ప్రాంతాలకు వెళుతున్న వ్యవసాయ కార్మికులకు వెంటనే ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి విస్తృత సమావేశంలో పొన్నం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు దీనివల్ల అనేకమంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా కొలత ప్రకారం కూలీ కాకుండా రోజువారి కూలీ 800 చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల కోసం భవిష్యత్తులో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, నాయకులు ఆలస్యం రవి, లింగం కోటేశ్వరరావు, తూములూరి సత్యం, కిలారి కిరణ్ గోగుల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల కుటుంబాలను వేరు చేసే జీవో 317 సవరించాలి

ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు

నవతెలంగాణ-ఖమ్మం

ఉద్యోగుల కుటుంబాలను వేరు చేసే జీవో 317 సవరించాలని, తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు డిమాండ్ చేశారు. ఖమ్మం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్లో 317 బాధిత ఉద్యోగుల ధర్నాలు పురస్కరించుకొని ఎస్టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, ఖమ్మం జిల్లా ఎస్టిఎఫ్ నాయకులను శనివారం సాయంత్రం నుండి ఖమ్మం నగరంలోని ఖానాపురం పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, శాంతియుతంగా మౌన దీక్ష చేస్తున్న ఉపాధ్యాయులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు గండు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మన్సూర్, జిల్లా నాయకులు బిల్లా సురేష్ బాబు, పోతకాని వెంకన్న పాల్గొన్నారు.

హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో 'చెస్' పోటీలు

నవతెలంగాణ ఖమ్మం



నగరంలోని హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో 'చెస్' పోటీలను ఆదివారం హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను వెలికితీసి సుశిక్షితులుగా తయారు చేయడమే లక్ష్యంగా చేసుకొని ప్రైమరీ 4 , 5వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు అలాగే 29వ తేదీన 6 నుండి 9వ తరగతి హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు ఈ చెస్ పోటీలను ఐదు రౌండ్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రతీరోజు పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులచే సి.సి.ఏ (కరాటే, చెస్, యోగా, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్) శిక్షణా తరగతులను తమ విద్యాసంస్థలలో నిర్వహిస్తున్నామని, వారి వారి అభిరుచికి అనుగుణంగా వారు ఎంచుకున్న రంగాల పట్ల శిక్షణను ఇస్తూ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా ఆదివారం 29 తేదిలలో తమ విద్యాసంస్థలైన హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, హార్వెస్ట్ టెండర్ రూట్స్, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ హైస్కూల్ విద్యార్థులకు ఐదు రౌండ్లుగా టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నామని దీనిలో విజేతలయిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు.

గుమ్మా మాణిక్యంకు బాణోత్ మదన్ లాల్ నివాళి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో గుమ్మా వెంకటేశ్వరరావు భార్య గుమ్మా మాణిక్యం మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అక్కడికి వెళ్ళి గుమ్మ మాణిక్యం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పిచారు. ఈ కార్యక్రమంలో గుమ్మా రోశయ్య కందుల ఓంకార్, మాదినేని దుర్గా ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకట రెడ్డి, నల్లమోతు లక్ష్మి నారాయణ, గుమ్మ చిన్న క్రిష్ణా, హరి, రాజీవ్, నరేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

దేశ భక్తి కలిగిన సంఘం డివైఎఫ్ఐ

డివైఎఫ్ఐ సభ్యులుగా చేరండి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం త్యాగాలు చేసిన సంఘం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) అని, ఇలాంటి దేశభక్తి కలిగిన సంఘంలో సభ్యులుగా చేరి దేశభక్తిని చాటుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక త్రీ టౌన్ ప్రజా సంఘాల ఆఫీసులో డివైఎఫ్ఐ త్రీ టౌన్ అధ్యక్షులు సారంగి పాపారావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో షేక్ బషీరుద్దీన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా బషీరుద్దీన్ మాట్లాడుతూ.. కర్తార్ సింగ్ శర్మ, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, శివ వర్మ, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ లాంటి అనేక స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఏర్పడిన సంఘం డివైఎఫ్ఐ అని, ఆ మహనీయుల స్ఫూర్తితో దేశంలో అనేక విచ్ఛిన్నకర ఉద్యమాలు వచ్చినప్పుడు, అస్సాం, పంజాబ్ లలో తీవ్రవాదం ముందుకు వచ్చినప్పుడు ఈ దేశం కోసం దేహాలను అడ్డంగా పెట్టి ప్రాణత్యాగం చేసిన సంఘం డివైఎఫ్ఐ అని గుర్తు చేశారు. పోరాటాలే కాకుండా యువతీ యువకుల్లో టాలెంట్ బయట తీసుకుని అనేక కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమాంతరంగా అనేక పండుగలకు, జాతీయ నాయకుల వర్ధంతి, జయంతిలకు ఆటలు పోటీలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు. అనేక సేవా కార్యక్రమాలు, స్వచ్ఛంద కార్యక్రమాలు డివైఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ నెల 23 నుంచి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, దేశభక్తియుతమైన సంఘంలో డివైఎఫ్ఐ సభ్యులుగా చేరి మరింత బలోపేతం చేసి వారి యొక్క దేశభక్తిని చాటుకోవాలని ఆయన యువతీ యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు శీలం వీరబాబు, త్రీ టౌన్ నాయకులు ఎర్ర నగేష్, ఎర్ర సాయి, జంగం నగేష్, అనిల్, పాషా, వెంకట్, రాంబాబు, ఎర్ర శివ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తారంలో సర్పంచ్ ఆగడాలు

గ్రామ సభలకు హాజరు గాని సర్పంచ్..

- ప్రజలను అవహేళన చేస్తున్న వైనం
- పంచాయతీ ఆదాయానికి గండి
- పంచాయతీ బావి నీరు ప్రయివేట్ వాళ్ళు వాడకం..

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో ముత్తారం గ్రామపంచాయతీలో అనేక అవకతవకలు, అక్రమాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గ్రామ సభలకు హాజరుకాకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ సీతయ్యలా సమాధానం చెబుతున్నారని గ్రామ యువత చెబుతున్నారు. నాలుగేళ్ల పాలనలో ఏ ఒక్క అభివృద్ధి చేయకుండా అందుబాటులో లేకుండా ఫోన్ చేసిన ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు ఇలా..

ముత్తారం గ్రామపంచాయతీ శివారి కోదండరామాపురంలో ప్రజల తాగునీటి నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రభుత్వం బావి నీళ్లను సర్పంచ్‌కు అనుకూలంగా ఉన్న ప్రయివేట్ వ్యక్తులు వ్యవసాయ పంటలకు పైపుల ద్వారా నీళ్లను వాడుకుంటున్నారని ప్రజలు ఆరోపించారు. ఈ విషయంపై ముత్తారం గ్రామ యువకులు సర్పంచును నిలదీయగా అడ్డగోలుగా సమాధానం చెబుతున్నాడని వారు చెప్పారు. "ఏం చేసుకుంటారో చేసుకోండి నాఇష్టం వచ్చినట్లు చేస్తానని" చెప్పటంతో ఆ యువకులు నివ్వరుపోయారని తెలిసింది. పంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ పంచాయతీ బావి నీళ్లను వ్యవసాయ పంటలకు వాడుకుంటూ పంచాయతీ కరెంటు బిల్లు భారీగా రావటంతో పాలకవర్గం విస్మయం వ్యక్తం చేశారు. ప్రయివేటు వ్యక్తులు పంచాయతీ పాలనపై పెత్తనం చేయటం ఏమిటని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా పంచాయతీ ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ముత్తారం గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ సర్పంచ్ తీరుపై గ్రామప్రజలు ఇక్కట్లకు గురవుతున్నామని చెప్పారు.



గ్రామ సభలకు సర్పంచ్ హాజరు కాకపోవటం నిజమే : పంచాయతీ కార్యదర్శి గుడిది రాంబాబు

ముత్తారం గ్రామపంచాయతీ సర్పంచ్ తాళ్ల నాగయ్య గ్రామసభలకు హాజరు కావటం లేదు. ఫోను చేసిన ఎత్తటం లేదు. ప్రభుత్వ బావినీళ్లు కూడా ప్రైవేట్ వ్యక్తులు వాడుకోవటం వాస్తవమే. బావి నీళ్లు స్టాక్ ఉండటంతో బయటికి వెళ్లతీసినాము. బ్లీచింగ్ పౌడర్ చల్లి కొన్ని రోజుల తర్వాత, గ్రామ ప్రజలకు మంచినీళ్లు ఇవ్వాలనుకున్నాం. కార్యదర్శిగా గ్రామ ప్రజలకు సర్పంచ్ వలన సమాధానం చెప్పటంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాను. సర్పంచ్ ప్రవర్తనపై గ్రామంలో ప్రజలు అవస్థలు గురవుతున్నారు.

అండర్ మేనేజర్ గ్రేడ్-ఈ2 పోస్టుల భర్తీకి రాతపరీక్ష

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి కాలరీస్ సంస్థలో ఖాళీగా ఉన్న అండర్ మేనేజర్ గ్రేడ్-ఈ2 పోస్టులను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు. స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో రాత పరీక్షకు అభ్యర్థులు హాజరయ్యారు. 27 పోస్టులకు గాను అర్హులైన 236 అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 226 మంది అభ్యర్థులు హాజరైయ్యారు. ఈ పరీక్షను జీఎం పర్సనల్ రిక్రూట్మెంట్ కె.బసవయ్య, జీఎం విజిలెన్స్ పిచ్చయ్య శాస్త్రి, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి.హనుమంత రావు పర్యవేక్షించారు. పరీక్ష ఫలితాల వెల్లడి తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి తాత్కాలికంగా నిలిపివేయబడినవి. ఈ పరీక్ష ఫలితాల విడుదల తదుపరి తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి ఉంటుందని జీఎం పర్సనల్ రిక్రూట్మెంట్ కె.బసవయ్య తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజీఎం పర్సనల్ ధన్ పాల్ శ్రీనివాస్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఎస్-ఎస్టీపీవిఎస్ శాస్త్రి, పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, డిప్యూటీ మేనేజర్ ఐటి చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, సీనియర్ పిఓలు సంతోష్ కుమార్, పాషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవడంపై సదస్సు

నవతెలంగాణ-పాల్వంచ



ప్రిన్సిపల్ డాక్టర్ ఎర్రం చిన్నప్పయ్య అధ్యక్షతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో రామేశ్వర్ గౌడ్ సెలబ్రిటీ ఇంగ్లీష్ ట్రైనర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు సులభంగా ఇంగ్లీష్ ఎలా నేర్చుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మనం ప్రతినిత్యం వాడుకలో ఉన్న పదాలతో సులభంగా 45 రోజుల్లోనే నేర్చుకునే విధంగా పుస్తకాన్ని తయారు చేశారని, దీని ద్వారా ఇంగ్లీషు మాట్లాడడాన్ని ప్రాక్టికల్ రూపంలో సదస్సులు వివరించారు. ఈ కార్యక్రమంలో 375 మంది ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటీపీఎస్ 5, 6 స్టేజి చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం ప్రభాకర్ రావు హాజరై ఉపాధ్యాయులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఇంగ్లీషు సులభంగా మాట్లాడే విధంగా నేర్పించే విధానాన్ని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ పి.వరప్రసాద్, వెల్ఫేర్ అధ్యక్షులు రాధాకృష్ణ, కళాశాల అధ్యాపకులు బి.విజయ్ కుమార్, సూరంపల్లి రాంబాబు, కేటీపీఎస్ ఏఈలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సహాయక సంఘం కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షునిగా రామరాజు

నవతెలంగాణ-జూలూరుపాడు

మండల కేంద్రంలో గ్రామీణ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకొన్నారు. ఈ సమావేశంలో మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏర్పాటు చేసుకొన్నారు. ఈ కమిటీ మండల అధ్యక్షుడుగా పడమట నర్సాపురం గ్రామానికి చెందిన వైద్యులు రామరాజు, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మృత్యుంజయరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి, అండ్ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్‌లో చేరికలు జరిగాయి. మండల పరిధిలోని 24 మంది గ్రామీణ వైద్యులు ఈ అసోసియేషన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు ఉసికెల నరసింహారావు, శ్రీహరి, వేణు, బాబు, తన్వీర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్యయత్నం... పరిస్థితి విషమం

నవతెలంగాణ-జూలూరుపాడు

మండలం కాకర్ల గ్రామానికి చెందిన మందనపు సురేష్ అనే వ్యక్తి అప్పులబాధ తాళలేక పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. అతనిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 80 శాతం కాలిన గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. 2 లక్షలు అప్పులు కావడంతో అప్పులు ఇచ్చినవారు తీర్చాలని, ఇంటికి వస్తామని ఒత్తిడి చేయడంతో పరువు పోతుందని భయంతో ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు బాధితుడు సురేష్ తెలిపాడు. ఉదయాన్నే పొలానికి వెళ్తానని చెప్పి వెళ్లిన సురేష్ కాకర్ల నుంచి గానుగపాడు వెళ్లే రహదారి పక్కన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న సురేష్‌ను అటుగా వెళుతున్న కొందరు వాహనదారులు చూసి గ్రామస్తులకు సమాచారం అందించడంతో గ్రామస్తుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. సురేష్ ఆత్మహత్య యత్నం చేయడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

డెవలప్మెంట్ ఛార్జీలు రూ.కోట్లు వసూలు చేయడం దారుణం

- రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నబి

నవతెలంగాణ-ఇల్లందు



ప్రతి నెలా ఇంధన సర్దుబాటు చార్జీలను పెంచుకోవచ్చుని, ఈ పెంపుదలకు రెగ్యులరేటరీ కమిషన్ అనుమతులు అవసరం లేదని తెలుపుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిస్కాంలు)లకు విద్యుత్ నియంత్రణ మండలి స్వేచ్ఛ కల్పించడం పట్ల సీపీఐ(ఎం) ఇల్లందు మండల కమిటీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు నబి తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపే ఈ ఆదేశాలను తీవ్రంగా ఖండిస్తూ, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదాలపై పోలీసులు దృష్టి సారించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బూర్గంపాడు



బూర్గంపాడు మండలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై పోలీసులు దృష్టి సారించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలో జాతీయ రహదారులపై ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వారిపై ఉందని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు జాతీయ రోడ్లపై ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. మోరంపల్లి బంజర, లక్ష్మీ పురం, సారపాక, బూర్గంపాడు ఈ నాలుగు కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కర్ర లారీలు ట్రాక్టర్లు ఇసుక లారీలు భారీ ఎత్తున ఈ ప్రాంతంలో తిరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగుతున్నాయని, యాక్సి డెంట్ చేసిన వారు దొరకకుండా వెళ్ళిపోతున్న సంఘటన అనేక ఉన్నాయని ఆయన అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బూర్గంపాడు పోలీస్ అధికా రులు చర్యలు తీసు కోవాలని ఆయన అన్నారు. ఐటీసి పిఎస్పీడీ మేనేజ్మెంట్తో మాట్లాడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
OS NO 556 OF 2022

Between:-
1) S.Leelavathi & others ......Plaintiffs
and
C & MD< SCCL & others ......Defendants

To
Defendant No. 3
To whom so ever it may concern

Take notice that the above-named suit is filed by the Plaintiffs declaring them as Legal Heirs of late I S Anil Kumar, s/o. late Subramanyam who died on **05.10.2021** leaving the Plaintiffs as his legal heirs. The said suit was posted for appearance on **23.02.2023 by 10.30 a.m.** if anybody having objection attend before the above court either through pleader or in person and file objections otherwise the matter will be adjudi cated on the material available on the record.

// BY ORDER OF THE COURT //
Kothagudem
Date: 23.01.2023

M.S.R. RAVI CHANDRA
SK KHADAR
Advocates-Kothagudem
Mobile: 9866344930



హాస్టల్లో సమస్యలు పరిష్కరించండి

- హెచ్ఎం, వార్డెన్ పై సస్పెండ్ ఎత్తివేయాలి
- పినపాక నుండి భద్రాచలం ఐటీడీఏ వరకూ పాదయాత్ర చేస్తున్న విద్యార్థినులు

నవతెలంగాణ-పినపాక

ఆశ్రమ పాఠశాలల్లో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పినపాక మండలం ఐలాపురం ఆశ్రమ పాఠశాల భద్రాచలం ఐటీడీఏ వరకూ ఆదివారం పాదయాత్ర ప్రారంభించారు. సుమారు 100 మంది విద్యార్థులు పైగా ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ హాస్టల్లో ఎంతో కాలంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దానితోపాటు తప్పుడు రిపోర్టులతో సస్పెండ్ చేసిన హెచ్ఎం, వార్డెన్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిగా విచారణ జరపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాదయాత్రగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం చేరుకొని కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తామని తెలిపారు. చేతిలో ప్లేట్లు పట్టుకొని విద్యార్థులు నిరసనగా పాదయాత్ర చేస్తున్నారు. సస్పెండ్ అయిన ఉపాధ్యాయులకు విద్యార్థులందరం అండగా ఉంటామని తెలియజేశారు. ఈ పాదయాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరిప్రియ VS జడ్పీ చైర్మెన్ కోరం

నేడు పోటా పోటీగా ఆత్మీయ సమ్మేళనాలు

- హాజరుకానున్న పొంగులేటి
- విజయవంతం చేయాలని విజ్ఞప్తులు

నవతెలంగాణ-ఇల్లందు





గత నాలుగేళ్లుగా అనేక అవమానాలకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇటీవల జరిగిన సభల్లో మాజీ ఎంపీ బీఆర్ఎస్‌లో ముఖ్య నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దీంతో ఆయనను ఆయన వర్గాన్ని టీఆర్ఎస్ పార్టీ అధిష్టానం దూరం పెట్టింది. జిల్లా, రాష్ట్రంలో జరిగే కార్యక్రమాలకు పిలవడం లేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో సొంత వర్గాన్ని పటిష్ట పరిచే పనిలో పొంగులేటి ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో కనీసం ఆరు స్థానాలు కచ్చితంగా గెలవాలనే లక్ష్యంతో పొంగులేటి ఉన్నట్టు తెలిసింది. ఇల్లందు అసెంబ్లీ స్థానంలో పోటీ చేసి మరోసారి గెలవాలని జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఉవ్విల్లూరుతున్నారు. గత మూడేళ్లుగా పొంగులేటి వెంటే ఉంటూ చురుగ్గా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల ఖమ్మంలో ఇటీవల జరిగిన టీఆర్ఎస్ ఆవిర్భావ సభకు సైతం దూరంగా ఉన్నారు. గత వారం రోజులుగా తన వర్గాన్ని పటిష్టపరుచుకునే పనిలో ఉన్నారు.

జడ్పీ చైర్మన్ కోరం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరం వర్గీయులు ఆయా గ్రామాల్లో గత వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ వచ్చారు. కనీసం 5000 మందితో నైనా ఆత్మీయ సమ్మేళనం జరపాలని లక్ష్యంతో ఉన్నారు. మండలంలోని లలితాపురం మామిడి తోట వద్ద నేడు ఆత్మీయ సమ్మేళన సదస్సుకు భారీ ఏర్పాట్లు చేశారు. 10 గంటలకు సదస్సు ప్రారంభం కానున్నది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు అవుతున్నారు. అభిమానులు ఆత్మీయులు, శ్రేయోభిలాషులు సకాలంలో హాజరుకావాలని క్యాంపు కార్యాలయం తరపున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేశారు.

గత నాలుగేళ్లుగా ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్మన్ కోరం మధ్య పెరిగిన దూరం

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే హరిప్రియ కాంగ్రెస్ టికెట్ పై, టీఆర్ఎస్ పార్టీ తరపున కనకయ్య పోటీ చేయగా స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే హరిప్రియ గెలుపొందారు. అనంతరం సీఎం కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కోరం టేకులపల్లి జడ్పీటీసీగా పోటీ చేసి గెలవడంతో కెసిఆర్ ఆశీస్సులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ తొలి జడ్పీ చైర్మన్ అయ్యారు. ఒక ఏడాది పాటు ఇరువురు కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత మూడేళ్లనుండి నియోజకవర్గంలోని ఇల్లందు, టేకులపల్లి, గార్ల బయ్యారం, కామేపల్లి మండలాల్లోని గ్రామాలు తండాలు, పంచాయతీల్లో శుభ, అశుభ కార్యాకార్యక్రమాలు, పరామర్శలు పోటా పోటీగా నిర్వహించారు. మండల పరిషత్ సమావేశాల్లో సైతం ఒకరి తర్వాత ఒకరు పోటా పోటీగా పాల్గొంటూ వచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున తనకే టికెట్ కావాలని మరోసారి పోటీ చేయాలని కోరం బలమైన కోరిక ఉంది. ఇందుకోసం తన వర్గాన్ని పటిష్టపరుచుకుంటూ వచ్చారు. ఎమ్మెల్యే హరిప్రియ కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు.

మున్సిపల్ పాలకవర్గం మూడేళ్ల పాలన పేరుతో ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో నేడు ఆత్మీయ సమ్మేళనం

రూ.కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతూ మూడు వసంతాలు పూర్తి చేసుకోనున్న సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు పాలకమండలి ఆధ్వర్యంలో నేడు ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ మార్కెట్ కార్యాలయం ఆవరణలో జగనన్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే హరిప్రియ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరి సింగ్ నాయక్ హాజరవుతున్నారని పట్టణ ప్రజలు అందరూ ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి వచ్చి పాలకమండలిని ఆశీర్వదించాలటూ అధికార ప్రతినిధి పివి కృష్ణారావు ప్రకటనలో కోరారు.

ఈ నేపథ్యంలో ఆత్మీయ సమ్మేళనాల పేరుతో బల ప్రదర్శనలకు సిద్ధమవుతున్నారు. మరో ఆరు నెలల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరిలోనే బడ్జెట్ సమావేశాల అనంతరం సీఎం కేసీఆర్ అసెంబ్లీ రద్దు చేస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గంలో అధికార అసమతి వర్గాల ఆత్మీయ సమ్మేళనాలకు నేడు శ్రీకారం చుట్టారు.

మహిళా సమస్యలపై పోరాడటమే బండారు శ్రీదేవికిచ్చే ఘన నివాళి

- ఐద్వా పట్టణ కమిటీ

నవతెలంగాణ-భద్రాచలం



మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగించడమే అమరజీవి కామ్రేడ్ బండారు శ్రీదేవికి అందించే ఘన నివాళి అని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు నాదెళ్ల లీలావతి, పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మిలు అన్నారు. సీనియర్ సభ్యురాలు కామ్రేడ్ బండారు శ్రీదేవి 5వ వర్ధంతి సభ ఉస్తెల జ్యోతి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముందుగా శ్రీదేవి చిత్రపటానికి నాదెళ్ల లీలావతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారు శ్రీదేవి అఖిలభారత మహిళా సంఘం (ఐద్వా) కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేదని అన్నారు. సంఘం, కార్యకర్తలను, నాయకులను ఆప్యాయంగా పలకరించేదని సంఘం అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకులు సున్నం గంగా, సక్కుబాయి, సుశీల, కుటుంబ సభ్యులు రాజేశ్వరి, బుజ్జమ్మ, అమ్మజి, సరస్వతి, కుమారిలు పాల్గొన్నారు.

కామ్రేడ్ బండారు శ్రీదేవికి సీపీఐ(ఎం) ఘన నివాళి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ బండారు బాల గంగాధర్ తిలక్ సతీమణి కామ్రేడ్ బండారు శ్రీదేవి 5వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి శ్రీదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడుతూ కామ్రేడ్ బండారు శ్రీదేవి పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేశారని అన్నారు. శ్రీదేవి పార్టీ భద్రాచలం ఉమ్మడి డివిజన్‌లో భద్రాచలం మండల కార్యదర్శిగా, పూర్తికాలం కార్యకర్తగా పనిచేసిన బి.బి.జి.తిలక్ సతీమణి ఆమె తిలక్‌కు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించేవారని అన్నారు. ఆమె మృతి చెందడం పార్టీకి, ఆమె కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం.నాగరాజు, చేగుండి శ్రీనివాస్, సిహెచ్ మాధవరావు, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, కుటుంబ సభ్యులు బండారు ప్రతాప్ కుమార్, స్టాలిన్, మావోకుమార్, సత్యనారాయణ, సూర్యప్రసద్, సుందరయ్య, బండారు అరుణ్ చంద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరి రామారావుకు మాతృ వియోగం

- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ-అశ్వారావుపేట

సీనియర్ విలేకరి పాశం రామారావు మాతృమూర్తి తిరుపతమ్మ వయో భారం, అనారోగ్యంతో అశ్వారావుపేట వారి స్వగృహంలో శనివారం మృతి చెందారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అశ్వారావుపేట చేరుకుని తిరుపతమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. అనంతరం రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తిరుపతమ్మకు ప్రయోజకులైన ముగ్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కె.పుల్లయ్య, అర్జున్, చిరంజీవి, సీనియర్ నాయకులు ఆలపాటి రాంమోహన్ రావు(రాము), బీఆర్ఎస్ అధ్యక్షుడు బండి పుల్లారావు, మోహన్ రెడ్డి, నాయకులు సంపూర్ణ, యు.ఎస్.ప్రకాష్, తాడేపల్లి రవి, నార్లపాటి రాములు పాల్గొన్నారు.



యువత మత్తుకు బానిస కాకూడదు

- యువతకు వాలీబాల్ కిట్ వితరణ
- ఆళ్ళపల్లి ఎస్సైలు రతీష్, అరుణ్

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

మండలంలోని యువకులు మత్తు పదార్థాలు, పానీయాలకు బానిస కాకూడదని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సైలు రతీష్, అరుణ్ సూచించారు. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని రామాంజిగూడెం గ్రామానికి చెందిన యువతకు వాలీబాల్ కిట్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించామని తెలిపారు. అలాగే యువతలో ఎవరికైనా చెడు వ్యసనాలు ఉంటే, వాటిని వీడి, సన్మార్గంలో నడవాలన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. స్థానిక, పట్టణాల్లో పాఠశాల, కళాశాలలో తోటి మిత్రులను ర్యాగింగ్ పేరుతో ఇబ్బంది పెట్టొద్దని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాణం చాలా విలువైనదని, యువత క్షణికావేశంలో తొందరపడి బలవన్మరణానికి పాల్పడవద్దని, సమస్య ఎలాంటిదైనా పోరాడి గెలవాలని, అవసరమైతే కుటుంబ సభ్యుల, పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా పోలీసుల దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, ఉపేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బాల రచయితలుగా ఎదిగి పేరు ప్రఖ్యాతలు సాధించాలి

- జాతీయస్థాయి బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు
- ముగిసిన రెండు రోజుల కథా.. కవిత కార్యశాల
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు ప్రధానం

నవతెలంగాణ-కొత్తగూడెం



చిన్న వయసులోనే బాలసాహిత్యంలో రాణిస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి సాహిత్యాన్ని అందించి సమాజ అభివృద్ధికి దోహదపడాలని జాతీయ స్థాయి బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు అన్నారు. గత రోజుల పాటు కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కథ...కవిత కార్యశాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రెండు రోజులపాటు కథా...కవితల రచనలలో విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. రాష్ట్రంలోనే పేరుగాంచిన ప్రఖ్యాత నవల, సాహితీ కథ, రచయితలు ఈ కార్యసాలలో పాల్గొని ఆసక్తి ఉన్న రంగాలలో విద్యార్థులకు మెలుకువలు నేర్పించారు. అనంతరం వారు రచించిన కథా, కవితలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి వేదికపై చదివి వినిపించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి పిల్లవాడిలో దాగిఉన్న నైపుణ్యతను వెతికి సానబట్టి మెరుగుపరిస్తే దేశానికి ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులకు ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతోనే జీవితంలో రాణించారని తెలిపారు. ఈ రెండు రోజుల కార్యశాల వీరి జీవితాలలో అనేక మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రెండు రోజులపాటు జరిగిన కార్యాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 40 పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కవితలు, కథలు రాశారు. అనేక మెళకువలు నేర్చుకున్నారు. ముగింపు కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ.నాగరాజు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కథా రచనలో...ప్రతిభ చూపిన విద్యార్థులు

పాల్వంచ కేటీపీఎస్ డిఏవి మోడల్ స్కూల్ 8వ తరగతి చదువుతున్న బి.మణీంద్ర ప్రథమ బహుమతి సాధించారు. తల్లాడ బాల భారతి విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న టి.అజయ్ ద్వితీయ బహుమతి అందుకున్నారు. పాల్వంచ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.సింధు తృతీయ బహుమతి అందుకున్నారు.

కవితా రచనలో...ప్రతిభ చూపిన విద్యార్థులు

కొత్తగూడెం కేఎస్ఆర్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న హెచ్.అఖిల్, ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. పాల్వంచ డిఏవి మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఆర్.జనిత్ రాజ్, ద్వితీయ బహుమతి అందుకున్నారు. కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో చదువుతున్న కె.మేరీ తేజస్విని తృతీయ బహుమతి కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత రచయితలు శీరంశెట్టి కాంతారావు, చందు, ప్రముఖ విమర్శకులు, కవి మండల సుబ్బారావు, అనీల్ డ్యాని, మధుసూధన్‌రావు, తులసీ, కటుక్వోజల రమేష్, సాగర్, రవికుమార్, ముల్లపూడి సుబ్బారావు, మహర్షి పుప్పాల కృష్ణమూర్తి, నాగరాజ శేఖర్, సైదులు, భగవంతం, క్లబ్ మేనేజర్ మల్సూర్, సూర్యనారాయాణ, ప్రముఖ కవులు, సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే మరిన్ని సౌకర్యాలు

- సింగరేణి పాఠశాలలో 47 వార్షికోత్సవ కార్యక్రమమంలో జీఎంలు

నవతెలంగాణ-ఇల్లందు



విద్యార్థి విద్యార్థులను ప్రశంసిస్తూ కష్టపడి చదివితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని జీఎంలు ఎస్.వెంకటేశ్వర్లు (ఎడ్యుకేషన్), ఏరియా జనరల్ మేనేజర్ యం.షాలెం రాజు అన్నారు. ఏరియాలోని సింగరేణి పాఠశాలలో 47వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జీఎం (ఎడ్యుకేషన్) ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర పాఠశాలలో లేవని, నామమాత్రపు ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని, విద్యతోపాటు అనేక సహపార్య అంశాలలో కూడా మన జిల్లాలోనే కాక, రాష్ట్రంలోనే కాక, జాతీయస్థాయిలోకి కూడా వెళ్లడం గర్వనీయం అని కొనియాడారు. సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యన్‌సీసీ, క్రీడల్లో, వైజ్ఞానిక ప్రదర్శనలో ఇతర పాఠశాలల కంటే ముందంజలో ఉన్నారని కొని ఆడారు. తదుపరి ఏరియా జనరల్ మేనేజర్ యం.షాలెం రాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, సింగరేణి పాఠశాలలో గతంలో సాధించిన విజయాలను, అలాగే అనంతరం జీఎం(ఐఆర్అండ్‌పీఎం) ఎ.ఆనందరావు (పాఠశాల ప్యాట్నార్) మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో చదవడం ఒక అదృష్టంగా భావించాలని తెలిపారు.

తదుపరి వివిధ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ప్రశంసించారు. వారికి సేవ అధ్యక్షురాలు జి.మధురవాణి చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. తదుపరి సంఘాల సుధాకర్ ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందింప చేసే సాంస్కృతిక కార్యక్రమాలు అందరి హృదయాలను రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో శేకర్ బాబు (డీజీఎం), ఆనంద్(యస్ఈ), సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ జి.శ్రీహరి, పి.కృష్ణ, ఎం.టి.(పర్సనల్) సాయి స్వరూప్, ప్రధాన ఉపాధ్యాయులు టి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, ఉపాధ్యాయలరాలు మేరి, విష్ణు ప్రియ, ధనలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

- పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలపై జనరల్ బాడీ నిర్వహించి, ఈనెల 30న జరిగే ఛలో ఎస్పిడీ ఆఫీస్ (హైదరాబాద్) పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల కెజిబివి (సీఐటీయూ అనుబంధ సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్ మాట్లాడుతూ కెజీబీవీలలో పనిచేస్తున్నటువంటి వర్కర్లు వెట్టి చాకిరి చేసినా శ్రమకు తగిలిన ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఈ ప్రభుత్వాలు వారితో పనిచేపిస్తు శ్రమ దోపిడికి గురి చేస్తున్నాయని విమర్శించారు. అలాగే 2022 జూన్ నెలలో నియమించిన వారికి ఆరు నెలల వేతనం రావాల్సి ఉన్నా ఒక్క డిసెంబర్ నెల జీతం మాత్రమే ఇచ్చి 5నెలలు వేతనాలను ఆపడం బాధాకరం అన్నారు. తక్షణమే నిలుపుదల చేసిన వేతనాలను విడుదల చేసి వారికి చెల్లించాలన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 30న జరిగే ఛలో ఎస్పిడి ఆఫీస్(హైదరాబాద్) ముట్టడిని కార్యక్రమానికి అన్ని సెంటర్లనుండి నాన్ టీచింగ్, వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు వేల్పుల రమేష్, కె.జీబీవి నాయకురాలు, వర్కర్స్ రమాదేవి, సత్యవతి, లక్ష్మి, అనూష, వెంకటమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో మితిమీరిన జోక్యం : ఏఐటీయూసీ

నవతెలంగాణ-మణుగూరు



సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం మితిమీరిన జోక్యం చేసుకున్నదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మణుగూరులోని ఓసి 2 మణుగూరు ఓసి కెసిహెచ్‌పీలలో పిట్ మీటింగ్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం మితిమీరి పోయిందని, సింగరేణికి దాదాపు 25 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయిలు రావాల్సి ఉందని అన్నారు. కార్మికుల జీతభత్యాలు ఖర్చుల కోసం వేల కోట్లు బ్యాంకుల నుండి కంపెనీ రుణాలు తీసుకుందని అన్నారు. ఇది ఇలాగే జరిగితే కంపెనీ బీఐఎఫ్ఆర్‌కి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల వలన ప్రభుత్వ రంగ సంస్థలోని కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కేంద్రం దేశంలోని బొగ్గు బ్లాక్‌లను హోలాస్సేల్గా అమ్మేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రిటైల్‌గా కాంట్రాక్టి కరుణ చేస్తుందని అన్నారు. గోదారి వరదలకు రూ.1000 కోట్ల, మెడికల్ కాలేజీకి రూ.500 కోట్ల చొప్పున సింగరేణి డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం తరలించుకుని పోతుందని దీనిని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి అయిపోయిన ఎన్నికలు నిర్వహించడం లేదని, ఈ విషయంపై బాధ్యతగల కార్మిక సంఘంగా హైకోర్టులో కేసు వేశామని, హైకోర్టు మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని తీర్పునిచ్చిందని, ఇది కార్మికుల విజయమని అన్నారు. కానీ యాజమాన్యం ఎలక్షన్లు నిర్వహించడం లేదని దీనికి నిరసనగా వెంటనే ఎలక్షన్స్ నిర్వహించాలని కోరుతూ హైదరాబాదులోని ఆర్ఎల్‌సి ముట్టడి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1వ తారీఖున నిర్వహిస్తామని అన్నారు. ఫిబ్రవరి 17వ తారీఖున అరబిందో కంపెనీకి కేటాయించిన కోయగూడెం త్రీ బ్లాక్‌ను రద్దు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, చీఫ్ అడ్వైజర్ దమ్మాలపాటి శేషయ్య, బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్, బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్ ఎంవి రాంనర్సయ్య, సుభాని, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, ఫిట్ సెక్రటరీలు డి.మల్లేష్, గుంపెనపల్లి శ్రీనివాస్, గొప్ప సుధాకర్, పాపారావు, నరహరి, సుధాకర్, కృష్ణమూర్తి, హుమాయున్ పాషా, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-అశ్వాపల్లి

అశ్వాపల్లి మండల కేంద్రములో ఏర్పాటు చేస్తున్న ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్థానిక విగ్రహ కమిటీ సభ్యులకు ఆదివారం రూ.25000లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాయం సత్యనారాయణ, గొగ్గెల కాంతారావు, వాసం శ్రీకాంత్, ఖదీర్, పాయం సూరయ్య, ఊకే ఎర్రయ్య, కొమరం చంద్రం, ఉల్లోజు భరత్, సునీత, తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులు నైపుణ్యాల్ని పెంపొందించుకోవాలి

- జిల్లా న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్
- భద్రాద్రిలో విజయవంతంగా ఐలు జిల్లా ప్రథమ మహాసభ
- నూతన కార్యవర్గం ఎన్నిక





నవతెలంగాణ-భద్రాచలం

ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా ప్రథమ మహాసభ భద్రాచలం పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవన్‌లో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభను జిల్లా న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ ప్రారంభించి, మాట్లాడారు. కొత్తగా వస్తున్న న్యాయవాదులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. న్యాయవాదులు కోర్టులో హుందాతనంగా వ్యవహరించాలని సూచించారు. న్యాయవాద వృత్తి పవిత్రమైందని తెలిపారు. ఈ మహాసభలో ఐలు రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ న్యాయవాదులు శివరామ ప్రసాద్, వి.సురేష్ బాబు, పార్థినేని కృష్ణకుమార్, ఎం.వి.రమణరావులను ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి 200 మందికి పైగా న్యాయవాదులు హాజరయ్యారు. ఈ మహాసభలో న్యాయవాదులు ఎం.వి.ప్రసాద్ రావు, పి.కిషన్ రావు, శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, టి.వసంతరావు, టీ.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఐలు జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ఆల్ ఇండియా లాయర్స్ యునియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గంను భద్రాచలం పట్టణంలో జరిగిన జిల్లా మొదటి మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా యంవి.ప్రసాద్ రావు, ఉపాధ్యక్షులుగా పోనుగోటి కిషన్ రావు, టి.వసంత రావు, సుడిగాలి వెంకట నరసయ్య, గడదేసి కాంతయ్య, ప్రధాన కార్యదర్శిగా రమేష్ కుమార్ మక్కడ్, జిల్లా కార్యదర్శులుగా మహ్మద్ సాదిక్ పాషా, జికే.అన్నపూర్ణ, జాడి చొక్కారావు, టి.చైతన్య జిల్లా కోశాధికారిగా కిలారు పురుషోత్తం, జిల్లా కమిటీ సభ్యులుగా బండారు అరుణ్ చంద్, పాయం రవివర్మ, ఉప్పు గౌతం కుమార్, దాసరి కవిత, లావణ్య, పోశం భాస్కర్, మేదరమెట్ల శ్రీనివాస రావు, రావిలాల రామారావు, కటకం పుల్లయ్య, అరికల రవి కుమార్, ఆర్తీ మక్కడ్, గాదే సునంద, అరకల రవి కుమార్, దూదిపాళ్ల రవి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



విద్యారంగ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-మణుగూరు

రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణకు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ మణుగూరు మండల కమిటీ తరపున మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్, కోశాధికారి మేరెడ్డి ఇంద్ర సేనా రెడ్డిలు టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర 2023 డైరీని అందచేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేశారు. టీచర్స్ మరింత అంకిత భావంతో విద్యా బోధన చేసి ప్రభుత్వ విద్యారంగ పరి రక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ షేక్ మీరా హుస్సేన్, కోశాధికారి ఏం.ఇంద్ర సేనారెడ్డి ఉపాధ్యక్షులు బీ.వెంకన్న, విజయ లక్ష్మీ, మణుగూరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.శ్రీనివాసు, ఈశంపల్లీ పున్నారావు, గద్దల రామకృష్ణ, టీచర్స్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

- ఎస్పీ వినీత్ జీ చేతుల మీదుగా రూ. 2,05,000 సాయం

నవతెలంగాణ-పాల్వంచ



పాల్వంచ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ గత సంవత్సరం అనారోగ్య కారణాలతో మరణించిన కానిస్టేబుల్ రవి కుటుంబానికి బ్యాచ్ కానిస్టేబుల్స్ ఆర్థిక సాయం అందజేశారు. తన బ్యాచ్‌కు చెందిన మిత్రులంతా కలిసి 2,05,000/-రూపాయలను జమచేసి ఆదివారం ఎస్పీ వినీత్ జీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన 2000 బ్యాచ్ కానిస్టేబుల్ ఆఫీసర్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ కుటుంబంలో పనిచేస్తూ మరణించిన తమ బ్యాచ్ వారికి అందరికీ ఈ విధంగా ఆర్థికసాయం అందజేయడం ఆదర్శనీయమని అన్నారు. పోలీస్ శాఖ తరపున ఆ కుటుంబానికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను కూడా వీలయినంత త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. నిత్యం విధులలోని యజ్ఞమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2000 బ్యాచ్‌నకు చెందిన అజయ్, చందూలాల్, ముత్తయ్య, గరిడేపల్లీ రవి, మంగీలాల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు నూతన కలెక్టరేట్‌లో ప్రజావాణి

నవతెలంగాణ-పాల్వంచ

23వ తేదీ సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం సమీకృత జిల్లా అధికారుల సముదాయపు కార్యాలయం (నూతన కలెక్టరేట్ ఐడీఓసీ)లో నిర్వహించనున్నట్లు డీఆర్‌ఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. ప్రజలు వారి ఫిర్యాదుకు సంబంధించిన అంశంపై లిఖిత పూర్వకంగా అందచేయాలని ఆయన చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

మానవత్వం చాటుకున్న పోలెబోయిన శ్రీవాణి

నవతెలంగాణ-మణుగూరు



పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం శివలింగాపురం గ్రామానికి చెందిన రెంట సురేష్ (55) అనారోగ్యం కారణంతో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆమె వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ, మండల నాయకులు టి.శ్రీనివాసరావు, భద్రం, బాల వెంకటరెడ్డి, సోడెం బాబులు, చంద చిన్న సమ్మయ్య, చంద రత్నకుమారి, చంద రాధా, కొడెం రాణి, బి.భారతి పినపాక మండల నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి (ఉపసర్పంచ్), గంజాయి మారయ్య, నాగేశ్వరావు, చీకటి సత్యం, వెంకట్ రెడ్డి బత్తుల వెంకటేశ్వర రెడ్డి, గంగిరెడ్డి సంజీవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్ణశాల రామయ్యను దర్శించుకున్న వేణుమాధవ్ పటేల్

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల రామయ్యను మున్నూరు కాపు సంఘం పటేల్ న్యూస్ ఎడిటర్ 9 కత్తెరసాల వేణుమాధవ్ పటేల్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రధానాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీతా కుటీర ప్రదేశంతో పాటు ఉమా రామలింగేశ్వరస్వామివారిని వారు దర్శించుకున్నారు. అనంతరం సీతా నారచీరల ప్రదేశాలను ప్రాంతాలను సందర్శించి పర్ణశాల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కాగా పర్ణశాల వచ్చిన ఆయనకు తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు పూదోట సూరిబాబు జ్ఞాపికగా సీతారామలక్ష్మణస్వాముల మెమోంటును అందజేశారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

నవతెలంగాణ-భద్రాచలం



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భద్రాచలం గిరిజన గురుకుల విద్యా సంస్థలు ఆదివారం బాలికలకు భారత రాజ్యాంగం అమలు తీరుపై వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన బాలికలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో....భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, రిటైర్డ్ ఎంఈఓ బాబులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విశిష్టతను గురించి తెలియజేశారు. జ్యోతిబాపూలే విద్యాసంస్థ ప్రిన్సిపాల్ రంగయ్య, జన విజ్ఞాన వేదిక భద్రాచలం మండల అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వరరావు, బూర్గంపాడు మండల అధ్యక్షులు తిరుపతిరావు, బాలు, ఈశ్వరయ్య, సాయి నాగరాజు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన తాటి

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



మండల పరిధిలోని తిట్టిపంపు గ్రామ పంచాయతీ సర్పంచ్ సున్నం చిరంజీవి కుమార్తె, కుమారుడు ఓణీలు అలంకరణ, పంచల అలంకరణ వేడుకలో అశ్వారావుపేట మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారులుకు నూతన వస్త్రాలు బహూకరించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాడే నాగరాజు, చెరుకూరి రవి, చల్లా రమేష్, నాగరాజు, రాంబాబు, భీముడు తదితరులు పాల్గొన్నారు.

రేపు చలో హైదరాబాద్ : సీఐటీయూ

నవతెలంగాణ-ఇల్లందు



సమస్యల పరిష్కారం కోసం రేపు చలో హైదరాబాద్ కమిషనరేట్ జయప్రదం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. ఐటీడీఏ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్షలను సీఐటీయూ ఇల్లందు ప్రాంతీయ కన్వీనర్ అబ్దుల్ నబి సందర్శించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణా ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ డైలీ వేజ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 24న హైదరాబాద్ కమిషనరేట్‌కు తరలాలని అన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ఏటీడీఓ ఆఫీసు ముందు నిరవధిక సమ్మెలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి అబ్దుల్ నబి పాల్గొని ప్రసంగించారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈసం పద్మ, కుంజ జయా, విజయ భారతి, భారతి, శైలజ, దీప, సుజాత, ఈసం భద్రమ్మ సుధ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కష్టపడి ఇష్టంగా చదవండి

- 10/10 సాధించి గురుకులానికి తల్లిదండ్రులకు పేరు తేవాలి
- ఎండీఓ అప్పారావు, ఏటీడీఓ రూపా దేవి


నవతెలంగాణ-ఇల్లందు

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అంకిత భావంతో శ్రమించి ఇష్టపడి కష్టంగా చదివి 10/10 సాధించాలని ఎండీఓ అప్పారావు, ఏటీడీఓ రూపా దేవి అన్నారు. లక్ష్యాన్ని సాధించి గురుకులాలకు, తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. పట్టణంలోని పాత గురుకుల ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్, స్కేల్, మూడు పెన్నులు, కమ్పాక్స్, పరీక్ష ప్యాడ్, క్యాలిక్ లేటర్, కెరీర్ గైటడ్, మ్యాప్ పాయింటింగ్, మూడు వైట్ లాంగ్ నోట్ బుక్స్ అందించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతో పాటు ఆట పాట, సృజనాత్మకత, కొత్త వాక్యాలు తయారు చేయడం అలాగే ప్రయోగం చేస్తూ ముందుండి రాణించాలని అన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ ఐటీడీఏ ఉన్నత అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు కలిపిస్తున్న గిరిజన సంక్షేమ ఫలాలను వృధా చేయకుండా కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ విరంజి వసంత, వార్డెన్ కోటేష్వరి, యంపీ నాయక్, సుశీల, సునిత, వినోద, కుసుమ, రాము, శివాజీ, కృష్ణ మూర్తి, విద్యార్థులు ఉన్నారు.

సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా బి.మధు ఎంపిక

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమాల్లో కీలక పాత్ర
- విద్యార్థి నాయకుడు నుండి జాతీయ స్థాయి కౌన్సిల్ వరకు
- పలువురు శుభాకాంక్షలు

నవతెలంగాణ-కొత్తగూడెం



విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం సాగించిన పోరాటం విద్యార్థి దశలో నాయకత్వన్ని కట్టబెట్టింది. నాటి నుండి అంచలంచలుగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పట్టణ స్థాయి నాయకత్వం నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా పనిచేసిన మధు జాతీయ స్థాయి కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికయ్యారు. బలగూరి మధు, అశ్వాపురం మండలం సీతారాంపురం స్వగ్రామం. విద్యార్థి ఉద్యమం ఎస్ఎఫ్ఐ ద్వారా రాజకీయ ప్రవేశం. 1994లో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఇంటర్ మీడియట్‌లో చేరారు. 1994-1996 వరకు ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీ అధ్యక్షునిగా, కార్యదర్శిగా పనిచేశారు. 1997-2002 వరకు ఎస్ఎఫ్ఐ పాల్వంచ డివిజన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. జిల్లా సహాయకార్యదర్శిగా పనిచేశారు. 2002లో భూర్గంపహాడ్‌లో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా 2004 వరకు బాధ్యతలు నిర్వహించారు. ఇదే సమయంలో రాష్ట్ర ఎస్ఎఫ్ఐ ఉపాధ్యాక్షులుగా పనిచేశారు. 2005 నుండి పినపాక డివిజన్ సిఐటియూ కార్యదర్శిగా సారపాక పారిశ్రామిక కేంద్రంగా 2010వరకు బాధ్యతలు నిర్వహించారు. 2010 నుండి 2015వరకు సీఐటీయూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యాక్షులుగా వుంటూ కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నిర్మాణంలో పనిచేశారు. ప్రస్తుతం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2015 నుండి సీఐటీయూ రాష్ట్ర కేంద్రంలో హైద్రాబాద్‌లో వుండి పనిచేస్తున్నారు. 2016నుండి సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలలో కొనసాగుతున్నారు. 2023 జనవరి18 నుండి 23 వరకు బెంగుళూరు నగరంలోజరిగిన సిఐటియూ-17వ జాతీయ మహాసభలో జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనారు.

బి.మధుకి పలువురి శుభాకాంక్షలు

సీఐటీయూ అఖిలభారత జాతీయ కౌన్సిల్‌కి సభ్యులుగా ఎన్నికైన మధుకు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రగాని కృష్ణయ్య ఆదివారం ప్రకటనలో భాకాంక్షలు తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులో సీఐటీయూ అఖిలభారత మహాసభలు జరిగాయని, ఈ మహాసభల సందర్భంగా చివరి రోజు అయిన 22వ తేదీన ఆదివారం జాతీయ నూతన కమిటీని ఎన్నుకున్నారని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి ఉద్యమ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సిఐటియు అనుబంధంగా బిఎస్ఎన్ఎల్, రైల్వే, బ్యాంకు, హాస్టల్ డైలీ వేజ్ తదితర రంగాల కాంట్రాక్ట్ కార్మికులతో పాటు ప్రధానంగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మిలిటెంట్ పోరాటాల నిర్వహించడంలో, హక్కులను సాధించుకోవడంలో, సమస్యల పరిష్కారంలో, ఐక్య ఉద్యమాలు నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మధును జాతీయ కౌన్సిల్‌కు ఎంపిక చేయడం సంతోష కరమైన విషయమని కృష్ణయ్య తెలిపారు.





క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత

- కేసీఆర్ కప్ 2023 వేడుకల్లో విప్ రేగా

నవతెలంగాణ-మణుగూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ 2023 క్రీడల్లో భాగంగా వివిధ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానంతో పాటు నగదు అందజేశారు. సతీమణి సుధారాణి ట్రస్ట్ సభ్యులు కుటుంబ సభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కేసీఆర్ కప్ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు చిన్నారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత పది రోజుల నుండి మనం క్రీడా ఉత్సవాలను జరుపుకున్నామన్నారు. పినపాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ రంగ విద్యాసంస్థలకు, ఒక వాలీబాల్ ఒక నెట్ అందజేస్తామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వినూత్నమైన పద్ధతిలో కొత్త కొత్త పథకాలను తీసుకువచ్చి పేదవారికి లాభం జరగాలని అనేక పథకాలు తీసుకొచ్చారని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు కన్సలేన్సీ బహుమతులు అందజేశారు. యువత క్రీడలలో రాణించినందుకు తాను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటానని ఆయన అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను కూడా కల్పిస్తున్నామన్నారు.



నేడు వంకాయలపాటి సంస్మరణ సభ

నవతెలంగాణ-చంద్రుగొండ



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వంకాయలపాటి శ్రీనివాసరావు సంస్కరణ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఐలూరు రామిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో రామ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అమరజీవి వంకాయలపాటి శ్రీనివాస రావు సుమారు నాలుగు దశాబ్దాల పాటు బారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్)లో పనిచేశారన్నారు. ఉమ్మడి కొత్తగూడెం మండల కార్యదర్శిగా, చంద్రుగొండ మండల కార్యదర్శిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. రైతాంగ ఉద్యమాలలో పోడు భూముల పోరాటాలతో పేద ప్రజలకు భూములు అందే విధంగా కృషి చేశారు. తన తుది శ్వాస విడిచే వరకు పార్టీ ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ 2023 జనవరి 11న అనారోగ్యంతో మరణించారు. వీరి జ్ఞాపకార్థం విప్లవజోహార్లు అర్పిస్తూ నేడు ఉదయం 10 గంటలకు స్థూపావిష్కరణ, సంస్కరణ సభను ఏర్పాటు చేయడమైందన్నారు. ఈ సంస్కరణ సభలో పాల్గొని కామ్రేడ్ శ్రీనివాస రావుకి నివాళులర్పించడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులను ప్రజా సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సభకు సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, వామపక్ష పార్టీల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొననున్నారు.

పాలకవర్గం ఆధ్వర్యంలో నేడు ఆత్మీయ సమ్మేళనం

- ఆశీర్వదించండి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఇల్లందు



మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడి మూడు ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఆశీర్వదించాలని ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపాలిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హర్సింగ్ నాయక్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మార్కెట్ యార్డులో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. పాలక మండలకి సహకరించిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వారిని ఆత్మీయంగా కలుసుకునేందుకు నేడు 11 గంటలకు వ్యవసాయ మార్కెట్ యాడ్ నందు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాలకమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూడు సంవత్సరాలుగా సహకరించిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపేందుకు మరియు ఆత్మీయంగా కలుసుకునేందుకు ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడమైందని తెలిపారు. పట్టణ ప్రజలందరూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కాలంలో సహకరించిన పట్టణ ప్రజల అందరికీ కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి పట్టణ ప్రజలందరూ వచ్చి మా పాలకవర్గాన్ని ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, సయ్యద్ ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు

నవతెలంగాణ-అశ్వాపల్లి



నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని టీపీటీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు జోగా రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. 317జీవో బాధిత స్పౌజ్ ఉపాధ్యాయులు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం చేస్తున్నారనే నెపంతో టీపీటీఎఫ్ సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి, స్టేషన్‌లో నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పాటు పడుతున్న టీపీటీఎఫ్ సంఘ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడం సరికాదని పేర్కొన్నారు. అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

టేకులపల్లి : ఆదివారం జీవో 317 బాధిత స్పౌజ్ ఉపాధ్యాయులు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం చేస్తున్నారనే కారణంగా శనివారం సాయంత్రం టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్‌ను టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పాటుపడుతున్న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘ నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

- ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కల్పనక్క

నవతెలంగాణ-చర్ల

అనాదిగా చెట్టు, పుట్టా కొట్టి చదునుచేసి పంటలు పండిస్తున్న పోడుభూములను అటవీశాఖాధి కారులచేత జీపీఎస్ సర్వే చేయించిన పోడుభూములకు తక్షణమే హక్కుపత్రాలు మంజూరు చేసి ఫారెస్ట్ అధికారులదాడుల నుండి ఆదివాసీలకు రక్షణ కల్పించాలని ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కెచ్చల కల్పనక్క డిమాండ్ చేశారు. ఆదివారం సత్యనారాయణ పురంలో జరిగిన శాఖామహాసభలో పాల్గొని మాట్లాడుతూ కులం ప్రస్తావన లేకుండా, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని, తెల్ల రేషన్ కార్డు వున్న ప్రతినిరుపేదకి సొంత ఇంటి కల నెరవేర్చలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచే తెలంగాణ ప్రభుత్వ యోచనను విరమించుకోకుంటే ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చెయ్యాల్సి వస్తుందని, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మహాసభలో మండల నాయకులు లంకా వెంకట్, ఇందుకూరి సత్తిబాబు, స్వామి, సమ్మయ్య, త్రిమూర్తులు, లక్ష్మయ్య రవి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బలాన్నిచ్చే బచ్చలి



కాస్తంత దళసరిగా ఉండే బచ్చలాకులో విటమిన్లు, ఐరన్, ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఉన్నందున మంచి పోషకాహారం. దీన్ని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో చూద్దాం...

- బచ్చలికూర మధుమేహాన్ని, ఉబ్బస వ్యాధిని తగ్గిస్తుంది. క్యాన్సర్‌ను నివారిస్తుంది.
- మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. చర్మం ముడతలు పడదు. అందువల్ల ముఖం నిగారింపుతో ఉండి వయసును కనపడనివ్వదు. కురులు రాలవు, కుదుళ్ళు బలంగా ఉంటాయి.
- కంటిచూపును మెరుగు పరుస్తుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తం గడ్డ కట్టదు. హృద్రోగాలను అరికడుతుంది.
- బచ్చలాకు తరచూ తినేవారిలో మూత్రపిండాల్లో రాళ్ళు ఏర్పడవని ఎన్నో అధ్యయనాల్లో తేలింది.
- పీచు ఎక్కువ కనుక జీర్ణ ప్రక్రియ సాఫీగా ఉంటుంది. పిండి పదార్థాలు తక్కువున్నందున ఊబకాయం రాదు.
- బచ్చలితో కూర, పచ్చడి ఏదైనా బాగుంటుంది. అరటి, మిర్చి బజ్జీల్లా బచ్చలాకు బజ్జీలు ఘుమ ఘుమలాడుతూ నోరూరిస్తాయి.
- ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనుకునేవారు బచ్చలికూరను ఏదో రూపంలో తరచూ తినాలి.

లావెండర్ ప్రయోజనాలు



అరోమా థెరపీ నుంచి అందాన్ని పెంచేవరకూ అన్నింట్లోనూ ఎసెన్షియల్ నూనెలే కీలకం. అందులోనూ లావెండర్ ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. అవేంటో తెలుసుకుందాం...

- చర్మాన్ని మచ్చలూ, మృత కణాలూ నిర్జీవంగా మార్చేస్తాయి. వీటిని మాయం చేసి ముఖాన్ని మెరిపించే శక్తి లావెండర్ నూనెకే ఉంది. చెంచా బాదం ముద్దకి రెండు చుక్కల ఈ తైలాన్ని కలపండి. ఒంటికి రాసి మృదువుగా రుద్ది చూడండి. మేను మెరిసిపోతుంది.
- రెండు చుక్కల లావెండర్ నూనెని పావు కప్పు బ్రౌన్ షుగర్‌లో కలిపేయండి. దీన్ని స్నానం చేసేముందు ఒంటికి రాసుకుని రుద్దుకోండి. రక్త ప్రసరణను మెరుగుపరిచి మొటిమలూ, యాక్నే వంటి ఇబ్బందుల్ని తగ్గిస్తుంది.
- జుట్టు పొడి బారి ఇబ్బంది పెడుతున్నప్పుడు.. ఈ తైలాన్ని నువ్వుల నూనెలో కలిపి తలకు పట్టించి మర్దన చేయండి. గంట తర్వాత తలకు ఆవిరి పట్టండి. ఈ మిశ్రమం కుదుళ్లను బలంగా మారుస్తుంది.
- తక్కువ సమయంలో చర్మం నిగారింపుతో మెరిసిపోవాలంటే... రెండు చెంచాల అరటిపండు గుజ్జుకి చెంచా తేనె, రెండు చుక్కల లావెండర్ నూనె కలిపి ముఖానికి ప్యాక్‌లా వేయాలి. ఓ పావు గంట ఉంచాక ముఖాన్ని సవ్య, అపసవ్య దిశల్లో రుద్దుతూ మర్దన చేసుకోండి. మంచి ఫలితం ఉంటుంది.

ఇట్ల చేద్దాం



తుమ్ములు, దగ్గు.. అలర్జీల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే గోరువెచ్చని నీటిలో తేనె కలిపి, రోజుకు రెండు మూడు సార్లు తాగండి. ఉపశమనం దొరుకుతుంది. దుమ్ము కాస్త లోపలికి వెళ్లిందంటే తుమ్ములు మొదలవుతాయి కొందరిలో! నిమ్మ, సిట్రస్ ఫలాలను ఎక్కువగా తీసుకోండి. వీటిల్లోని విటమిన్ సి అలర్జీలను దూరం చేస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి సమస్యను అదుపులోకి తెస్తుంది. గుమ్మడిలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లూ దగ్గు నుంచి ఉపశమనమిస్తాయి.

వర్లి గిరిజన చిత్ర కళ

వర్లి కళ అనేది మహారాష్ట్రలోని గిరిజనులు సృష్టించిన కళ. సాంప్రదాయ గిరిజన శైలితో ఈ కళ ఉద్భవించింది. కాగితం, కాన్వాసులపై వర్లి చిత్రకళను చిత్రిస్తారు. "జివ్య మాషే" ఈ వర్లి చిత్రకళకు మంచి గుర్తింపును తీసుకురావడం వల్ల అతనికి వర్లి పెయింటింగ్ ఆధునిక పితామహుడిగా కీర్తిస్తారు. ఈ మధ్య కొన్ని కంపెనీలు పురాతన సంప్రదాయ కళలను తిరిగి ప్రచారంలోకి తేవడం ప్రారంభించారు. దాని వలన ఇలాంటి వర్లి, కచ్ వర్కులు తిరిగి తమ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటున్నాయి. గిరిజన సంస్థలు ఆదివాసీ కళలను ప్రచారంలోకి తీసుకువస్తున్నారు. భారత దేశంలోని అతిపెద్ద తెగలలో వర్లీ తెగ మొదటిది. ఈ తెగ ముంబైకు వెలుపల నివసిస్తుంది. 1970లలో ప్రాచుర్యం పొందిన ఈ గిరిజన శైలి పదవ శతాబ్ధం ఏడి ల కాలం నాటిదని భావిస్తున్నారు. ఈ కళ మాతృ ప్రకృతి భావనపై కేంద్రీకృతమై ఉంటుంది. ప్రకృతి అంశాలపై ఎక్కువగా వేస్తారు. కళాకారులు తమ గుడిసెలనే కాన్వాసుగా ఉపయోగిస్తున్నారు.

ఇంటికి చేరిన కుటుంబం



ఈ చిత్రకళను ఎక్కువగా గోడలపైనే వేస్తారు. మట్టి గుడిసెల్లో గోడలకు ఎర్రమంట్టి రంగును పూశాక దానిపై తెలుపు, నలుపు రంగుతో ఈ చిత్రకళను వేస్తారు. కేవలం రేఖలతోనే మనిషి రూపురేఖలు గీసేస్తారు. ఏ వస్తువైనా మనిషైనా త్రికోణాలు, గీతలతో మాత్రమే ఈ శైలి ఉంటుంది. చూడటానికి సులభంగా అనిపిస్తుంది. కానీ శ్రద్ధ పెట్టాల్సిందే. తల కోసం ఒక గుండ్రాన్ని గీయటం, శరీరానికి రెండు త్రికోణాలను వ్యతిరేక దిశలో గీయటం. రెండు పుల్లల్లాంటి కాళ్ళు, చేతులు - చూస్తుంటే గీయటం ఎంతసేపు అనిపిస్తుంది. కానీ ప్రాక్టీస్ చాలా అవసరం. డ్రాయింగ్ షీటుపై ఒక కుటుంబాన్ని చిత్రిద్దాం. సాయం సంధ్యవేళ ఇంటికి చేరే భార్యాభర్తలు, ఒక పాపను వేస్తున్నాను. భర్త తల మీద కట్టెల మోపు, భార్య తలపై కుండ, వీరి వెనకగా చిన్న పాపను వెయ్య దలిచాను. సాయంత్రమయింది కదా అని ఆకాశంలో చంద్రుడు చుక్కలు పెట్టేశాను. దగ్గరగా ఉన్న గుడిసెలో కాంతి వెలుగుతున్నట్టుగా పసుపు రంగును వేశాను. ఆకాశం నిండు బులుగు రంగును వేశాను. మొదటగా డ్రాయింగ్ షీటు బాక్ గ్రౌండును తయారు చేసుకోవాలి. దాని తర్వాత నలుపు రంగు స్కెచ్ తీసుకొని పురుషుడు, మహిళ, బాలిక బొమ్మల్ని చిత్రించాను. మొదట్లో స్కెచ్ పెన్నుతో వేసుకుని కొద్దిగా చెయ్యి తిరిగాక బ్రష్‌తో వేసుకోవచ్చు. ఒకటి రెండు సార్లు వేస్తే చెయ్యి తిరిగి నైపుణ్యం వస్తుంది.

వృత్తాకారంలో మహిళలు



వేట, వ్యవసాయం, నాట్యం వంటి అంశాలను ఆదిమానవుడు గుహలపై చిత్రీకరించాడు. ఆనాటి సాంఘిక జీవనం తప్ప ఎక్కడా పురాణ చిత్రాల జోలికి పోలేదు. గోడల మీద నుండి కాగితాల వరకు పాకిన ఈ కళ చాలా కాలం వరకు కూడా వివాహిత స్త్రీల కాలక్షేపపు కళగానే మిగిలి పోయింది. వర్లి, మల్హర్ కోలీ అనే తెగలు ప్రకృతిని పూజిస్తారు. సూర్య చంద్రులు, ఉరుములు, మెరుపులు, గాలి, వర్షం వంటి ప్రకృతి అంశాలనే ఆరాధ్య దైవాలుగా భావిస్తారు. జనన మరణాలలో వివాహాలలో వృత్తాలను చిత్రిస్తారు. మృత్యువును అంతంగా కాకుండా ఆరంభంగా చిత్రిస్తారు. ఇప్పుడు వృత్తాకారంలో నిలబడిన మహిళలను చిత్రిద్దాం. చాలా వరకు పూర్వకాలపు ముగ్గుల్లో అమ్మాయిలను ఇలాగే చిత్రిస్తారు. రెండు పెద్ద వృత్తాలను గీసుకొని వాటి మధ్యగా అమ్మాయిలను నిలబడితే బాగుంటుంది. వృత్తాకారంలో ఉన్న అమ్మాయిలు ఒకరి చెయ్యి మరొకరు పట్టుకున్నట్టుగా ఉంటుంది. మధ్యలో ఒక తబలాను పెడదాం. ఏదైనా మ్యూజికల్ పరికరాన్ని పెట్టవచ్చు. చుట్టూ బార్డర్‌ను కూడా పెట్టుకుంటే బాగుంటుంది. ముందుగా పెన్సిల్‌తో వేసుకున్న చిత్రాలకు రంగులు అద్దాలి. మహిళల దుస్తులకు రంగులు అద్దవచ్చు. గుండ్రటి తలలకు కొప్పులు పెడితే అమ్మాయిలు అయిపోయినట్టే. బార్డర్‌ను కూడా త్రికోణాలుగా వేసి రంగులు వేస్తే బాగుంటుంది. వర్లి చిత్రకళను అందంగా వాడుకోవచ్చు. నాలుగు మూలలా సూర్యుడ్ని కూడా వేయవచ్చు.

హ్యాంగింగ్



ఈ చిత్రంలో కేవలం రెండు వర్లి చిత్రాలు గీద్దాం. దీనిని చాలా సులభంగా చేశాను. ఇద్దరు మహిళలు ఒక డ్రమ్‌ను మాత్రమే వేశాను. బ్యాక్ గ్రౌండ్ కూడా ఒక రంగునే వాడాను. కేవలం పసుపు రంగునే తీసుకున్నాను. అయితే ఈ చిత్రానికి బార్డర్‌గా చిన్న సైజులో మహిళలు చేయి చేయి పట్టుకుని నడుస్తున్నట్టుగా గీశాను. బార్డర్‌లోని మహిళలకు కేవలం నలుపు రంగులు వేశాను. ఇద్దరూ కలసి డ్రమ్ వాయిస్తున్నట్టుగా వేశాను. ఇలా తయారు చేసిన అట్టను నాలుగు కర్రలతో ఫ్రేమ్ చేసినట్టుగా అతికించాలి. వెనక వైపున వేలాడ దీసేందుకు గట్టి కాడను అతికించాలి. గోడకు వేలాడ దీసుకుంటే బాగుంటుంది.



వర్లి సాంప్రదాయం

సాదాగా ఉండే తెల్లని కాగితం పైన కాకుండా మిక్స్‌డ్ కలర్‌తో తయారు చేద్దాం. దీని కోసం తెల్లని కాగితాన్ని తీసుకొని దానిపై క్రేయాన్స్‌తో ఆకుపచ్చ పసుపు రంగులతో దిద్దుకోవాలి. లేదా ఎరుపు, పసుపు పేస్టెల్స్‌తో కలిపి రంగుల్ని బ్రష్ సహాయంతో మిక్స్‌డ్ బ్యాక్ గ్రౌండ్‌ను తయారు చేసుకోవాలి. దీనిపై మనకు నచ్చిన చిత్రాలను వేసుకోవాలి. ఇక్కడ ఒక్క మహిళనే వేసుకుందాం. అది కూడా ఇక్కడ తెలుపు రంగును వాడదాం. ఇప్పటి వరకు వేసినట్టుగా నలుపు రంగుతో కాకుండా తెలపు రంగును వేస్తే బాగుంటుంది. నాలుగు మూలలా అర్థ చంద్రాకార వృత్తాలను గీసి వాటి మధ్యలో మరల వర్లి మనుష్యులను గీయాలి. వాటి మధ్యలో సూర్యుడ్ని గీయాలి. సూర్య చంద్రులు ఈ తెగల ఆరాధ్య దైవాలు. అందుకే ప్రతి చిత్రంలో వారి సాంప్రదాయాన్ని ప్రతి బింబించేలా గీసుకుంటే బాగుంటుంది. సెంటర్‌లో ఉన్న మహిళను గీసి ఆమె దుస్తులకు బాగా గీతల డిజైను వేశాను. ఈ మహిళ కొమ్ము బూర ఊదుతున్నట్టుగా వేశాను. తర్వాత ఈ మహిళ దుస్తులకు రంగులు వేయనవసరం లేదు. కేవలం తెలుపు రంగుతోనే డిజైన్ చేయాలి.

వాయిద్యాన్ని వాయిస్తున్నట్టు

ఈ చిత్రానికి కూడా తెలుగు రంగు పెయింట్‌తోనే వేద్దాం. ఇంతకు ముందు వరకు నలుపు రంగును వాడాం కదా! హారాష్ట్రకు సంబంధించిన వెబ్‌సైట్లు, బస్సులు,



భవనాలు వంటి వాటిపై వర్లి చిత్రాలనే అధికారికంగా చిత్రిస్తున్నారు. ఏదో ఒక సంగీత వాయిద్యాన్ని వాయిస్తూ ఉన్న మనిషి, అతని చుట్టూ అనేక మంది నాట్యం చేస్తున్నట్టుగా ఉండే దృశ్యాలు ఎక్కువగా ఉంటాయి. చెట్లు, మనుషులు, పక్షులు ఒక దానితో ఒకటి కలసి స్పందించే చిత్రాలు ఎక్కువగా ఉంటాయి. మామూలుగా మట్టి గోడలపై ఎర్రజాజు పూసి దానిపై తెల్లని పెయింట్‌తో వర్లి చిత్రాలను గీసినట్టుగా కాగితంపై వేద్దాం. అదే రంగు కాగితంపై వేసి దాని మీద తెలుపు రంగు చిత్రాలను వేద్దాం. కాగితంపై ఎర్రమట్టి రంగును వేసుకుని నలుగురైదుగురు మనుష్యులను గీసి ఇద్దరు మనుష్యులు వాయిద్యం వాయిస్తున్నట్టుగా వేద్దాం. వెనకవైపు రెండు కొబ్బరి చెట్లను ప్రకృతికి గుర్తుగా వెయ్యాలి. ఇలా రకరకాలుగా వర్లి చిత్రకళను వేద్దాం.

- డాక్టర్ కందేపి రాణీప్రసాద్

అమెరికా ఆంక్షలను అంతమొందిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

భావాలున్నాయని అన్నారు. చేగువేరా కూతురి కన్నా క్యూబా పౌరురాలిగా ఉండడం గర్వకారణమని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో నడవాలనీ, ఆదర్శాలను ప్రేమించాలని సూచించారు. ఆయన పరిపూర్ణ కమ్యూనిస్టు అని వివరించారు. ఏది ఆలోచిస్తే అదే చెప్పి చేస్తారని అన్నారు. అందువల్లే మంచి నాయకుడయ్యారని చెప్పారు. అందరూ జీతం కోసం పనిచేస్తారనీ, ప్రజల కోసం స్వచ్ఛంధ సేవ డబ్బు రాకున్నా ఏమీ ఆశించకుండా పనిచేయాలని వివరించారు. ఈ సేవ ద్వారా అనేక అనుభవాలొస్తాయనీ, ప్రజల సమస్యలు తెలుసుకోవచ్చునీ, ఒకరినొకరు అర్థం చేసుకోవచ్చని చెప్పారు. తద్వారా గొప్ప మనుషులుగా తీర్చిదిద్దబడతామని వివరించారు. ఏ హోదా, ఏ రంగు, ఏ మతంలో ఉన్నామన్నది ముఖ్యం కాదనీ, మనుషుల్లా అందరితో గౌరవంగా ఉండాలని సూచించారు.

క్యూబా అంటే అమెరికాకు భయం...

చిన్న దేశం క్యూబా అమెరికా సామ్రాజ్యవాదంపై పోరాడుతున్నదని అలైదా గువేరా అన్నారు. తమ దేశంలోని ప్రజలు సామ్యవాద సమాజాన్ని నిర్మించేందుకు ముందుకెళ్తున్నారని చెప్పారు. క్యూబా ప్రజల వద్ద ఉన్న శక్తిని ఎవరూ తుడిచేయలేరని ధీమా వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ సమాజం కాకుండా ఇతర పద్ధతుల్లో బతకొచ్చనే విషయాన్ని క్యూబా ప్రపంచ దేశాలకు నేర్పిందన్నారు. అందుకే తమ దేశమంటే అమెరికా సామ్రాజ్యవాదానికి భయమని చెప్పారు. క్యూబాలో సహజ సంపదకు ప్రజలే యజమానులని వివరించారు. కానీ అమెరికా మాత్రం ప్రపంచంలో ఉన్న వనరులను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. క్యూబా తరహాలో ఇతర దేశాలు అనుసరిస్తే ఎలా అనే భయం అమెరికాకు పట్టుకుందన్నారు. అందుకే ఆర్థిక దిగ్బంధనం కలిగిస్తున్నదని చెప్పారు. తమ దేశంలో పాలు ఉత్పత్తి చేసే అవకాశం లేదన్నారు. కానీ పిల్లలు, వృద్ధులకు పాలు ఇవ్వడానికి వేరే దేశాల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇతర దేశాలతో వాణిజ్యం చేయకుండా అమెరికా ఆంక్షలు విధించిందన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలు కొనేందుకు న్యూజిలాండ్‌కు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ఓడలు అద్దెకు తీసుకుని న్యూజిలాండ్ వెళ్లే క్రమంలో ఆ యజమానులపై ఆంక్షలు విధిస్తున్నదని అన్నారు. దీంతో పాలను ఎక్కువ ధరలకు కొనాల్సి వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా అందరి ఆకలి తీర్చేందుకు క్యూబా తిండిని సమకూర్చుతున్నదని వివరించారు. అమెరికాపై పోరాడుతూ ఇంతకాలం దృఢంగా ఉన్నామనీ, భవిష్యత్తులోనూ ప్రపంచ దేశాల సహకారం, సంఘీభావంతో ముందుకెళ్తామని చెప్పారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు. ఫైడల్ కాస్ట్రో మొదటినుంచి విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. దీనివల్ల మహిళా సాధికారత వచ్చిందన్నారు. వారు పనిచేయడంతోపాటు నిర్ణయాధికారంలో ఉన్నారని వివరించారు. ఇండియా కంటే ఒక విషయంలో తాము వెనకాల వెళ్తున్నామని చెప్పారు. ఇక్కడ మహిళ ప్రధాని అయ్యారనీ, క్యూబాలో ఇంకా చూడలేదని అన్నారు. ఎంత శక్తివంతమైన రాజ్యమైనా ఇతర దేశాలను నియంత్రించలేదని చెప్పారు. ప్రపంచంలో అన్ని దేశాల సంఘీభావం క్యూబాకు అవసరమన్నారు. 'పోరాటాన్ని ముందుకుతీసుకెళ్లాలి. విజయం మన సొంతమయ్యేంత వరకు సామ్రాజ్యవాదంపై పోరాడాలి'అంటూ క్యూబా ప్రజలతో సెలవు తీసుకునేముందు చేగువేరా అన్నారని ఆమె గుర్తు చేశారు.

క్యూబాకు అండగా నిలబడాలి : తమ్మినేని

అమెరికా సామ్రాజ్యవాదం క్యూబాపై విధిస్తున్న ఆంక్షలు, నిర్బంధాలను ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. క్యూబాకు భారత ప్రజలు అండగా నిలబడాలని కోరారు. అమెరికాకు ఇష్టంలేని పాలన అక్కడ కొనసాగుతున్నదని అన్నారు. అందుకే ఆంక్షలు విధించిందన్నారు. దానివల్ల క్యూబాకు రూ.13 లక్షల కోట్ల నష్టం వచ్చిందని వివరించారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ఎర్రజెండాను, సోషలిస్టు పంథాను క్యూబా వీడలేదని చెప్పారు. చేగువేరా ఏ దేశానికి చెందిన వ్యక్తి కాదనీ, ఆయన ప్రపంచ మానవుడని అన్నారు. ఎక్కడ విప్లవం ప్రారంభమైనా అక్కడికి వెళ్లి పోరాటం చేశారని గుర్తు చేశారు. అమెరికా సామ్రాజ్యవాదం కుప్పకూలే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. డాలర్ ఆధిపత్యం పోవాలంటూ కొన్ని దేశాలు ఆలోచిస్తున్నాయని చెప్పారు. దోపిడీ, ప్రజలను అణచివేసే ఏ ప్రభుత్వమైనా పతనమవుతుందని హెచ్చరించారు.

ప్రపంచ దేశాలకు ఆశాదీపం క్యూబా : కె నాగేశ్వర్

అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రపంచవ్యాప్తంగా అణచివేతకు గురయ్యే దేశాలకు ఆశాదీపమని ప్రముఖ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ కె నాగేశ్వర్ అన్నారు. అన్ని రకాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే ఆ దేశానికి నిజమైన సంఘీభావమని చెప్పారు. భారత్‌లో సమానత్వంతో కూడిన కొత్త సమాజం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్మికుల జీవనంపై మోడీ సర్కార్ దాడి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. సీఐటీయూ కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సభలో తపన్‌సేన్ మాట్లాడారు. ఆజాదీకా అమృత్ మహెూత్సవం ఒక నాటకం అనీ, దాని పేరుతో ప్రజల్లో విష భావజాలాన్ని నింపే పనిలో బీజేపీ యత్నిస్తున్నదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పనిచేస్తున్నదన్నారు. మతంపేరుతో ప్రజల మధ్య విభజన చిచ్చు రాజేసి ప్రభుత్వ రంగ సంస్థలను ప్యాకెట్ల రూపంలో విడగొట్టి కార్పొరేట్లకు కట్టబెడుతున్న తీరును వివరించారు. విద్యుత్‌రంగాన్ని అదానీకి అప్పగించే పనిలో ఉందని విమర్శించారు. అందులో భాగంగానే మహారాష్ట్రలో విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రయివేటీకరణ చేసేందుకు యత్నించగా అక్కడ ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేయడం వల్ల బీజేపీ సర్కారు వెనక్కి తగ్గిందన్నారు. బలమైన పోరాటాల ద్వారా పాలకుల విధానాలను వెనక్కి కొట్టొచ్చన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బలమైన పోరాటాల రూపకల్పన కోసం జనవరి 30న ఢిల్లీలో కార్మిక సంఘాల జేఏసీ మీటింగ్ జరుగబోతున్నదని చెప్పారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, మానవ హక్కులను, వ్యవసాయాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను విధ్వంసం చేస్తున్న తీరుపై ప్రజలకు వివరిస్తామన్నారు. దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ముందుకుసాగుతామని చెప్పారు. సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత మాట్లాడుతూ..బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కారు అని చాలా రాష్ట్రాల్లో ఉందనీ, ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో కార్మికుల హక్కులపై దాడి జరుగుతున్నదని చెప్పారు. మరోవైపు కేరళలో ఉన్న వామపక్ష ప్రభుత్వం కార్మికులకు అండగా నిలుస్తున్న విషయాన్ని గమనించాల న్నారు. ఎప్పటికైనా కార్మికులకు అండగా నిలిచేది ఎర్రజెండానేనన్నారు. వామపక్ష భావజాల ప్రభుత్వాలు రావాల్సిన అవసరం ఉందనీ, అందుకు కార్మికవర్గం తమ వంతు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కిచెప్పారు. కర్నాటక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనాక్షి సుందరం మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం ఒక్కసారి కూడా ఇండియన్ లేబర్ కమిషన్ సమావేశాలను నిర్వహించలేదనీ, దీనిని బట్టే కార్మికవర్గంపై వారికున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతున్నదని చెప్పారు. కర్నాటకలో 40 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తున్నదని విమర్శించారు. కార్మికుల అండగా నిలబడని బొమ్మై ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్, జేడీఎస్‌లు కార్మిక పోరాటాలకు అండగా నిలబడాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వరలక్ష్మి మాట్లాడుతూ..సీఐటీయూ అఖిల భారత మహాసభ విజయవంతంలో కీలకపాత్ర పోషించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆశా, గ్రామపంచాయతీ కార్మికులకు ఒక్క మేలు కూడా చేయలేదని విమర్శించారు. కర్నాటక భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హిమంతోశ్ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. వేదికపైనా అంగన్‌వాడీలు డ్రమ్స్ వాయించారు. కోలాటం ఆడారు. చిన్నపిల్లలు నృత్యప్రదర్శన చేశారు. పాటలు పాడారు. ఈ సభలో సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షులు ఏకే పద్మనాభవన్, చుక్కరాములు, జి.బేబీరాణి, కార్యదర్శులు పాలడుగు భాస్కర్, సీహెచ్.నర్సింగరావు, కె.ఎన్.ఉమేశ్, కరుమలయన్, ఉషారాణి, ఏఆర్‌సింధు, కిసాన్‌సభ కోశాధికారి కృష్ణప్రసాద్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

మోడీని విమర్శించడం వల్లే..

న్యూఢిల్లీ : మోడీని విమర్శించినందునే తన నృత్య ప్రదర్శనకు అనుమతినివ్వలేదని ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి మల్లికాసారాభాయి ఆదివారం తెలిపారు. జనవరి 16న కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులకు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందని మల్లికాసారాభాయి పేర్కొన్నారు. వరంగల్‌లోని రామప్ప ఆలయంలోని ప్రదర్శకుల జాబితాలో ఆమె పేరు తొలగించాలని లేదా వేడుకను రద్దు చేయాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు.బీజేపీ, దాని హిందూత్వ రాజకీయ వైఖరిని విమర్శించినందునే తన ప్రదర్శనకు అనుమతి నిరాకరించారని మల్లికా సారాభాయి పేర్కొన్నారు. ప్రశ్నించేతత్వాన్ని అనుమతించని వాతావరణంలో ప్రస్తుతం మనం నివసిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే తత్వం ఇక్కడి ప్రజల డీఎన్‌ఏలోనే ఉన్నది. అది ఉండాలి కూడా. వేదాంతాలు, ఉపనిషత్తులు ప్రశ్నించే తత్వం నుండే వచ్చాయే తప్ప అంధ విశ్వాసాలతో కాదు. దేశాన్ని, రాజ్యాంగాన్ని కుప్పకూల్చాలనుకునే ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నా స్వరం వినిపిస్తూనే ఉంటాను. గత 20 ఏండ్లుగా అదే పని చేస్తున్నాను" అని మల్లికా సారాభాయి అన్నారు.

బీజేపీ బెదిరింపులతో సాధించేదేమీలేదు...: బీజేపీ ప్రభుత్వ బెదిరింపు రాజకీయాలతో సాధించేదేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా పుస్తకాన్ని నిషేధించడంతో సమానమని అన్నారు. రాష్ట్రం ఒక పుస్తకాన్ని నిషేధిస్తే.. ప్రతి ఒక్కరూ ఆ పుస్తకం కాపీని పొందేందుకు యత్నిస్తారనీ.. అలాగే తన ప్రదర్శనను అడ్డుకోవడంతో తన కళను చూసేందుకు మరింత ఎక్కువ మంది తనకు మద్దతుగా నిలిచారని అన్నారు. అయితే ఆమె ప్రదర్శనను అడ్డుకోవడం ఇదే మొదటిసారి కాదు. 2020లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ కాన్వకేషన్‌కు ముఖ్య అతిథిగా ఆహ్వానం అందిందనీ, అయితే అనుకోని పరిస్థితుల కారణంగా కాన్వకేషన్‌ను రద్దు చేసినట్టు సమాచారమిచ్చారని అన్నారు.

రామప్పఫెస్ట్‌కు బీజేపీ అడ్డంకులు

రామప్ప ఆలయం ప్రపంచ వారసత్వ గుర్తింపు పొంది ఏడాది పూర్తయిన సందర్భంగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'రామప్ప ఫెస్ట్' పేరుతో ఓ వేడుకను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే ఆ వేడుకలో మోడీ విమర్శకులు ప్రదర్శన చేయాలని కోరుకోవడం లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నట్టు తెలిపారు. "నాట్య ప్రదర్శనకు అనుమతి కోరుతూ మూడు నెలల కిందే అర్కియాలజీ డిపార్ట్మెంట్‌కు దరఖాస్తు చేశాం. అయితే అనుమతి లభించలేదు. మల్లికా సారాభాయి కావడం వల్లే పర్మిషన్ ఇవ్వలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓరల్ గా చెప్పారు. కళలకు రాజకీయాలకు సంబంధం లేదు. ఉండకూడదు. ఇది దురదృష్టకరం" అని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ ప్రధానికి షాక్

(మొదటిపేజీ తరువాయి)

అణచివేయాలనుకుంటున్నారు. న్యాయవ్యవస్థ అధికారాన్ని నాశనం చేయాలనుకుంటున్నారు. న్యాయపరమైన అధికారం లేకుండా ప్రజాస్వామ్య దేశం లేదు" అని ఇజ్రాయెల్ బార్ అసోసియేషన్ హెడ్ అవీ చిమి అన్నారు. కాగా, ఇజ్రాయిల్ దేశంలో కొనసాగుతున్న నిరసనలు మూడో వారానికి చేరుకున్నాయి. ఈ నిరసనలను నెతన్యాహు తోసిపుచ్చారు. అవినీతి ఆరోపణల విషయంలో ప్రధానమంత్రి విచారణను ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఇలాంటి తరుణంలో న్యాయవ్యవస్థలో మార్పులకు నెతన్యాహు పూనుకోవడం గమనార్హం.

భారత్ ఆశలపై నీళ్లు

- క్రాస్ ఓవర్ మ్యాచ్‌లో ఓటమి
- షూటౌట్‌లో గెలిచిన కివీస్

భువనేశ్వర్ : స్వదేశంలో జరుగుతున్న పురుషుల హాకీ ప్రపంచకప్ నుంచి భారత్ జట్టు నిష్క్రమించింది. ఈ టోర్నీలో నిలవాలంటే తప్పకుండా గెలవాల్సిన క్రాస్ ఓవర్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ పరాభవం చవిచూసింది. ఆదివారం ఇక్కడి కళింగ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నిర్ణీత సమయం ముగిసే సరికి ఇరు జట్లు 3-3తో సమంగా నిలిచాయి. దీంతో ఫలితం కోసం షూటౌట్ నిర్వహించగా 5-4తో న్యూజిలాండ్ విజయం సాధించింది. 48 ఏళ్ల భారత్ ప్రపంచకప్ టైటిల్ ఆశలపై నీళ్లు జల్లింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తొలి అర్ధభాగం ముగిసే సరికి భారత్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. అయితే తరువాత న్యూజిలాండ్ రాణించడంతో రెండో అర్ధ భాగం కూడా ముగిసే సరికి 3-3తో మ్యాచ్ టైగా నిలిచింది.

అంగన్‌వాడీ కావాలి..!

నవతెలంగాణ- రంగారెడ్డి
ప్రాంతీయ ప్రతినిధి




రంగారెడ్డి జిల్లా మియపూర్ పరిధిలోని నడిగడ్డ తాండాలో సుమారు 800 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇక్కడ ఐదేండ్ల లోపు ఉన్న చిన్నారులు సుమారు 300 మంది ఉన్నారు. వీరితో పాటు బాలింతలు, గర్భిణులు సుమారు వంద మంది వరకు ఉన్నారు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలంతా కూలీ, నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పొద్దున లేచి కూలీ పనులకు వెళ్లాల్సిందే.. లేదంటే రాత్రికి ఇంటిలో పొయ్యి వెలిగే పరిస్థితి ఉండదు. ఇలాంటి దీనస్థితిలో బతుకీడ్చుతున్న ప్రజల పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. ప్రభుత్వ నిబంధనాల మేరకు ప్రతి 30 మంది చిన్నారులకు ఒక అంగన్‌వాడీ సెంటర్ నడపాలని ఉన్నప్పటికీ.. ఇక్కడి పిల్లలు ఐదేండ్లు వచ్చే వరకు బడికి వెళ్లే పరిస్థితి లేదు. అంగన్‌వాడీ సెంటర్ లేకపోవడంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం లోపంతో అనారోగ్యం బారిన పడి అల్లాడుతున్నారు. గర్భిణులు రక్తహీనతతో బాధ పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే బలవర్ధకమైన ఆహారం అందించాల్సి ఉంది. అయితే వీరు అంగన్‌వాడీ సెంటర్లకు వెళ్లాలంటే సుమారు నాలుగు కిలో మీటర్ల దూరం వెళ్లాల్సి ఉంటుంది. గర్భిణుల, బాలింతలు అంత దూరం వెళ్లలేని పరిస్థితి. దాంతో 50 శాతం మంది బాలింతలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. పుట్టిన పిల్లలు కూడా బలహీనంగా ఉంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ సెంటర్ కోసం ఎన్ని సార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు వినతులు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ప్రాంతంలో అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీకి పోయిందే లేదు..

అంగన్‌వాడీ సెంటర్‌లో బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం పెడుతారన్న విషయం కూడా మాకు ఎవరు చెప్పలేదు. మా చుట్టు పక్కన ఎక్కడా అంగన్‌వాడీ సెంటర్ లేదు. ఇక్కడి పిల్లలంతా ఐదేండ్ల వరకు ఇంటి దగ్గరే ఉంటారు. అంగన్‌వాడీ సెంటర్ ఉంటే పిల్లలకు రక్షణ ఉంటుంది. ప్రభుత్వం మా కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

- కవిత, నడిగడ్డతాండ

పిల్లలు రోడ్ల మీద తిరుగుతుండ్రు..



అంగన్‌వాడీ సెంటర్ లేకపోవడంతో పిల్లలు రోడ్ల మీద తిరుగుతుండ్రు. మేము పొద్దునే పనికి పోతే వారి ఆలనా పాలనా చూసే దిక్కులేదు. వారి బాగోగులు చూసుకుంటా ఇంటి కాడ ఉంటే పూట గడవదు. మా గోస ఎవరికీ పట్టడం లేదు. అధికారులు ఇప్పటికైనా మా పిల్లల కోసం అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి.

- జ్యోతి, నడిగడ్డ తాండ

ఓటుకు రూ.6 వేలు ఇస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రూ. 6వేలు ఇవ్వకపోతే మా అభ్యర్థికి ఓటు వేయవద్దని నేను మిమ్మల్ని కోరుతున్నాను' అని మాజీ మంత్రి చెప్పారు. బెళగావి జిల్లాలోని గోకాక్ నియోజకవర్గం నుంచి రమేష్ జార్కిహోళి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అదే జిల్లాలోని బెళగావి గ్రామీణం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌కు చెందిన లక్ష్మీ హెబ్బాల్కర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. లక్ష్మీ హెబ్బాల్కర్ గురించి మాట్లాడుతూ రమేష్ జార్కిహోళి ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఆమె నియోజకవర్గంలో తన ఓటర్లకు బహుమతులు పంచుతున్నట్లు తెలుస్తుంది. ఆమె ఇప్పటి వరకూ రూ. 1000, రూ. 3000 విలువైన కుక్కర్, మిక్సీ వంటి వస్తువులు ఇచ్చి ఉండవచ్చు. మేం ఓటుకు రూ. 6 వేలు ఇస్తాం' అని రమేష్ జార్కిహోళి బహిరంగంగా ప్రకటించారు. ఒక సెక్స్ స్కామ్‌లో చిక్కుకోవడంతో 2021లో బలవంతంగా జలవనరుల మంత్రి పదవికి రమేష్ రాజీనామా చేశారు. రమేష్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకుని వెళతామని తెలిపింది. కాగా, రమేష్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఈ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని తెలిపింది.



సీఐటీయూ అఖిల భారత కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.హేమలత, తపన్‌సేన్

- కోశాధికారిగా ఎం.సాయిబాబు
- ఉపాధ్యక్షులుగా చుక్కరాములు, కార్యదర్శిగా పాలడుగు భాస్కర్,
- తెలంగాణ నుంచి వర్కింగ్ కమిటీలోకి ఐదుగురు
- జనరల్ కౌన్సిల్‌లోకి 14 మంది ఎన్నిక











శ్యామల్ చక్రవర్తి నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

సీఐటీయూ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.హేమలత, తపన్‌సేన్, కోశాధికారిగా ఎం.సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బెంగుళూరులోని శ్యామల్ చక్రవర్తి నగర్‌లోని కామ్రేడ్ రంజనా నిరులా, రఘునాథ్‌సింగ్ వేదికగా కొనసాగుతున్న సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభ ఆదివారం ముగిసింది. చివరి రోజు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆఫీస్ బేరర్లుగా 39 మంది ఎన్నికయ్యారు. 125 మందితో వర్కింగ్ కమిటీ, 425 మందితో జనరల్ కౌన్సిల్ ఏర్పాటైంది. ఉపాధ్యక్షులుగా ఏకే పద్మనాభన్, ఎ.ఆనందన్, ఎ.సౌందరరాజన్, చుక్కరాములు, ఆర్.లక్ష్మయ్యతోపాటు 16 మంది ఉపాధ్యాక్షులుగా ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా, స్వదేశ్ దేవ్‌రాయ్, ఎలమారం కరీం, ఏఆర్.సింధు, పాలడుగు భాస్కర్, సీహెచ్.నర్సింగ్‌రావుతోపాటు 22 మంది కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. శాశ్వత ఆహ్వానితులుగా బసుదేవ్ ఆచార్య, జేఎస్.మజుందార్ హాజరుకానున్నారు.

తెలంగాణ నుంచి వర్కింగ్ కమిటీలోకి ఐదుగురు

తెలంగాణ నుంచి సీఐటీయూ వర్కింగ్ కమిటీలోకి ఐదుగురు ఎన్నికయ్యారు. వారిలో భూపాల్, జె.వెంకటేశ్, ఎస్వీ.రమ, పి.జయలక్ష్మి, కళ్యాణం వెంకటేశ్వర్లు ఉన్నారు. జనరల్ కౌన్సిల్ సభ్యులుగా తుమ్మల వీరారెడ్డి, జె.చంద్రశేఖర్, బీరం మల్లేశ్, పద్మశ్రీ, త్రివేణి, వీఎస్.రావు, ఆర్.కోటంరాజు, జె.మల్లిఖార్జున్, ఈశ్వర్‌రావు, వంగూరు రాములు, బి.మధు, తుమ్మల రాజిరెడ్డి, ఎ.నాగేశ్వర్‌రావు ఉన్నారు.

అమ్మేటోడెవ్వడు...కొనేటోడెవ్వడు



- విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తెలుగు ప్రజలదే
- మహాసభప్రాంగణంలో ఏపీ, తెలంగాణ సీఐటీయూ నేతల ప్రదర్శన

బెంగుళూరు నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

'అమ్మేటోడెవ్వడు...కొనేటోడెవ్వడు'.....విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తెలుగు ప్రజల హక్కు...సేవ్ పబ్లిక్ సెక్టార్..సేవ్ ఇండియా..ప్రాణాలైనా అర్పిస్తాం..ఉక్కుపరిశ్రమను కాపాడుకుంటాం..మీకు చేతగాకపోతే కార్మికులకివ్వండి..మేం నడిపించుకుంటాం' అంటూ సీఐటీయూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. సీఐటీయూ అఖిల భారత మహాసభల ముగింపు సందర్భంగా వారు ప్యాలెస్‌గ్రౌండ్‌లో రెండు రాష్ట్రాల ప్రతినిధులు ప్రదర్శన చేపట్టారు. మహాసభ ప్రాంగణం నుంచి మెయిన్ గేటు వరకు సుమారు రెండు వందల మంది ప్రతినిధులు ర్యాలీగా వెళ్లారు. విశాఖలో జరుగుతున్న స్టీల్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటాన్ని ఆపేదే లేదనీ, ప్రయివేటీకరణను అడ్డుకుని తీరుతామని ప్రతిమబూనారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకించారు. ఈ ర్యాలీలో సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నర్సింగరావు, అధ్యక్షులు ఏవీ నాగేశ్వర్‌రావు, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, రెండు రాష్ట్రాల నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విధానాలతో ఐక్యపోరాటాలు

- ఏప్రిల్ 5 మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయండి
- బీజేపీ సర్కారు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం : సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభ పిలుపు
- పలు తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం
- మూడేండ్ల కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపైనా విస్తృత చర్చ
- నాలుగు కమిషన్లపై బృంద చర్చలు



బెంగుళూరు నుంచి అచ్చిన ప్రశాంత్

కార్మిక, కర్షక ఐక్యపోరాటాలే ధ్యేయంగా పదండి ముందుకు..పదండి తోసుకు...మతోన్మాద శక్తులను చీల్చి చెండాడుతూ..నయా ఉదారవాద విధానాలను తిప్పికొడుతూ మునుముందుకు సాగండి అంటూ సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభ పిలుపునిచ్చింది. ఐక్యపోరాటాల ఆవశ్యకతను నొక్కిచెప్పింది. బెంగుళూరులోని శ్యామల్ చక్రవర్తి నగర్(ప్యాలెస్‌గ్రౌండ్)లోని రంజనా నిరులా, రఘునాథ్ సింగ్ వేదిక సాక్షిగా ఐదురోజుల పాటు ఉత్తేజితపూరిత వాతావరణంలో మహాసభ కొనసాగింది. ప్యాలెస్‌గ్రౌండ్‌లో ఎర్రజెండాలు, తోరణాలు, మహనీయుల సూక్తులతో ఏర్పాటు చేసిన ఫొటోలు ప్రతినిధుల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయి. మహనీయుల చిత్రపటాల వద్ద ఆసక్తిగా ఫొటోలు దిగి వారి పోరాట పటిమను గుర్తుచేసుకుని తమలో స్ఫూర్తిని నింపుకున్నారు. బెంగుళూరుకు వంద కిలోమీటర్ల దూరంలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్(కేజీఎఫ్) పోరాటంలో అసువులు బాసిన కార్మికుల జ్ఞాపకార్థం అక్కడ నుంచి అనందరాజు నేతృత్వంలోని బృందం తీసుకొచ్చిన అమరవీరుల జ్యోతిని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె.హేమలతకు అందజేశారు. రెడ్‌షర్ట్ వాలంటీర్ల బృందం నుంచి ఆమెగౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె సీఐటీయూ జెండాను ఎగురవేసి మహాసభను ప్రారంభించారు.

అమరవీరుల స్థూపం వద్ద డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి పాంబిస్ క్రిస్టిస్, సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, అధ్యక్షులు కె.హేమలత, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కె.సుబ్బారావు, ప్రజాసంఘాల నేతలు, మహాసభ ప్రతినిధులు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపానికి ఇరువైపులా పిడికిళు బిగించి ఎర్రజెండాలు చేతబట్టిన చేతుల బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిశాయి. ఆహ్వాన సంఘం ప్రతినిధులకు స్వాగతం పలికింది. 1500 మందితో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ నివేదికను ప్రవేశపెట్టారు. గత మహాసభ నుంచి ఈ మహాసభ వరకు సీఐటీయూ చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు, కార్మికవర్గ ఐక్యత కోసం చేసిన కృషి, లోపాలు, తదితరాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, రంగాలు, ఫెడరేషన్ల నుంచి ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి నివేదికపైన చర్చల్లో పాల్గొని నివేదికను మరింత పరిపుష్టం చేశారు.

ఢిల్లీలో ఏప్రిల్ ఐదో తేదీన తలపెట్టిన మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో లక్షలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగానూ, కర్నాటకలోనూ కార్మికులు చేస్తున్న పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ సభలో తీర్మానాలు ప్రవేశపెట్టారు. వీటితో పాటు లేబర్‌కోడ్‌ల రద్దు కోరుతూ, మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఖండిస్తూ తీర్మానాలను ప్రవేశపెట్టారు. నాలుగో రోజు నాలుగు కమిషన్ల(ఆధునిక ఉత్పాదక రంగంలో కార్మికులను సంఘటితం చేయడం, ఎదురవుతున్న సవాళు - మతతత్వానికి వ్యతిరేకంగా కార్మికవర్గ పోరాటం, ప్రతిఘటన -భారతదేశంలో నయా ఉదారవాదం, కోవిడ్ సంక్షోభ నేపథ్యంలో కార్మికుల అంతర్గత వలసలు - ఉపాధి సంబంధాల్లో మారుతున్న పరిస్థితులు)పై ప్రతినిధులు నాలుగు బృందాలుగా విడిపోయి సుదీర్ఘంగా చర్చించారు. ఆ చర్చల ద్వారా భవిష్యత్‌లో చేయాల్సిన పోరాటాలపై కార్యాచరణ రూపొందించారు. మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో కార్మికుల మధ్య చీలిక తీసుకొచ్చి వారి హక్కులను హరిస్తున్న బీజేపీ విధానాలపై పోరాడేందుకు ఐక్యపోరాటాలను నిర్మించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పింది.

మహాసభలో ఆలిండియా కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, కేంద్ర కార్మిక సంఘాల నేతలు సౌహార్ద్ర సందేశాలిస్తూ సీఐటీయూ ఐక్యపోరాటాల్లో తామూ కలిసి నడుస్తామని ప్రతిమబూనారు. డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఐదురోజుల పాటు మహాసభ ప్రాంగణంలోనే ఉండి చర్చలను పరిశీలించారు. చేగువేరా కూతురు అలైదా గువేరా, మనువరాలు ప్రొఫెసర్ ఎస్తేఫానియా మహాసభ ప్రాంగణంలోకి అడుగు పెట్టగానే ప్రతినిధులు అందరూ నిలబడి వెంట్రుకలు నిక్కపొడిచేలా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. 'వర్కింగ్ క్లాస్ యూనిటీ వర్ధిల్లాలి...అప్‌అప్ సోషలిజం..డౌన్‌డౌన్ క్యాపిటలిజం.. సోషలిజం వర్ధిల్లాలి' అనే నినాదాలతో సభాప్రాంగణం మార్మోగిపోయింది. ఫాసిస్టు ఎజెండాతో ముందుకెళ్తున్న మోడీ సర్కారు పాలన తీరును నిరసిస్తూ వాల్‌ను ఏర్పాటు చేసి దానిపై సంతకాల సేకరణ, అభిప్రాయాల సేకరణ చేపట్టారు. మహాసభ చివరిరోజు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బెంగుళూరులోని నేషనల్ కాలేజీ గ్రౌండ్‌లో భారీబహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలొచ్చి జయప్రదం చేశారు.

చే గువేరా స్ఫూర్తితో పిడికిలి బిగిద్దాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రపంచ విప్లవకారుడు చేగువేరా స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా (ఎన్ సీఎస్ సీ), ఐప్సో సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో క్యూబా సంఘీభావ సభ నునిర్వహించారు. ఈ సభకు ఎన్ సీఎస్ సీ కో ఆర్డినేటర్ డీ.జీ.నర్సింహారావు అధ్యక్షత వహించగా, మరో కో ఆర్డినేటర్ ఎన్.బాలమల్లేశ్ స్వాగతం పలికారు. చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకగా క్యూబాకు సంఘీభావం తెలిపారు. భారత ప్రజలు క్యూబా చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలబడతారని చెప్పారు.

మనిషిని ప్రేమించేందుకు జాతీయత అడ్డుకాదు

మనిషిని ప్రేమించేందుకు జాతీయత అడ్డుకాదనే విషయాన్ని చేగువేరా జీవితం చూపించిందని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. ఆయన తన అద్భుతమైన, అమోఘమైన పోరాటంతో ప్రపంచానికి గొప్ప వారసత్వాన్ని ఇచ్చారని

కొనియాడారు. సామ్రాజ్యవాదులు వెంటాడి చంపితే, ఆయన మరణం తర్వాత ప్రపంచాన్ని మరింతగా ప్రభావితం చేశారని గుర్తుచేశారు. చేగువేరా కలలుగన్న ప్రత్యామ్నాయ, మానవీయ, అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.

ఇండియాలో ఏది ప్రజాస్వామ్యం?

క్యూబాలో ప్రజాస్వామ్యం లేదంటూ విమర్శించే వారు భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందో చెప్పాలని డాక్టర్ అలైదా గువేరా పర్యటన జాతీయ కో ఆర్డినేటర్ అరుణ్ కుమార్ ప్రశ్నించారు. క్యూబాలో ఆకలి లేదు. అందరికి ఉచిత విద్య, వైద్యం అందుతున్నది. 2035 వరకు క్యూబా తాను అనుసరించాలనుకుంటున్న ఆర్థిక విధానాలపై అక్కడి ప్రజల అభిప్రాయాలను సేకరించి పరిగణనలోకి తీసుకున్నది. ఆందోళనలు కొనసాగితే క్యూబా అధ్యక్షుడు స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి నచ్చజెప్పేంత ప్రజాస్వామ్యం అక్కడ ఉందని తెలిపారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు ఏడాది కాలం పోరాటాలు చేసినా... భారతదేశంలోని పాలకులు వారి దగ్గరికి రాలేదని గుర్తుచేశారు.

దేశాలపై దాడి సరికాదు

ఏ దేశమైనా సరే...మరో దేశంపై దాడి చేయడం సరికాదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి తెలిపారు. అమెరికా క్యూబాపై దాడి చేయడమైనా..రష్యా, ఉక్రెయిన్‌పై దాడి చేయడమేనైనా తప్పేనని అభిప్రాయపడ్డారు. తాను ఆశించిన సమాజం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చేగువేరా నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటారన్నారు. కరోనా కష్టకాలంలో క్యూబా అన్ని దేశాలకు సహాయం చేసిందనీ, మనం విద్య వైద్యం ఉచితంగా అందించడంలో విఫలమయ్యామని తెలిపారు.

కమ్యూనిజం అణచివేయడం ఎవరి తరమూ కాదు...

కమ్యూనిజం అనే భావనను అణచివేయడం ఎవరి తరమూ కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. మనిషిలోని భావన నుంచి భాష, భాష నుంచి నాదం, నాదం నుంచి నినాదం, దాన్నుంచి వచ్చే భావనతో కమ్యూనిస్టు పోరాటం చేస్తాడని తెలిపారు. చేగువేరా స్ఫూర్తితో మన దేశంలో ఫాసిస్టు వ్యతిరేక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఆ పదాలను తొలగించేందుకు కుట్రలు

రాజ్యాంగంలోని సోషలిజం, సెక్యులరిజం పదాలను తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు కుట్రలు పన్నుతున్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్ విమర్శించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే వాటిని పూర్తిగా తొలగించే ప్రమాదముందని హెచ్చరించారు.

క్యూబా సంఘీభావ సభలో వక్తలు

మరణానికి, ఓటమికి నిరాకరణ

మరణాన్ని నిరాకరించిన గొప్ప విప్లవకారుడు చేగువేరా అని ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు కె.శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. అమెరికా సామ్రాజ్యవాదం చేతిలో ఓడిపోవడానికి నిరాకరిస్తూ క్యూబా నిలదొక్కుకుంటున్నదని తెలిపారు. క్యూబా తన అస్థిత్వాన్ని కాపాడుకుంటూ, ఉనికి, స్వాతంత్ర్యంగా మనుగడ సాగించేందుకు కాస్ట్రో లాంటి నాయకులు పోరాడారని తెలిపారు. మన పాలకులు ప్రజల పట్ల పీడకులుగా, అగ్రరాజ్యాల దాసులుగా మారారని విమర్శించారు. క్యూబా పోరాటం ఆత్మగౌరవానికి ప్రతీక అని అభివర్ణించారు.

ప్రాణాలు నిలిపే మందులపైనా ఆంక్షలే...

క్యూబా పట్ల అమెరికా విధిస్తున్న ఆంక్షలు అత్యంత దుర్మార్గంగా ఉంటున్నాయని ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కె.యాదవరెడ్డి విమర్శించారు. అమెరికా ఆంక్షల కారణంగా ఎనిమిది నెలల పసిపాప మందులను సకాలంలో తీసుకోలేక చనిపోయిందని తెలిపారు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సంబంధించి వ్యాధి తీవ్రతను తగ్గించే మందులు క్యూబా కనిపెట్టినా వాటిని ఇతర దేశాల ప్రజల ప్రాణాలను నిలబెట్టేందుకు ఉపయోగించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చే గువేరా మనువరాలు ప్రొఫెసర్ ఎస్తేఫానియా గువేరా, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, రచయిత సుద్దాల అశోక్ తేజ, అరుణోదయ విమల, ప్రజాపక్షం దినపత్రిక ఎడిటర్ కె.శ్రీనివాస్ రెడ్డి, సాక్షి ఎడిటర్ వి.మురళి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎం.జీ.ఆర్.వినోద్ రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆప్ నాయకులు డి.సుధాకర్, సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శివర్గ సభ్యులు జె.వి.చలపతిరావు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాద్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్ రావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, ఎస్ యూసీఐ (సి) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, ఆర్ఎస్ పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, తెలంగాణ సాహితీ ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి, ఐప్సో నాయకులు తిప్పర్తి యాదయ్య, ప్రముఖ రచయిత శివారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్, ఐప్సో నాయకులు కేవీఎల్, అన్వేష్, కాచం సత్యనారాయణ, ఏఐఐఇఏ మాజీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావ తీర్మాణం

సభలో క్యూబాకు సంఘీభావం తెలుపుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీర్మాణం ప్రవేశ పెట్టారు.

'క్యూబాపై విధించిన చట్ట విరుద్ధమైన, అన్యాయమైన ఆర్థిక దిగ్బంధనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబాకు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున మా దృఢమైన సంఘీభావాన్ని తెలుపుతున్నాం' అని ఆయన పేర్కొన్నారు.

మనుషులంతా ఒక్కటే

- భారతమాత మహా హారతిలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కుల, మత, ప్రాంత, వర్గాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటిగా మెలగాలనీ, భారతమాత మహాహారతి కార్యక్రమ లక్ష్యం కూడా అదేనని మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్ వెంకయ్యనాయుడు అన్నారు. భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో జరిగిన 'భారతమాత మహా హారతి' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. భారతీయ సమాజాన్ని వివిధ గ్రూపుల పేరుతో చీల్చే శక్తులు, వ్యక్తులను దూరం పెట్టాలని చెప్పారు. సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని దష్టిలో పెట్టుకుని భారత జాతి పునాదులు ఏర్పాటయ్యాయన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ మాట్లాడుతూ భారతదేశ గొప్పతనాన్ని వివరించారు. దేశ యువత పెద్దసంఖ్యలో భారతీయతవైపు ఆసక్తి కనబరుస్తున్నదన్నారు. అన్ని ప్రాంతాల వేష భాషలు, ఆహారపు అలవాట్లను గౌరవించాలని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌తో పాటు వివిధ రంగాల ప్రముఖులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సమ్మేళనానికి రండి

- సీఎం కేసీఆర్‌కు రామచంద్రమిషన్ ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌లో తాము నిర్వహించబోయే ఆధ్యాత్మిక సమ్మేళనానికి హాజరు కావాలని రామచంద్రమిషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావును ఆహ్వానించారు. ఈ మేరకు మిషన్ ప్రస్తుత ఆధ్యాత్మిక గురువు కమలేష్ పటేల్ ఆదివారం సీఎం కేసీఆర్‌ను ప్రగతిభవన్‌లో కలిశారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగంతో పాటు పలు సామాజిక రంగాల్లో అందిస్తున్న సేవలు, ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థగా సాధించిన పురోగతి తదితర వివరాలను ఈ సందర్భంగా ఆయన సీఎంకు వివరించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా మిషన్ ప్రతినిధుల వెంట ఉన్నారు.

ఏఈఈ పరీక్ష ప్రశాంతం

హైదరాబాద్ : రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించి ఆదివారం నిర్వహించిన రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 1,540 ఏఈఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించిన పేపర్-1 కు 61,453 (75.36 శాతం) మంది హాజరయ్యారని వివరించారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన పేపర్-2 రాతపరీక్షకు 61,279 (75.14 శాతం) మంది రాశారని తెలిపారు.

శ్రీదేవసేన క్షమాపణ చెప్పాల్సిందే : ఎస్టీయూటీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన మహిళా జాతిని కించపరిచేలా ఉపాధ్యాయులనుద్దేశించిన చేసిన వ్యాఖ్యలను ఎస్టీయూటీఎస్ అధ్యక్షులు జి సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం పర్వత్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి బి భుజంగరావు తీవ్రంగా ఖండించారు. ఆమె ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు చేయాలంటూ భార్యాభర్తలను ఒకచోటకు చేర్చాలంటూ ఉద్యమించడమే వారు చేసిన నేరమా?అని ప్రశ్నించారు. మహిళా ఉపాధ్యాయుల పట్ల ఒక మహిళా అధికారి ఇలా మాట్లాడ్డం విద్యాశాఖకే అవమానకరమని విమర్శించారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886